తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 92 పేజీలు: 8+16 వెల: 6.50



మొజాయిక్ గత వారం గ్రంథాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



కాంగ్రెస్ బాట పట్టిన ఇంద్రకరణ్‌రెడ్డి 6లో

కడియం శ్రీహరి, తెల్లంకు హైకోర్టు నోటీసులు 7లో


# బిజెపి గెలుపులో హైదరాబాద్ ఉండాలి..

## పాతబస్తీ రోడ్‌షోలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### అడుగడుగునా భారీ బందోబస్తు



**హైదరాబాద్ (చార్మినార్), మే 1 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పాతబస్తీలో బిజెపి అభ్యర్థి మాదవి లతకు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. లాల్ దర్వాజ శ్రీ సింహవాహినీ మహంకాళీ దేవాలయంలో అమ్మ వారికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాల్‌దర్వాజ నుంచి ప్రారంభమైన రోడ్ షో వెంకట్రావ్ మెమోరియల్ హైస్కూల్. లాల్‌దర్వాజ చౌరస్తా, సుధా టాకీస్ వరకు రోడ్ షో కొనసాగింది. చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట, మలక్‌పేట్, బహదూర్‌పుర, గోషామాల్, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన బిజెపి నాయకులు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఓటు వేసి నరేంద్రమోదీని మూడవ సారి ప్రధానమంత్రి చేయాలని కోరారు. నలభై సంవత్సరాలు నుంచి హైదరాబాద్‌కు తగిన ప్రాధ్యాన్యత దక్కలేదని, బిజెపిని గెలిపించి రజాకార్ నుంచి విముక్తి కలిగించాలని ఆయన తెలిపారు. ఈ సారి బిజెపికి నాలుగు వందల ఎంపిస్థానాలు రావాలి అందులో హైదరారాబాద్ ఉండాలని అందరూ బిజెపికి వేసి హైదరాబాద్‌లోని మెయిన్ స్ట్రీమ్‌అభివృద్ధికి అండగా నిలవాలని ఆయన తెలియజేశారు. హైదరాబాద్‌లో ఎవరికి భయపడవలసిన అవసరం లేదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మాధవి లతకు ఓటు వేసి గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, ఓబిసి జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్. జి. లక్ష్మణ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొంపల్లి మాధవి లత, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్, సీనియర్ బిజెపి నాయకులు అలె. జితేందర్, చేతన్ సూరి, రమేష్ యాదవ్, ఫిరాసత్ అలీ బాక్రీతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాతబస్తీలో అమిత్ షా పర్యటించిన సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు గట్టిబందో బస్తును ఏర్పాటు చేశారు.

# రిజర్వేషన్ల రద్దు కుట్ర వాజ్‌పేయి నాటిదే

## రాజ్యాంగాన్ని మార్చే గెజిట్ నోటిఫికేషన్ సైతం అప్పట్లో విడుదల

### అబద్ధాల వర్సిటీకి మోడీ, అమిత్‌షా వైస్ చాన్సలర్లు

### రిజర్వేషన్లు రద్దు చేసే బిజెపి సీక్రెట్ అజెండా బైటపెట్టా

### సవాళ్లు విసిరినందుకే నాపై అక్రమ కేసులు: మీడియాతో సిఎం రేవంత్



వాజ్‌పేయి హయాంలో విడుదలైన గెజిట్ నోటిఫికేషన్‌ను చూపిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే1:** అబద్దాల యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మోడీ, రిజిస్ట్రార్ అమిత్‌షా అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆర్ఎస్ఎస్ మూల సిద్దాంతమని, ఆ సిద్దాంతాలను అమలు చేయడానికే బిజెపిని ఏర్పాటు చేశారని అన్నారు. కోరుట్ల కాంగ్రెస్ సభలో సంచలన వ్యాఖ్యలు చేసిన అనంతరం హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి బిజెపి కుట్రలను బయటపెట్టారు. కేంద్రం చేస్తున్న దాడులను మీరందరూ చూశారని, ఆర్ఎస్ఎస్ మూల సిద్దాంతాలపై నిర్దిష్టమైన ఆరోపణ చేస్తున్నానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనేదే బిజెపి అజెండానని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చ జరగకుండా బిజెపి శాయశక్తులా ప్రయత్నించిందని తెలిపారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చించినందుకే తనపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. గాంధీభవన్‌కు వచ్చి కాంగ్రెస్ నేతలకు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. మోదీ, అమిత్‌షా పోలీసులతో నను బెదరించాలని చూస్తే అది జరగదు, అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలని సిఎం హెచ్చరించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కెఆర్ నారాయణన్ ప్రసంగించారని, రాష్ట్రపతి ప్రసంగ సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రిజర్వేషన్ల రద్దు గురించి ఆధారాలతో సహా నేను వాదిస్తున్నాని అన్నారు. తమ వాదనలపై సరైన వివరణ ఇచ్చుకోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్‌షాకు ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో >>2

# కెసిఆర్ ప్రచారంపై 48 గంటలు నిషేధం

## ఇసి సంచలన నిర్ణయం

### మాజీ సిఎంకు ఊహించని షాక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే1:** పార్లమెంట్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు బిగ్ షాక్ తగిలింది. బుధవారం సాయంత్రం ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారంలో తమపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతలు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం >>2



బుధవారం మహబూబాబాద్ రోడ్‌షోలో అభివాదం చేస్తున్న మాజీ సిఎం కెసిఆర్

# ఆ నిషేధం ఓ కుట్ర

### నా ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ హక్కుల కోసం పోరాడుతా: కెసిఆర్



నిసేధం ఉత్తర్వులను కెసిఆర్‌కు అందిస్తున్న అధికారులు

**మహబూబాబాద్, మే1, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా ఇదేవిధంగా కొనసాగాలంటే మానుకోట పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. బుధవారం కేసిఆర్ రోడ్‌షో నేపథ్యంలో లోక్‌సభ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రైతుబంధు పూర్తిగా అమలు చేయలేదని, మహిళలకు ఇస్తామన్నా రూ.2500ఇవ్వలేదన్నారు. ఉచితబస్సు ప్రయాణం ప్రవేశపెట్టారుగాని ఆటోరిక్షా కార్మికుల ప్రయోజనాలను మరిచారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 48గంటలు నా ప్రచారాన్ని అడ్డుకొని ఎన్నికల అధికారులతో నిషేదం విదించారని దినిని బదులుగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు >>2

# సిఎంకు 4 వారాల గడువు!

## ఢిల్లీ పోలీసులను కోరిన పిసిసి లీగల్ సెల్

### అమిత్‌షా విడియో మార్ఫింగ్ కేసు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసులో పిసిసి లీగల్‌సెల్ నేతలు స్పందించారు. ఈ కేసులో బుధవారం ఢిల్లీ పోలీసుల ఎదుట సిఎం రేవంత్ రెడ్డి సహా మరో నలుగురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హాజరు కావాల్సి వుండగా వారి తరపున లీగల్ సెల్ విభాగం ప్రతినిధులు హాజరై దీనిపై పూర్తి వివరాలు తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. ఇందులో సిఎం రేవంత్ రెడ్డి హాజరయ్యేందుకు నాలుగు వారాల గడువు, ఇతర నా యకులు వచ్చేందుకు రెండు వారాల గడువు కావాలని వారు కోరారు. తెలంగాణలో ఇటీవల అమిత్ షా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన పలుచోట్ల మాట్లాడిన సమయంలో ముస్లింల రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని, వీటిని తాము రద్దు చేస్తామని, ఈ రిజర్వేషన్లను ఎస్‌సి, ఎస్‌టిలకు ఇస్తామని చెప్పడం తెలిసిందే. అయితే అమిత్ షా మాట్లాడిన మాటలను గుర్తు తెలియని వ్యక్తులు మార్ఫింగ్ చేసి ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను రద్దుచేస్తామని చెప్పినట్లు తప్పుడు వీడియోను రూపొందించి దీనిని సోషల్ మీడియాలో వుంచారు. ఇదికాస్త గంటల వ్యవధిలో దేశ వ్యాప్తంగా వైరల్‌గా మారింది. దీనిపై ఆదివారం నాడు కేంద్ర హోం శాఖతో పాటు అమిత్ షా కార్యాలయం ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై >>2

# మళ్లీ 8న రానున్న ప్రధాని మోడీ

### రెండు రోజులు రాష్ట్రంలో పర్యటన



**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి మరోసారి రాష్ట్రానికి వస్తున్నారు. ఇప్పటికే లోకసభ ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 30న రాష్ట్రంలో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని అల్లాదుర్గ్‌లో నిర్వహించిన సభలో మోడి పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ విజయవంతం కావడంతో, మరో రెండు సభలు నిర్వహించేందుకు బిజెపి నేతలు ప్రణాళిక సిద్దం చేశారు. అందులో భాగంగానే మే 8, 10తేదీలలో రెండు రోజుల పాటు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. మే 8వ తేదిన వేములవాడలో, మే 10వ తేదిన హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో బహిరంగ సభలలో పాల్గొనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. జహీరాబాద్ ఎంపి అభ్యర్థిగా బిబి పాటిల్‌ను, మెదక్ ఎంపి అభ్యర్థిగా రఘునందన్‌రావును గెలిపించాలని మోడి కోరడంతో పాటు ఈ ప్రాంతానికి సంబంధించి కేంద్రంలోని తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడంపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. సభ ఊహించిన దానికంటే కూడా సక్సెస్ కావడంతో పాటు నేతలు, కార్యకర్తల్లో జోష్ నింపింది. దీంతో మరో రెండు నియోజకవర్గాలలో ఈ సభలను నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడి మరోసారి 8, 10 తేదీలలో రాష్ట్రానికి వస్తున్నారు.

# సమ్మర్ ఎఫెక్ట్

## పోలింగ్ సమయం 6 గం. దాకా పొడిగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే1:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమయం పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 13న జరిగే పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. వడగాలులు, ఎండ తీవ్రత ఉన్నందున పోలింగ్ సమయం మరోగంట పెంచాలని రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు కోరారు. ఓటింగ్‌శాతం పెంచేందుకు కూడా ఈ నిర్ణయం దోహదపడుతుందని నేతలుసూచించారు. పార్టీల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్‌కు అనుమతించాలని సీఈసీని రాష్ట్ర ఎన్నికల ప్రధానఅధికారి వికాస్‌రాజ్ కోరారు. స్పందించిన కేంద్ర ఎన్నికల కమిషన్ వేసవి తీవ్రత, వడగాలుల ప్రభావంతో పాటు ఓటింగ్ పెంచే చర్యల్లో భాగంగా పోలింగ్‌ను ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఈసీ నోటిఫికేసన్ జారీ చేసింది. సాధారణంగా ఎలక్షన్ కమిషన్ పోలింగ్‌ను ఉదయం 7 గంటల నుంచి >>2



మీడియాతో సిఇఒ వికాస్‌రాజ్

## 3.32 కోట్ల ఓటర్లు సిద్ధం

### 3 నుంచి హోం ఓటింగ్ ప్రారంభం

### ఎన్నికల బరిలో 525 మంది

# కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే1:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీల్లో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 525లో 475 మంది పురుష అభ్యర్థులు, 50 మంది మహిళా అభ్యర్థులు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. ఈసారి ఎంపీ ఎన్నికల్లో 285 మంది స్వతంత్రులు పోటీ చేస్తుండగా, కేంద్ర, రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల నుంచి 68 మంది పోటీ లో ఉన్నారు. మిగతా రిజిస్టర్ అండ్ రికగ్నజడ్ పార్టీల తరఫున 172 మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు. మొదట్లో 893 మంది 1488 నామినేషన్లు దాఖలు చేయగా, 428 నామినేషన్ సెట్లు స్క్రూట్నీలో తిరస్కరణకు గురయ్యాయి. తర్వాత 625మంది బరిలో ఉండగా, అందులో100 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు 17 లోక్‌సభ స్థానాల్లో బరిలో ఉన్నది 525మంది ఉన్నారని ఆయన తెలిపారు. పెరిగినఅభ్యర్థుల సంఖ్యదృష్ట్యా ఏడు స్థానంలో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు, ఆదిలాబాద్‌లో ఈవీఎం ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఈసికి చెప్పి అదనంగా కొన్ని ఈవీంలను తెప్పిస్తున్నామన్నారు. శుక్రవారం (3వ తేదీ) నుంచి హోం ఓటింగ్ ప్రారంభమై, 6వ తేదీన ముగియనుందని తెలిపారు. హోం వోటింగ్ కోసం 806 టీమ్స్‌లను సిద్ధం చేశామన్నారు. తాజాగా ఓటర్ల నమోదు ముగిసిన మేరకు ఇప్పటి వరకు రాష్ట్రంలో 3కోట్ల 32 లక్షల 32వేల 318 ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేందుకు సిద్దంగా ఉన్నారని, అందులో పురుష ఓటర్లు కోటీ 65లక్షల 28వేల 366 ఉండగా, మహిళా ఓటర్లు కోటీ 67లక్షల 01 వేల 192మంది ఉన్నారు. థర్డ్‌జెండర్ 2760 మంది ఉన్నారు. కాగా, 85 ఏళ్ల వయస్సు దాటిన సీనియర్ సిటిజన్లు రాష్ట్రంలో లక్షా 93వేల 754 మంది ఉండగా, వికలాంగులు >>2

## దిశ ఎన్‌కౌంటర్ కేసు:

# సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే

### నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌ను తప్పుపడుతూ పోలీసులు, తహసీల్దార్‌పై చర్యలకు ఆదేశించిన కమిషన్

### అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఘటన



దిశ నిందితుల ఎన్‌కౌంటర్ (ఫైల్)

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార ఘటన, అనంతరం జరిగిన నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ ఉదంతంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌ను తప్పుపడుతూ ఇందుకు కారకులైన పోలీసులతో పాటు వారికి సహకరించిన నాటి షాద్ నగర్ తహసీల్దార్‌పై చర్యలకు ఆదేశించిన జస్టిస్ సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు సింగిల్ బెంచ్ బుధవారం స్టే >>2



### ఉష్ణోగ్రత అధికం కావడంతో నీరు అడుగంటుతున్న జలాశయాలు

### పూర్తిగా ఎండిన మిడ్‌మానేరు


### శ్రీశైలం, శ్రీరాంసాగర్‌లో సైతం నీరు అదృశ్యం

# జీవజలాలు ఆవిరి!

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాల్లో గోదావరి, కృష్ణాతో పాటు ప్రధాన నదులపై ఉన్న జలాశయాల్లో నీటిమట్టం రోజురోజుకు తగ్గిపోతుండటంతో తాగునీటి కష్టాలు నానాటికి పెరుగతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో తెల్లవారిన దగ్గరి నుంచే సూర్యడు నిప్పులు చెరుగుతుండటంతో జలాశయాల్లో నీటి ఆవిరిశాతం సాధారణం కంటే అత్యధికంగా జరుగుతోన్నది. వర్షాభావంతో రిజర్వాయర్లు జళకళ లేక వెలవెల పోతుంటే మరోవైపు మండువేసవి వేడితో నీళ్ళు ఆవిరై తాగునీటికి దినదినగండంగా మారుతోన్నది. భూగర్భజలాలపై కూడా వేసవి వేడిమి ప్రభావం చూపుతోన్నది. గోదావరి, కృష్ణా, మంజీర ఇతర ఉపనదులపైఉన్న చిన్న ఆనకట్టలు నీటి మట్టాలు తగ్గిపోవడంతో అందులో జలచరాలు కూడా బయటకు వస్తున్నాయి. ఆదిలాబాద్ పట్టణంకు తాగునీరు అందించే సాత్నాల జలశాయంలో నీరు వేసవితాపంకు త్వరగా ఆవిరై ఆందోళన కలిగిస్తున్నది. మే1వ తేది బుధవారం నల్లగొండ జిల్లా గుడపూర్, ములుగుజిల్లా మంగపేట, భద్రాచలం సబ్‌కలెక్టరేట్ ఆఫీస్, సూర్యపేట మునగాల, జగిత్యాల జిల్లా నేరెళ్ల, పెద్దపల్లిజిల్లా ముత్తారంలో, ఖమ్మం ఖానాపూర్‌పిఎస్ మహబూబాబాద్ కొమ్ముల వంచ, మంచిర్యాల జన్నారం, కరీంనగర్ వీణవంక, వరంగల్ కల్లెడలో 46.6 సెం.గ్రేడ్ ఎండతీవ్రత నమోదైంది. కుమురంభీం జిల్లా తిర్యాని, జనగాం మల్కపూర్, నిర్మల్ లింగాపూర్ మహబూబ్‌నగర్ చిన్న చింతకుంట నారాయణపేట్ ధన్వాడ, హన్మకొండ కమలాపూర్ 45.5సెంగ్రేడ్ ఊష్ణోగ్రత >>2

## ఒడిశా తీరం నుంచి 'స్మార్ట్' క్షిపణి ప్రయోగం

# సక్సెస్



**బాలాసోర్(ఒడిశా),మే 1:** స్వదేశీ తయారీ క్షిపణిని భారత్ విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశా తీరంలో నిర్వహించిన ప్రయోగాత్మక పరీక్షల్లో స్మార్ట్ క్షిపణి విజయవంతంగా ప్రయోగించినట్లు రక్షణ రంగ ప్రతినిధి ఒకరు తెలిపారు. యాంటి సబ్‌మెరైన్ మిస్సైల్ అసిస్టెడ్ టార్పెడో వ్యవస్థ ఉన్న క్షిపణి ప్రయోగం రక్షణరంగంలో కొత్త ప్రయోగాలకు నాంది పలికిందన్నారు. ఒడిశా తీరంలో ఉదయం 8.30 గంటలకు భూమినుంచి ఉపరితలంపైకి విజయవంతంగా ప్రయోగించారు. ప్రయోగించిన తర్వాత పైకి వెళ్లాక వేరుపడే ప్రక్రియ, ప్రయోగవాహికనుంచి విడివడిపోవడం, వ్యాకోచ నియంత్రణ వంటి వాటిని పరీక్షల్లో గుర్తించామని, అన్నింటినీ విజయవంతంగా సమన్వయం చేసుకుని క్షిపణి ప్రయోగాలు విజయవంతం అయ్యాయనిరక్షణ రంగ అధికారులు తెలిపారు. డిఆర్‌డిఒ సంస్థ రూపొందించిన ఈ క్షిపణి భారత ఆయుధ సంపత్తిని, ఆయుధ సామర్థ్యాన్ని తెలియజేస్తుందని ప్రకటన విడుదలచేసారు.

## కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు

>> 5లక్షల 27వేల 486 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయస్సు ఉన్న యువ ఓటర్లు 9లక్షల 20వేల 313 మంది ఉన్నారు. 15వేల 970 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు. రాష్ట్రంలో అన్ని చోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని, దీనికి ఆయా పార్టీల వారు కూడా సహకరించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. మరో 66 కంపెనీల కేంద్ర బలగాలు కావాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామన్నారు. పరస్పర సహకారంలో భాగంగా ఇతర రాష్ట్రాల నుంచి 20వేల పోలీసులను రప్పిస్తున్నామన్నారు. 2 లక్షల 79వేల 519 మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఇప్పటి వరకు 1227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు.సువిధ యాప్ ద్వారా అభ్యర్థులకు,పార్టీలకు ప్రచారాలు నిర్వహించుకునేందుకు ఇప్పటి వరకు 5,232 అనుమతులు ఇచ్చామని తెలిపారు. 192 ప్రకటనలకు అనుమతి ఇచ్చామన్నారు. ాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్లేషన్లు ఉన్నాయని చెప్పారు. మల్కాజ్‌గిరిలో అత్యధికంగా 3226 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 9,900 ఉండగా, ఆక్సీలరీ పోలింగ్ స్టేషన్లు 453 ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. ఇప్పటి వరకు ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీల మీద,అభ్యర్థులకు సంబంధించి మీద ఇప్పటి వరకు 7,185 కేసులు నమోదయ్యాయి. ఎక్సైజ్‌లో 6560 కేసులు, నార్కోటిక్స్ డ్రగ్స్ సంబంధించి 287 కేసులు, ఐపిసి కేసులు 309, ఆర్‌పీ ఆక్ట్ కింద 29 కేసులు నమోదయ్యాయి.

## సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే

>> విధించింది. 2019 నవబంర్ 27వ తేదీ సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో శంషాబాద్ టౌన్‌లో నివసించే వెటర్నరీ వైద్యురాలు దిశ గచ్చిబౌలి నుంచి ఓఆర్‌ఆర్ మీదుగా శంషాబాద్ సమీపంలో గల తొండు పల్లి చెక్‌పోస్టుకు వచ్చి అంతకు ముందు అక్కడ వున్న తన ద్విచక్ర వాహనాన్ని తీసుకునేందుకు వెళ్లగా ఒక పథకం ప్రకారం మహమ్మద్ ఆరిఫ్, జొల్లు శివ, జొల్లు న వీన్, చింతకుంట చెన్నకేశవులు అనే నలుగురు (వీరంతా లారీ డ్రైవర్ కం క్లీనర్లు) కిడ్నాప్ చేసి పక్కనే గల నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి సామూహికంగా అత్యా చారం చేసి, ఆనక హత్య చేయడం తెలిసిందే. అనంతరం హతురాలి శవాన్ని నలుగురు నిందితులు అంతకు ముందు తాము వెంట తెచ్చుకున్న లారీలో షాద్‌నగర్ స మీపంలోని చటాన్‌పల్లి వద్ద బ్రిడ్జి కింద పడవేసి పెట్రోల్ పోసి కాల్చి వేయడం విదితమే. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై అప్పట్లో వేటు పడింది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు నలుగురు నిందితులను 24 గంటల వ్యవధిలోనే వారి సొంత ఊరు మహబూ బ్‌నగర్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని తరువాత నలుగురు నిందితులను ఘటనా స్థలంలో విచారించేందుకు 2019 డిసెంబర్ ఆరవ తేదీన చటాన్‌పల్లిలో దిశను కాల్చి చంపిన స్థలానికి తీసుకువెళ్లగా అక్కడ నిందితులు పోలీసులతో గొడవకు దిగడం, ఆయుధాలను లాక్కుని దాడికి యత్నించడంతో వెంటనే తేరుకున్న పో లీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు నిందితులు అక్కడికక్కడే హతమయ్యారు. కాగా దిశ హత్యాచార ఘటన ఎంత సంచలనం రేపిందో ఈ ఘాతుకా నికి పాల్పడ్డ నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ అంతకు మించిన సంచలనం రేపింది. అప్పట్లో సైబ రాబాద్ కమిషనర్‌గా ప్రస్తుత ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వున్నారు. అప్పట్లో సజ్జన్నార్ సహా పోలీసుల ఫోటోలకు ప్రజలు పూలు వేసి, పాలాభిషేకం చేశారు. కాగా ఈ ఎ న్‌కౌంటర్‌పై హక్కుల సంఘాలు కోర్టును ఆశ్రయించడంతో దీనిపై విచారించేం దుకు ప్రభుత్వం సుప్రీం కోర్టు రిటైర్డు జస్టిస్ సిర్పూర్‌కర్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ విచారణ దాదాపు రెండేళ్ల పాటు సాగింది. కాగా దిశ హత్యాచార ఘటనలో నిందితులైన నలుగురి ఎన్‌కౌంటర్‌పై జస్టిస్ సిర్పూర్‌కర్ కమిషన్ పోలీసుల చర్యలను తప్పుపట్టింది. ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పది మంది పోలీసులపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి విచారణ చేయాలని, చట్ట ప్రకారం అందరిని శిక్షించాలని సర్కారుకు నివేదిక ఇచ్చింది. దీనిపై సర్కారు ఏడాది క్రితమే హైకోర్టును ఆశ్రయించగా స్టే లభించింది. మరోవైపు ఇదే కేసులో అభియోగాలు ఎదుర్కొంటు న్న పది మంది పోలీసులతో పాటునాటిషాద్‌నగర్ తహసీల్దార్ హైకోర్టును ఆశ్రయించగా దీనిపై విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని సింగిల్‌బెంచ్ జస్టిస్ సిర్పూర్‌కర్‌కమిషన్ నివేదికపై స్టే ఇస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేసింది.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 479594
2nd Prize Rs.7000/- 74700
3rd Prize Rs.3500/-
05269 29311 50228 62890 68129
69567 78549 88617 91071 94454
4th Prize Rs.200/-
0076 0163 0282 2468 3238 4096 5661
5790 8826 9183
5th Prize Rs.100/-
1390 1491 1801 2135 4281 5918 6329
7755 8570 9435
6th Prize Rs.50/-
0102 1941 3743 5303 6312 7532 9155
0218 2019 3829 5434 6317 7539 9156
0397 2129 3906 5445 6405 7582 9186
0636 2143 4013 5460 6420 7592 9209
1043 2149 4152 5469 6479 7826 9419
1126 2172 4283 5510 6552 8100 9527
1235 2218 4504 5629 6688 8118 9621
1371 2561 4517 5784 6800 8270 9689
1375 2936 4615 5844 6812 8727 9781
1410 2948 4728 5923 6867 8794 9934
1514 3088 4778 5933 7116 8893
1578 3202 4786 6044 7227 9051
1703 3258 4897 6070 7341 9086
1799 3523 4968 6087 7484 9113
1814 3618 5030 6183 7485 9147

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 154938
2nd Prize Rs.7000/- 11890
3rd Prize Rs.3500/-
10361 20590 37456 38788 44743
67527 69373 82019 82792 94748
4th Prize Rs.200/-
0945 2087 4042 4454 6375 6387 7074
7819 8385 8402
5th Prize Rs.100/-
0129 0820 2356 3410 5563 6311 6901
7350 8052 8582
6th Prize Rs.50/-
0007 1969 2984 4852 6575 7615 8827
0023 1988 3078 5512 6631 7652 9020
0267 2187 3272 5789 6774 7716 9109
0281 2227 3327 5880 7024 7887 9110
0333 2348 3381 5969 7039 7905 9203
0477 2371 3590 6002 7093 7945 9453
0638 2389 3605 6123 7109 8139 9529
0724 2441 3965 6224 7152 8387 9543
0900 2465 4091 6269 7197 8409 9960
1015 2535 4191 6291 7296 8434 9965
1069 2540 4238 6339 7344 8487
1113 2617 4243 6412 7497 8547
1447 2626 4711 6486 7532 8620
1851 2699 4784 6499 7603 8645
1934 2758 4848 6534 7607 8783

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 488371
2nd Prize Rs.7000/- 65961
3rd Prize Rs.3500/-
11126 23537 23735 36037 37274
51262 61822 63123 89141 98057
4th Prize Rs.200/-
0009 0980 2012 2993 4919 5824 6792
6886 7556 9821
5th Prize Rs.100/-
0018 2371 4503 4867 5843 6288 7421
8124 9902 9959
6th Prize Rs.50/-
0114 1493 3039 4556 6286 7514 8726
0163 1681 3114 4562 6345 7815 8849
0167 1716 3130 4580 6379 7874 9055
0227 1790 3257 4645 6518 7966 9092
0498 1966 3280 4819 6848 7978 9171
0507 2110 3407 4823 6859 8065 9306
0602 2174 3448 5279 6949 8090 9681
0621 2207 3630 5296 6985 8123 9735
0636 2269 3675 5373 7029 8131 9806
0795 2276 3898 5614 7081 8160 9936
1069 2386 4049 5743 7269 8328
1089 2653 4061 5812 7345 8330
1152 2656 4128 5905 7347 8570
1307 2679 4247 5947 7398 8623
1455 3007 4282 6115 7496 8659

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 825659
2nd Prize Rs.7000/- 50099
3rd Prize Rs.3500/-
13841 22902 30568 33336 37492
45062 71925 87338 93465 96201
4th Prize Rs.200/-
0147 0343 3810 4765 5064 6549 8619
9399 9862 9981
5th Prize Rs.100/-
0029 2499 2665 7236 7719 7767 8234
8664 8944 9357
6th Prize Rs.50/-
0115 1312 2769 3571 5228 7121 9332
0172 1373 2795 3611 5237 7131 9379
0242 1397 2836 3973 5249 7232 9485
0253 1441 2903 4231 5483 7276 9495
0340 1532 3117 4365 5548 7531 9513
0559 1553 3150 4377 5872 7609 9544
0589 1875 3177 4397 5909 7635 9652
0596 1876 3237 4436 6260 7759 9953
0665 1928 3271 4644 6434 7856 9954
0694 2032 3310 4660 6529 8365 9985
0695 2063 3332 4917 6544 8496
0697 2317 3425 5070 6636 8549
0761 2341 3440 5096 6711 8746
1072 2662 3501 5099 6881 9089
1131 2666 3525 5224 7056 9233

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 354716
2nd Prize Rs.7000/- 43720
3rd Prize Rs.3500/-
17349 24157 37672 52582 68012
71871 73235 81336 86280 99848
4th Prize Rs.200/-
2276 3550 4081 4374 5226 5512 5825
6201 6600 8771
5th Prize Rs.100/-
0061 0698 0836 1497 2076 3999 5046
5133 7332 7402
6th Prize Rs.50/-
0003 1068 2442 3678 5721 6858 8923
0055 1082 2457 3790 5765 7162 8957
0068 1260 2690 3868 5790 7472 8970
0076 1471 2870 4189 5813 7706 9083
0093 1489 2899 4313 5816 7824 9243
0171 1573 2911 4650 5947 7987 9391
0328 1855 3186 4807 6126 7989 9587
0561 1924 3213 4820 6232 8054 9692
0573 2073 3322 4839 6240 8069 9715
0605 2242 3409 5094 6244 8250 9733
0794 2245 3441 5444 6256 8365
0826 2302 3469 5543 6392 8405
0889 2369 3491 5656 6487 8443
0960 2392 3575 5677 6693 8592
0994 2399 3576 5713 6847 8607

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 948999
2nd Prize Rs.7000/- 18677
3rd Prize Rs.3500/-
03459 10576 41959 57276 58765
61975 74326 77245 79189 94104
4th Prize Rs.200/-
0205 1787 3961 4667 5985 6578 7297
8247 8252 8691
5th Prize Rs.100/-
2293 3307 3360 4258 4627 5519 7364
7601 8648 9089
6th Prize Rs.50/-
0076 1785 3364 4565 6972 7889 9071
0163 1987 3393 4605 7006 8109 9083
0417 1998 3565 4639 7013 8123 9123
0459 2054 3599 4722 7049 8179 9255
0869 2419 3654 4977 7095 8235 9266
0909 2456 3708 5178 7123 8305 9413
1036 2542 3776 5266 7310 8568 9550
1129 2561 3822 5498 7362 8604 9607
1291 2625 3860 5783 7434 8643 9791
1385 2823 3927 6097 7489 8680 9903
1413 2913 4014 6278 7605 8777
1443 2947 4209 6481 7681 8800
1639 2984 4392 6633 7682 8880
1695 3030 4448 6710 7754 8884
1746 3114 4547 6833 7789 9017

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 312523
2nd Prize Rs.7000/- 63623
3rd Prize Rs.3500/-
04523 12805 14919 24365 24899
32331 48627 59972 84301 98070
4th Prize Rs.200/-
0819 1518 1638 4205 4869 5134 5916
6583 7275 7724
5th Prize Rs.100/-
0387 0830 1457 1760 2018 5350 5792
6047 8501 8594
6th Prize Rs.50/-
0025 1622 3080 3998 5456 7308 8917
0077 1628 3190 4021 5555 7343 9033
0257 1781 3241 4164 5621 7505 9050
0329 1843 3279 4354 5624 7512 9062
0365 1969 3415 4393 5900 7639 9118
0488 2082 3557 4422 6200 7774 9337
0594 2293 3626 4548 6446 7928 9476
0657 2355 3641 4681 6751 8144 9542
0821 2505 3661 4730 6752 8250 9691
0879 2557 3704 4865 6760 8367 9944
0955 2885 3732 5178 7011 8408
1036 2887 3829 5181 7025 8585
1056 2985 3847 5242 7081 8680
1388 3048 3897 5364 7200 8742
1587 3050 3944 5432 7304 8782

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 761771
2nd Prize Rs.7000/- 89875
3rd Prize Rs.3500/-
06735 21863 26559 48419 52140
56682 58377 64819 76638 79307
4th Prize Rs.200/-
1454 2819 3516 3686 5081 6718 6891
7055 8637 9379
5th Prize Rs.100/-
0569 1264 1991 2007 3504 4707 6536
7345 8273 9120
6th Prize Rs.50/-
0419 1881 3404 4665 6119 7615 9230
0446 1905 3418 4808 6192 7725 9378
0709 2022 3534 4811 6262 7802 9383
0741 2073 3538 4882 6481 7839 9468
0758 2091 3565 4894 6494 7933 9687
0859 2275 3634 4975 6573 7967 9738
0884 2324 3645 5110 6635 8126 9789
0903 2494 3656 5196 6789 8195 9801
0910 2523 3870 5212 6911 8307 9825
1077 2538 3871 5250 7017 8420 9841
1289 2627 3973 5278 7049 8526
1298 2875 4205 5400 7185 8600
1313 3292 4210 6000 7291 8842
1407 3295 4346 6021 7339 8883
1432 3372 4489 6100 7370 9214

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 234918
2nd Prize Rs.7000/- 76519
3rd Prize Rs.3500/-
08385 14921 17288 21943 22897
29734 44065 69768 77242 82261
4th Prize Rs.200/-
0515 0712 1049 3464 5850 6236 7848
7938 7991 9046
5th Prize Rs.100/-
0334 1193 4706 5328 6065 6726 7148
7149 7707 9146
6th Prize Rs.50/-
0251 1554 2681 4145 6568 7742 9540
0285 1582 2749 4278 6594 7757 9573
0451 1643 2776 4400 6616 7871 9646
0484 1823 2880 4428 6754 8172 9776
0555 1825 2930 4500 6881 8271 9799
0614 1843 2965 4552 6883 8293 9869
0673 1977 3015 4585 6886 8364 9870
0699 1996 3300 4799 6947 8414 9906
0802 2020 3332 4955 7373 8639 9971
0943 2147 3533 5686 7384 8677 9972
0971 2326 3585 5923 7466 8908
1074 2436 3741 6153 7473 8949
1229 2464 3862 6186 7503 9357
1285 2657 3998 6448 7604 9472
1410 2662 4133 6511 7649 9492

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 338476
2nd Prize Rs.7000/- 49862
3rd Prize Rs.3500/-
20608 24780 27896 43252 48795
59031 65825 70313 70843 92408
4th Prize Rs.200/-
1881 2713 3638 3695 3872 5288 6289
6516 6965 9145
5th Prize Rs.100/-
2669 2922 4919 5700 5718 5982 6252
6332 6467 8249
6th Prize Rs.50/-
0061 1781 2996 4328 6100 7586 9152
0149 1837 3100 4355 6263 7649 9235
0221 1856 3216 4399 6358 7707 9336
0349 2004 3274 4888 6384 7797 9647
0680 2029 3598 4957 6537 7930 9705
0937 2177 3739 4985 6544 7992 9725
0944 2184 3756 5236 6554 8124 9804
0966 2223 3821 5360 6686 8296 9874
1049 2306 3825 5615 6697 8419 9890
1331 2502 4047 5653 6727 8438 9911
1368 2559 4100 5733 7243 8472
1502 2899 4146 5866 7250 8580
1508 2936 4189 5896 7331 8753
1557 2947 4202 6063 7467 8867
1652 2991 4309 6082 7533 9118

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 449989
2nd Prize Rs.7000/- 96483
3rd Prize Rs.3500/-
17490 28575 29805 36593 36870
46467 61362 72132 88447 97487
4th Prize Rs.200/-
0325 1344 1938 3824 3984 5711 6380
6606 6720 9710
5th Prize Rs.100/-
0791 1637 2351 2514 2633 3683 3686
5535 6679 7508
6th Prize Rs.50/-
0055 1853 2683 4175 5640 6856 8553
0336 1913 2883 4228 5751 6899 8630
0382 1983 2931 4241 5754 7016 8925
0525 2010 3027 4323 5825 7101 9186
0561 2068 3068 4343 5935 7286 9344
0684 2074 3086 4478 6157 7315 9391
0782 2204 3250 4484 6159 7392 9797
0875 2358 3366 4961 6175 7491 9807
0883 2376 3389 5045 6233 7649 9852
0898 2411 3577 5055 6510 8008 9981
1140 2500 3682 5091 6635 8240
1142 2520 3790 5116 6704 8448
1182 2551 3807 5130 6705 8454
1565 2595 4026 5244 6710 8462
1644 2599 4065 5451 6798 8481

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 761824
2nd Prize Rs.7000/- 18596
3rd Prize Rs.3500/-
11576 25976 29637 34888 47289
57483 73691 86705 94561 95739
4th Prize Rs.200/-
0492 0928 1836 1848 2464 3032 8568
8982 9555 9689
5th Prize Rs.100/-
0244 0314 5141 5227 6023 6291 6726
8628 9220 9875
6th Prize Rs.50/-
0008 1629 2799 4136 5507 7287 8527
0040 1663 2819 4408 5605 7362 8578
0136 1754 2928 4531 5663 7381 8586
0194 1817 2940 4645 5689 7513 8675
0461 1862 2941 4673 6076 7565 8685
0592 1881 3176 4801 6085 7849 8790
0626 1931 3793 4824 6434 8036 8891
0992 2155 3832 5000 6475 8065 9142
0999 2162 3840 5013 6670 8087 9804
1142 2399 3873 5047 6844 8136 9870
1299 2430 3912 5063 6879 8143
1358 2493 3976 5450 6940 8186
1379 2555 4000 5454 7005 8252
1413 2653 4037 5466 7202 8254
1503 2705 4054 5498 7272 8443

# జీవజలాలు ఆవిరి!

>> నమోదైంది. తెలుగురాష్ట్రాల్లో సగటు పగటి ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో రిజర్వాయర్లపై తీవ్రంగా ప్రభావం చూపుతోన్నది. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఈయేడు గతంలో ఎన్నడూ లేనంత తక్కువగా నీటిప్రవాహం ఎగువ నుంచి వచ్చింది. దీనితో జూరాల,శ్రీశైలం,నాగార్జునసాగర్, పులిచింతల కృష్ణాడెల్టాలో నీరు ఆశించిన స్థాయిలో నిండలేదు. మరోవైపు మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడంతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఆధారమైన మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిలలో నీళ్ళు వదిలిపెట్టడంతోపాటు ప్రస్తుతం ప్రాణహిత నది ప్రవాహంను కూడా నిలుపుకోకుండా గేట్లు తెరిచి వుంచారు. దీనితో ఎల్లంపల్లినుంచి మొదలు కొని మిడ్‌మానేరు, లోయర్‌మానేరు డ్యామ్‌లతో పాటు ఉత్తరతెలంగాణలోని పలు రిజర్వాయర్లు అతితక్కువ నీటి నిల్వలు ఉన్నాయి. మిడ్‌మానేరు పూర్తిగా ఎండిపోయి ఆ జలాశయంలో ముంపుకుగురైన వూళ్ళని ప్రస్తుతం కనపడుతున్నాయి. అప్పర్‌మానేరు డ్యాం నీళ్ల లేక ఎండి తాంబాలంగా మారింది. గోదావరి నదిపై ఉన్న శ్రీరాంసాగర్‌లో 10.36టిఎంసి నీరు బుధవారం సాయంత్రం ఉండగా అందులో నుంచి 312 టిఎంసిల నీరు రోజు ఆవిరి అవుతోంది. కడెం,శ్రీపాద ఎల్లంపల్లి నుంచి రోజుకు 113 టిఎంసిలు నీరు ఆవిరైపోతున్నది. దేవాదుల ఇన్‌టెక్ వద్ద నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయింది. దవళేశ్వరం వరకు గోదావరిపై ఉన్న ఆనకట్టల్లో నీటి ఆవరి పెరిగిపోతుండటంతో గోదావరి బెల్ట్‌లోని రిజర్వాయర్లు రోజురోజుకు వడివడిగా నీటి మట్టం తగ్గిపోతూ ఆయా రిజర్వాయర్లపై తాగునీటి అవసరాలు తీర్చుకొనే గ్రామాలు,పట్టణాల ప్రజలు ఆందోళనకు గురువుతున్నారు. జూరాల నుంచి పులిచింతల వరకు కృష్ణానదిపై కూడా ఇదే ఎండ తీవ్రతతో నీటి ఆవిరి స్థాయిపెరిగి క్రమంగా నీటి మట్టం వివిధ రిజార్వయర్లలో కుచించుకుపోతున్నాయి. జూరాలో బుధవారం నాటి ఎండ వేడిమికి 154 క్యూసెక్‌ల నీరు ఆవిరైంది. ఇక్కడ ఫిబ్రవరిలో 93క్యూసెక్‌ల నీటినష్టం మాత్రమే ఉండేది. జూరాలలో 9.66 టిఎంసిల గరిష్ట నీటి సామర్థ్యం కాగా 2.81టిఎంసిల నీరు మాత్రమే ఉంది .శ్రీశైలంలో కూడా బుధవారం 243 క్యూసెక్‌ల నీరు ఆవిరైంది. శ్రీశైలంలో 33.14 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. నాగార్జునసాగర్‌లో ఆవిరిశాతం బుధవారంఅధికంగా ఉంది. నల్లగొండ జిల్లాలో గరిష్టంగా 46.6 సెంట్రి గ్రేడన నుంచి కనిష్టంగా 44సెం.గ్రె ఎండతీవ్రత ఉండటం ఆవిరితీవ్రత పెరిగింది. నల్లగొండ,మాచర్ల నర్సా రావుపేట ఏరియాలో బుధవారం సగటు ఉష్ణోగ్రత 44 సెం.గ్రెడ్ వుండటంతో బుధవారం976క్యూసెక్‌ల నీరు ఆవిరైంది. నాగార్జున సాగర్‌లో 123టిఎంసిల నీరు మాత్రమే ఉంది. పులిచింతలలో బుధవారం 148 క్యూసెక్‌ల నీరు ఆవిరైపోయింది ఇక్కడ 1.24 టిఎంసిల నీరు మాత్రమే నిల్వఉంది.

# సిఎంకు 4 వారాల గడువు!

>> స్పందించిన ఢిల్లీ పోలీసులు స్పెషల్ బ్రాంచి పోలీసులు ఐటి చట్టంతో పాటు ఐపిసి 153, 153ఎ, 465, 469, 171జి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా అమిత్ షా వీడియో మార్ఫింగ్ ఘటనలో కాంగ్రెస్ నాయకుల హస్తం వుందని బిజెపి నేతలు ఆరోపించగా దీనికి స్పందనగా అస్సాంలో ఆ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి రితోం సింగ్‌ను అరెస్టు చేశారు. దీని తరువాత సోమవారం నాడు ఢిల్లీ పో లీసులు హైదరాబాద్‌కు వచ్చి నేరుగా గాంధీ భవన్ వెళ్లి సిఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అస్లాం తస్మీన్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి మన్నె సతీష్, పార్టీ నాయకులుగా వున్న నవీన్, శివకుమార్‌లకు నోటీసులు ఇచ్చారు. వీరిని బుధవారం నాడు ఢిల్లీలో విచారణకు హాజరు కావాలని కోరారు. విచారణకు హాజరు కా కుంటే సిఆర్‌పిసి 91/160 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన పిసిసి లీగల్ సెల్ ప్రతినిధులు బుధవారం ఉదయం ఢిల్లీ పోలీసుల ఎ దుట విచారణకు హాజరయ్యారు. సిఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున స్టార్ కంపైనర్‌గా వున్నందున ఆయన నాలుగు వారాల వరకు వి చారణకు రాలేరని, ఇదే సమయంలో మిగతా వారు హాజరయ్యేందుకు రెండు వారాల గడువు కావాలని వారు ఢిల్లీ పోలీసులను కోరారు. ఢిల్లీ పోలీసుల నోటీసులపై సాంకేతికంగా అనేక అంశాలను పరిశీలించాల్సి వుందని, అందుకు తమకు గడువు కావాలని వారు కోరారు. కాగా లీగల్‌సెల్ ప్రతినిధులతోపాటు ఢిల్లీవెళ్లిన పిసిసి సోషల్ మీడియా కార్యకర్త గీతపట్ల ఢిల్లీ పోలీసుల ప్రవర్తన అవమానకరంగా వుందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనలో ఆమె ప్రమేయం లేకున్నా ఢిల్లీ పోలీసులు ఆమె ఫోన్‌ను బలవంతంగా జప్తు చేయడంతో పాటు ఈ నెల ఐదవ తేదీన విచారణకు రావాలని కోరారని లీగల్ సెల్ ప్రతినిధులు తెలిపారు.

# సమ్మర్ ఎఫెక్ట్

>> సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తుంది. పోలింగ్ గడువు ముగియగా అప్పటికే క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లను మాత్రమే ఓటు వేయడానికి అనుమిస్తారు. ఇక నక్సల్స్ ప్రభావిత సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ నిర్వహిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు తీవ్రతరం అయినందున పోలింగ్ సమయాన్ని గంటసేపు పొడిగించారు. రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలతో పాటు ఇటీవల లాస్య నందిత మృతితో ఖాళీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానానికి మే 13న ఎన్నికలు జరగనున్నాయి.



మాల్దా జిల్లాలో బుధవారం ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న బెంగాల్ సిఎం మమత

## కెసిఆర్ ప్రచారంపై 48 గంటలు నిషేధం

>> చర్యలు చేపడుతూ 48 గంటల పాటు కెసిఆర్ ప్రచారంపై నిషేధం విధించింది. సిరిసిల్లలో ఏప్రిల్ 5న నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీని,నేతలను ఉద్దేశించి కెసిఆర్ తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేశారని ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జి. నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన ఎన్నికల సంఘం కెసిఆర్ నుంచి వివరణ కూడా తీసుకుంది. స్థానిక అధికారులు తెలంగాణ మాండలికాన్ని పూర్తి స్థాయిలో అర్థం చేసుకోలేకపోయారని వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ... బిఆర్‌ఎస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న కెసిఆర్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని స్పష్టం చేస్తూ ఆయన ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించినట్లు ఈసీ పేర్కొంది.. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు కెసిఆర్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ 48 గంటలలో ఎన్నికల ప్రచారం చేయకపోవడంతో పాటు ర్యాలీలలో,రోడ్‌షోలలో పాల్గొనకూడదు. మీడియాతో కూడా మాట్లాడకూడదని ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత... పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని భావిస్తున్న గులాబీ దళపతి కెసిఆర్... తన వాగ్దాటితో గాఢతను పెంచారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ పార్టీ నేతలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

**ఈసీ చర్యలపై స్పందించిన కెసిఆర్**

తన ఎన్నికల ప్రచారాన్ని 48 గంటల పాటు నిలిపివేయాలని ఈసీ జారి చేసిన ఆదేశాలపై బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ స్పందించారు. 'నా మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకోలేదు. స్థానిక మాండలికాన్ని పూర్తిగా తెలుసుకోలేకపోయారు. కాంగ్రెస్ నేతలు కొన్ని వ్యాఖ్యలను ఎంపిక చేసుకొని వాటిపై ఫిర్యాదు చేశారు. నా వ్యాఖ్యలకు ఆంగ్ల అనువాదం సరికాదు. కాంగ్రెస్ విధానాలు,హామీల అమల్లో వైఫల్యాన్నే ప్రస్తావించా... నా మాటను కాంగ్రెస్ నేతలు ట్విస్ట్ చేశారు' అని కెసిఆర్ తెలిపారు.

# ఆ నిషేధం ఓ కుట్ర

>> 98గంటలు అహర్నిశలు కష్టపడి పనిచేస్తారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బిఆర్‌ఎస్‌ను ఆధరించాలన్నారు. బిజెపి ప్రధాని మోడి అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి జనదన్ ఖాతాలో 15లక్షలు వేస్తామని చెప్పి ఇంతవరకు వేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలోని గోదావరి నదిని నరేంద్రమోడి మాయం చేస్తానని అంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనీసం నోరు కూడా మెదపడం లేదన్నారు. మహబూబాబాద్, మరిపెడ నర్సంపేట తదితర ప్రాంతాల్లో నీటి సమస్య ఎక్కువైందన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ చేశామని, తండాలను గ్రామపంచాయతీలుగా చేశామని ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని అనేక అభివృద్ధి పనులను ప్రవేశపెట్టామన్నారు. రైతులకు రైతుబంధు 15వేలు ఇస్తామన్నారని, రైతు కూలీలకు నెలకు 1500 ఇస్తామని ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్, మంచినీరు కష్టాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. రైతులకు రూ.500బోనస్ అమలు చేస్తామని రైతులను మోసం చేశారన్నారు. గతంలో బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉండేది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ప్రజలు ఆలోచించుకొని బిఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులకై పోరాడి సాధిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
నవమి రా.1.54, ధనిష్ఠ రా.1.48,
వర్జ్యం ఉ.6.56-8.27
దు.ఉ.10.05-10.26, మ.3.12-4.03
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల సలహాలు తీసుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా చివరికి విజయం సాధిస్తారు.స్వల్ప ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబ సభ్యుల సహాయం అందుకుంటారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** ఋణ వత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**సింహం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**కన్య :**కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**తుల :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. తగాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

**మకరం :** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పనులలో జాప్యం జరిగినా విజయం సాధిస్తారు.

**కుంభం :** బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితాన్ని సాధిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కుట్ర వాజ్‌పేయి నాటిదే

>>గెలవడానికి ఈడీ,సిబిఐ,ఢిల్లీ పోలీసులను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిజెపి కుట్రను తిప్పి కొట్టాడానికి తాను కచ్చితంగా పోరాడుతానని హెచ్చరించారు. రిజర్వేషన్ల అంశంపై గతంలో మీ మంత్రులు చేసిన వ్యాఖ్యలు చూడకుండా మాట్లాడుతున్నారని ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి అమిత్‌షాలను తప్పుపట్టారు. నాటి ప్రధాని వాజ్‌పేయ్ హయాంలోనే రిజర్వేషన్లు తీయడానికి ప్లాన్ జరిగిందని, 2024 ఎన్నికల్లో మీ సీక్రెట్ అజెండాను నేను బయట పెట్టానని, రాజ్యాంగాన్ని మార్చేందుకు 2000 సంవత్సరంలో వాజ్‌పేయి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారంటూ అప్పటి గెజిట్ కాపీని మీడియాకు విడుదల చేశారు. మీ ముందు లొంగిపోతానని ఈ ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ సిఎంగా రిజర్వేషన్లను కాపాడాలని, నాకు ఇచ్చిన హోదా దళిత,గిరిజన,బీసిఈ3లు ఇచ్చిందే,వారి కోసం కొట్లాడుతానన్నారు. రాజ్యాంగంపై సమీక్షించాలని వాజ్‌పేయి ప్రభుత్వం గెజిట్ ఇచ్చారని, రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్ వెంకటాచలమయ్య కమిషన్‌ను వేశారని వివరించారు. రాజ్యాంగాన్ని ఏ విధంగా సవరించాలని 2002లో వెంకటాచలమయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చిందని, అయితే 2002లో ఇచ్చిన నివేదిక అందుబాటులో లేదని, దానిని సీక్రెట్‌గా పెట్టారని పేర్కొన్నారు. బిజెపిని తిరస్కరించి 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బిజెపికి లేకుండా పోయిందని, రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఎస్ సిద్ధాంతకర్త ఎన్జీ వైద్యం 2015లో రిజర్వేషన్లు అవసరం లేదని, క్యాస్ట్ పరమైన రిజర్వేషన్లు రద్దు చేయాలని రాశారని పేర్కొన్నారని గుర్తు చేశారు. దళితులకు సమానత్వం, హక్కులు లేని హిందూ సమాజం మేలని మాధవ్ సదాశివ్ గోల్వాల్కర్ రాశారని వివరించారు. గోల్వాల్కర్ చెప్పిన గడువు దగ్గరికి వచ్చిందని, ఇప్పుడు రిజర్వేషన్లు రద్దుకు యత్నిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. 1978లో మండల్ కమిషన్ వేస్తే ఆ మండల కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర బిజెపి చేసిందా లేదా? 1990 తర్వాత కూడా రిజర్వేషన్‌కు వ్యతిరేకంగ మన రాష్ట్రంలో ఉద్యమాలు జరిగాయన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రలో అనేక వర్గాలు రిజర్వేషన్ పెంచాలని కోరాయని, అందుకే జనగణన చేయాలని నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. బిజెపి రిజర్వేషన్లు తొలగించాలనుకుంటే తాము పెంచాలనుకుంటున్నామని సిఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను సవరించాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ రావాలని తెలిపారు. రిజర్వేషన్లను రద్దు కోసమే బిజెపి 400 సీట్లు గెలవాలని చూస్తోందని ధ్వజమెత్తారు. దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని ఆర్‌ఎస్‌ఎస్ మౌలిక సిద్ధాంతమన్నారు. ఇప్పటికే కొన్ని ఆర్‌ఎస్‌ఎస్ మౌలిక సిద్ధాంతాలను మోదీ, అమిత్‌షా అమలు చేశారని చెప్పారు. ఎవరో ఫిర్యాదు చేస్తే తనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు పెట్టారని మండిపడ్డారు. తనపై కేసు పెట్టేందుకు ఢిల్లీ పోలీసులను ఎంచుకున్నారు, ఎందుకంటే వారు కేంద్ర హోంశాఖ పరిధిలోనే ఉంటారు కదా అంటూ ఎద్దేవా చేశారు. 50 ఏళ్ల అయ్యిందనే రాజ్యాంగాన్ని మారుస్తున్నామని గతంలో వాజ్‌పేయి చెప్పారన్నారు. ఈసారి బిజెపికి ఓటు వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.

### రాష్ట్రంలో తగ్గిన ఉల్లి సాగు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లిసాగు ఏటికేడాది తగ్గు ముఖంపట్టింది. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో పాటు, వర్షాభావం, చీడపీడల బెడద తదితర సమస్యల కారణంగా గిట్టుబాటు కాక రైతులు ఉల్లి సాగుపై శ్రద్ధ చూపించడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 32,034 ఎకరాల్లో ఉల్లి సాగవుతుండగా, గత ఏడాది అది 20,290ఎకరాలకుతగ్గింది. ఈ ఏడాది 6,204 ఎకరాలకు పడిపోయింది.

### పుష్పగిరి మఠంలో గురుసంక్రమణ హోమాలు

**శ్రీకాళహస్తి,మే 1ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో విరాలజిల్లుతుంది. ఈ నేపథ్యంలో సామాజిక సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తిలోని తేరువీధిలో వెలసిన పుష్పగిరి మఠంలో ఆదివారం జయనిధి సేవా సంఘం సారధ్యంలో గురు సంక్రమణ హోమాలు నిర్వహించారు. వరదగురుకుల్ సారధ్యంలో కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు. నవగ్రహాల్లో పంచమగ్రహమైన గురు గ్రహం మేషరాశి నుంచి వృషభరాశిలోకి ప్రవేశించిన సందర్భంగా పూజలు హోమాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గురుకుల్ వివరిస్తూ నేడు గురుగ్రహ సంక్రమణ పూజలు హోమాలు నిర్వహించామన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న

# మోడీని గద్దె దించాలి: నారాయణ

**హైదరాబాద్ (సైఫాబాద్),మే 1ప్రభాతవార్త:** శ్రమశక్తితో ఉత్పత్తులను సృష్టిస్తూ దేశానికి సంపదను అందిస్తున్న కార్మికుల వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని లోక్‌సభ ఎన్నికల్లో గద్దె దించాలని పలువురు సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం సవరించి కార్పొరేట్, బడా వ్యాపారవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని వారు ధ్వజమెత్తారు. 138వ ప్రపంచ కార్మిక సంఘీ భావదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు బుధవారం హైదరాబాద్ నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి ప్రారంభమై నారాయణ గూడ చౌరస్తా నుంచి ఎఐటియుసి రాష్ట్ర సమితి కార్యాలయం వరకు సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా 40 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా



బుధవారం హైదరాబాద్‌లో కార్మికుల మేడే ర్యాలీ సందర్భంగా డప్పు కొడుతున్న డా.కె.నారాయణ

మార్చివేసిందని,దీంతో కార్మికులకు కనీస వేతనాలు, హక్కులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పనివిధానం కాస్త 12 గంటలుగా మారిందన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడితే నోటిసులు ఇచ్చారని ఆయన్ను అరెస్టు చేస్తే ఆయన ప్రతిష్ట పెరిగి మోడీ ప్రతిష్ట దిగజారుతుందన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ మహిళల మంగళసూత్రాల గురించి మాట్లాడు తున్న మోదీ పేదలు బంగారు మంగళ సూత్రాలను ధరించకుండా ఒకే సారి పది గ్రాములు 75 వేలుకు మించేలా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్ మాట్లాడుతూ మోడీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లా డుతూ కార్మిక, రైతు, ఉద్యోగ పోరా టాల్లో విజయాలు సాధించిన మనం ఓటు పోరాటంలో కూడా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఎఐటియుసి హైదరాబాద్‌జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షత వహించగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సిం హ్మా, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, ఎఐటియుసి సినీయర్ నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మ, ఉపాధ్య క్షురాలు పి.ప్రేమ్‌పావని, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ గౌడ్, కార్యదర్శులు బి.వెం కటేశం, నందూరి కరుణకుమారి, నాయకులు వెంకటయ్య, హసినా, లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

# దిగజారి మాట్లాడుతున్న ప్రధాని

## బిజెపి, బిఆర్ఎస్‌లకు ఓట్లు వేసి వృథా చేయవద్దు: మంత్రి పొన్నం

**సిరిసిల్ల బ్యూరో, మే1, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా ప్రధానమంత్రి మోడీ ప్రకటనలు చూస్తే దిగజారి మాట్లాడుతున్నారని బిసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులతో కలిసి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో పొన్నం మాట్లాడుతూ మొదటి, రెండవ దశ పోలింగ్ ఎన్నికల తరువాత ప్రదానమంత్రి మోడీ వైఖరిలో పూర్తిగా అసహనం వచ్చిందని పెర్కొన్నారు. ఉత్తర, దక్షిణ భారత దేశంలో జరిగిన పోలింగ్‌లో బిజెపి గ్రాప్ పడిపోవడానికి కారణాలు మోడీ ప్రకటనలేనని తెలిపారు. ప్రదానమంత్రి 400 సీట్లు గెలుచుకుంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి ఎస్సీ,ఎస్టీ,బిసీల రిజర్వేషన్‌లు తొలగించవచ్చని



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం

చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, సీనియర్ నాయకులు నాగుల తస్యనారాయణ గౌడ్, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్, చీటి ఉమేష్‌రావు, వైద్య శివప్రసాద్, మడుపు శ్రీదేవి, జిల్లా మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు కాముని వనిత, ప్రదాన కార్యదర్శి కల్లూరి చందన, వెలుముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

## టిడిపి కార్యాలయానికి వెళ్లి పోస్ట్‌కార్డు ఉద్యమానికి మద్దతు:మంత్రి పొంగులేటి



పోస్టుకార్డును డబ్బాలో వేస్తున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రభాతవార్త:** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి సీనియర్ ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాల్సిందే అని రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి కాంగ్రెస్‌ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతరత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన రఘురాంరెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేతినేని హరీష్‌లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు. ఆ ఫలితంగానే కొత్తవారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు మంత్రులుగా అనేక మందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, విద్యామౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు ఎండీముస్తాఫా, కొప్పుల చంద్రశేఖర్‌రావు, బాణోతు ఉత్తేజ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం హీరో వెంకటేష్ కుమార్తె ప్రచారం

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న అశ్రిత

**ఖమ్మం ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రముఖ సినీ హీరో విక్టరి వెంకటేష్ కుమార్తె అశ్రిత విస్తృత ప్రచారం చేపట్టారు. ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రఘురాంరెడ్డి పేరు తెరపైకి రావడం ఆయన పేరు ఖరారు కావడంతో ఎన్నికల ఊపు జోరందుకుంది. హీరో వెంకటేష్‌కు, ఇటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం వెంకటేష్ కుమార్తె ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థిస్తూ కాంగ్రెస్‌కుఓటు వేసి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశ్రిత విజ్ఞప్తి చేశారు.



మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యాక్రమంలో ఆమె పాల్గొన్నారు. కష్టపడే తత్వం, సేవ చేయాలనే దృక్పధం కలిగిన రఘురాంరెడ్డిని గెలిపించి ఆదరించాలని కోరారు.

## కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** మేడే సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికు లకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో ఆసలైన భాగస్వాములని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రా మిక విధానం శ్రామికుల అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యమిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి తెలంగాణ పునర్నిర్మాణానికి అలుపెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికీ ముఖ్యమంత్రి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులు తగ్గినా వందకోట్లు దాటిన ఏప్రిల్ నెల వెంకన్న హుండీ ఆదాయం !

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా నాల్గవనెల ఏప్రిల్‌లోనూ హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డుచేకూరింది. గడచిన నెలలో దాదాపు 101.63కోట్ల రూపాయల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది.భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడునెలలు వేసవిసెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కుబడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకుసంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే 16వతేదీ హుండీ ద్వారా 4.28కోట్లు రూపాయలు, 2వతేదీ 4.04కోట్లు రూపాయలు, 29న 4.10కోట్లు, ఏప్రిల్ 30న 3.59కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరింది. గతనెలలో 24వతేదీ తక్కువగా 2.66కోట్లు రూపాయలు, 9న 2.71కోట్లు రూపాయలు, 25న 2.72కోట్లు రూపాయలు ఇలా 3కోట్లకంటే తక్కువ చేకూరింది. సరాసరి 30రోజులకు సంబంధించి 101.63కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.17లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 27న 86,241మందికి భక్తులకు వెంకన్నదర్శనం చేయించారు. 29న 77,673 మందికి, 30న 72,310మందికి, 20న 77,366మంది, 26వతేదీ 81,212మంది, 13న 82,139మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమందివరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేయించారు.

## రుణమాఫీ అయిన వారు కాంగ్రెస్‌కు, కానివారు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలి: హరీష్‌రావు

**చిన్నకోడూరు/సిద్దిపేట రూరల్, మే 1, ప్రభాతవార్త :** రూ. 2 లక్షల రుణ మాఫీ అయిన వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలి..రుణ మాఫీ కానీ వారు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. చిన్నకోడూరు, నంగునూర్ మండల కేంద్రాలలో బుధవారం ఏర్పాటు చేసిన రోడ్ షోలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ బస్సు యాత్రతో బిజెపి, కాంగ్రెస్ వారు గజ గజ వణుకుతున్నారు. అయితే తిట్లు లేదా దేవుని మీద ఒట్లు తప్ప సిఎం రేవంత్‌రెడ్డి ఏమి మాట్లడం లేదన్నారు. ప్రధాని మోడీ మతవిద్వేషలు రెచ్చగొడితే తప్పు లేదు సిఎం రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా వ్యాఖ్యాలు చేస్తున్న ఈసీ పట్టించుకోవడం లేదు కెసిఆర్ ప్రజా సమస్యలపై మాట్లాడితే ఈసీ 48 గంటలు ప్రచారంపై నిషేధం విధించడం సరికాదన్నారు. రెండు రోజులు ప్రచారం అపొచ్చు కానీ తెలంగాణ ప్రజల గుండెల నుంచి కెసిఆర్‌ను తీసివేయలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే మొండి చెయ్యి చూపుతున్నారని తెలిపారు. అసరా పెన్షన్ కింద రూ. 4 వేలు ఇస్తానని, కళ్యాణ లక్ష్మీ కింద లక్ష 16 వేలతో పాటు తులం బంగారం ఇస్తానని మోసం చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడితేనే హామీలు అమలువు తాయన్నారు. బిజెపి నాయకులు మాటలు సైతం నమ్మోద్దొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్రం, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి అభ్యర్థిపై ఈసికి ఫిర్యాదు చేస్తాం**

బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిపై బిజెపి ఫేక్ వీడియోల ప్రచారంపై బిజెపి అభ్యర్థి రఘునందన్‌పై ఈసికి ఫిర్యాదు చేయడంతో పాటు పోలీసు స్టేషన్‌లో కేసు పెడుతామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన మార్నింగ్ వాక్‌లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో క్రిశాంక్, నాగేందర్

**హైదరాబాద్ (తార్నాక), మే 1 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ మెస్‌ల మూసివేతపై దుష్ప్రచారం చేసిన కేసులో బీఆర్ఎస్ నేత క్రిశాంక్,ఒయూ విద్యార్థి నాగేందర్‌ను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వెళ్లుతుండగా పంతంగి టోల్‌గేట్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒ.యూలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల సందర్భంగా వసతి గృహాలు,మెస్‌ల మూసి వేతపై ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఉత్తర్వులు జారిచేస్తుంటారు.ఈ ఏడాది కూడా అధికారులు సర్క్యూలర్ జారీచేయగా వాటిపై సామాజికసోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి విశ్వవిద్యాలయం ప్రతిష్టను భంగం



పంతంగి టోల్ గేట్ వద్ద పోలీసుల అదుపులో క్రిశాంక్

కలిగించినట్లు ఓ.యూ అధికారులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు క్రిశాంక్, నాగేందర్‌ను అదుపులోకి తీసుకొని ఓ.యూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## జగన్‌ను చంపేందుకు కుట్ర జరుగుతోంది, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తా- పోసాని కృష్ణమురళి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రెడ్డికి ప్రాణహాని ఉందని ఏపీ చలనచిత్ర,టీవీ.నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి ఆరోపించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన వీడియో విడుదల చేసారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌ను నిన్ను చంపితే దిక్కెవ్వరు అని బహిరంగంగా వ్యాఖ్యలు చేసినా పట్టించుకునేవాడే లేరని ఆవేదన వ్యక్తం చేసారు.ఈసీగాని, రాష్ట్రపోలీసు యంత్రాంగాలు గాని ఈ విషయంపై స్పందించలేదన్నారు. అందుకే సీఎం వైఎస్ జగన్‌కు ప్రాణహానీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) చంద్రచూడ్‌కు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కి ఒక రోజు రండి తిరిగి చూడండి. వైఎస్ జగన్ ను కాపాడండి అని లేఖలో సీజేఐను కోరనున్నట్టు పోసాని వెల్లడించారు .వైఎస్ జగన్‌ను కాపాడండి అని సీజేఐకి రాసే లేఖలో విజ్ఞప్తి చేస్తా అన్నారు. ఇక, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని ఏదైనా చేస్తా అన్నట్టుగా చంద్రబాబు ఉన్నారని మండిపడ్డారు. భారత్ దేశంలో నెంబర్ వన్ డాన్ చంద్రబాబు అన్నారు.ఆయన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మాలని విజ్ఞప్తి చేశారు ప్రతి యుగానికి ఒక రాక్షసుడు ఉంటాడు. ఈ యుగంలో చంద్రబాబు రాక్షసుడు అంటూ ధ్వజమెత్తారు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే. ఆ పార్టీలో చేరితే ఎవరు ఏం చేసినా నడుస్తుందా అన్నారు.వారితో కలిస్తే చంద్రబాబు చేసిన అవినీతి కూడా కనిపించదా అని పోసాని కృష్ణమురళి అన్నారు. ఫేక్ వీడియోపై వెంటనే స్పందించి వెంటవెంటనే కేసులు పెడుతున్నారు. మరి బహిరంగంగా సీఎం వైఎస్ జగన్‌పై చంద్రబాబు నాయుడు చంపుతానంటూ చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడంలేదు. చంద్రబాబు కామెంట్లను రాష్ట్రపతి, ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా..ఇతర నేతలు ఎవరూ వినలేదా.. ఈ ఘటనపై అసలు చర్యలు తీసుకోరా..అని ఆగ్రహం వ్యక్తం చేశారు పోసాని కృష్ణమురళి.

## తెలంగాణలో దంచి కొడుతున్న ఎండ

### జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భనుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ప్రజలు ఉక్కపోత, వడగాలులతో అల్లాడిపోతున్నారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో వైద్య నిపుణులు బుధవారం ప్రజలకు పలు సూచనలు చేశారు, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలకు దూరంగా ఉండాలని సూచించింది. అవి ఎక్కువ శరీర ద్రవాలను కోల్పోవడానికి లేదా కడుపులో తిమ్మిరికి కారణం కావొచ్చని తెలిపింది. ఈ ఎండల కారణంగా శిశువులు, చిన్న పిల్లలు, బయటి ప్రాంతాలలో పనిచేసే వ్యక్తులు, గర్భిణులు, మానసిక వ్యాధులు ఉన్న వారు, శారీరకంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్త పోటు ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. లేని పరిస్థితుల్లో తీవ్రమైన ఒత్తిడి, వేడి సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని తెలిపింది. అపస్మారక స్థితి, గందరగోళం, ఆందోళన, చిరాకు, మూర్ఛ, కోమా, చర్మం వేడెక్కడం లేదా పొడిబారడం, శరీర ఉష్ణోగ్రత 104 ఫారన్ హీట్, దడ పుట్టించే తలనొప్పి, కండరాల బలహీనత, వికారం, వాంతులు, హార్ట్ బీట్ పెరగడం, పల్స్ పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్య చికిత్సలు తీసుకోవాలని వెల్లడించింది.

## లోకేష్‌ను సిఎం చేయాలనే చంద్రబాబు తాపత్రయం

### - వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి

**కుప్పం, మే 1 ప్రభాతవార్త** తన తనయుడు నారా లోకేష్‌ను సిఎం చేయాలనే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తాపత్రయపడుతున్నారని గతంలో వీరిద్దరూ రాష్ట్రాన్ని లూటీ చేశారని ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ పార్వతి విమర్శలు చేశారు. బుధవారం కుప్పంలో జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, కుప్పం అభ్యర్థి భరత్‌తో కలసి ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, సుజనాచౌదరి, సిఎం రమేష్, పురంధేశ్వరిలు చంద్రబాబు కోవర్టులు అని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు అధికార దాహంతో తనమామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబుకు జీ హుజూర్ అనే పవన్ కళ్యాణ్ లీడర్, హీరో కాదని సిఎం జగన్ రియల్ హీరో అని ఆమె ప్రశంసల్లో ముంచెత్తారు. విజనరీ అంటే సిఎం జగన్ దేనన్నారు. 25 కేసులున్న చంద్రబాబు న్యాయ వ్యవ స్థల్ని సైతం పక్కదారి పట్టించారని ఆరోపించారు.

## తెలంగాణలో 96 శాతం మంది మాంసాహారులే

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** తెలంగాణలో మాంసాహార వినియోగం పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో 96 శాతం మంది మాంసాహారులు ఉన్నారు. జాతీయ సగటు కంటే 20 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. తెలంగాణలో గత ఏడాది కంటే ప్రస్తుత ఏడాది 5 శాతం మాంసాహార వినియోగం పెరిగింది. పురుషులతో పోల్చితే మాంసం తినే మహిళల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. వారానికి ఒకసారి కూడా తినని మహిళలు 39 శాతం మేర ఉన్నట్లు తేలింది. అదే పురుషులైతే వారానికి ఒక సారైనా తినేవారు 49 శాతం మంది ఉన్నారు. కాగా దేశ వ్యాప్తంగా ప్రతీ వంద మందిలో 70 శాతం మంది మాంసాహారంపై మొగ్గు చూపారు. దేశంలోనే లక్షద్వీప్‌లో 100 శాతం మంది మాంసాహారులు కాగా, తర్వాత స్థానంలో కేరళ 98 శాతం, పుదుచ్చేరి 97 శాతం, తమిళనాడు 96.4 శాతం, తెలంగాణ 96 శాతం, ఆంధ్రప్రదేశ్ 96 శాతం మంది మాంసాహారులు ఉండగా, అత్యల్పంగా రాజస్థాన్‌లో 32.4 శాతం మంది ఉన్నారు. స్టాటిక్స్ ఆఫ్ ఇండియా మాంసాహార వినియోగంపై తాజా నివేదికలో వెల్లడించింది.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనం, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులపై తమ సూచనలు,సలహాలు తెలిపేందుకు 3వతేదీ శుక్రవారం (రేపు) "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు తమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## భవిష్యత్ తరాలకు 'నాలెడ్జ్ బ్యాంక్'గా

# వేదసమ్మేళనం సదస్సు

### వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉంది :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ వైదిక ధర్మంలో దాగివున్న విజ్ఞాన బీజాలను అన్వేషించడమే లక్ష్యంగా నాలుగురోజులు జరిగే వేదసమ్మేళనం సదస్సు భవిష్యత్ తరాలకు "నాలెడ్జ్‌బ్యాంక్"గా ఉపయోగపడుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. ఆధునిక శాస్త్రాలను వేదశాస్త్రాలను కలపడం ద్వారా పరిమితులకు మించి, వినూత్న ఆవిష్కరణలను తీసుకురావడానికి ఈ సమ్మేళనం ఒక వేదికగా పనిచేయాలని ఆకాంక్షించారు. మానవజాతి శ్రేయస్సుకోసం వేద,ఆధునిక శాస్త్రాలను అధ్యయనం చేయాలన్నారు.వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వేదాలు, ఆధునిక శాస్త్రాలను మిళితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీవేంకటేశ్వర వేదవిశ్వ విద్యాలయం, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ, భారతీయ విజ్ఞాన వ్యవస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో నాలుగురోజుల విజ్ఞాన సమ్మేళనం బుధవారం ప్రారంభమైంది. ఈ సమ్మేళనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రోక్తమైన,ధార్మిక విధానాలు రెండింటిని మేళవించి పదిరోజులుపాటు దాదాపు 8లక్షలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనాన్ని కల్పించినట్లు ఆయన చెప్పారు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం స్థాపనలో వైదిక ధర్మ పరిరక్షణ, ప్రచారంతోబాటు భవిష్యత్ తరాలకు



మానవాళికి ఉపయోగపడే నూతన ,సుస్థిర పద్ధతులను స్థాపించడం కోసం వేద, ఆధునిక శాస్త్రాలు రెండింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే టిటిడి ప్రధాన లక్ష్యమని ఇఒ అన్నారు.

ప్రపంచ వేదవిజ్ఞానకేంద్రంగా శ్రీవేంక టేశ్వర వేదవిశ్వవిద్యాలయం తయారవుతుం దన్నారు. న్యూఢిల్లీలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య శ్రీనివాస వరఖేడి ,ప్రఖ్యాత సంస్కృత పండితులు చంద్రశేఖర సరస్వతి, విశ్వమహా విద్యాలయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుటుంబశాస్త్రి, తిరుపతి ఐఐటి డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ, న్యూఢిల్లీకి చెందిన ఐకెఎస్ డివిజన్ జాతీయ కో ఆర్డినేటర్ ఆచార్య జిఎస్ ఎన్ మూర్తి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, డీన్‌లు పాల్గొన్నారు.

## 18,19తేదీల్లో మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు

**తిరుపతి,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగ సముద్రం మండలం మొగలి చెర్లలో కొలువైన దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవాలు రెండురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ఆరాధన మహో త్సవాల్లో మేనలె 18వతేదీ శనివారం సాయంత్రం కలశ ఉత్సవం,రాత్రికి అభిషేకాలు, 19వతేదీ ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఉంటుందన్నారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699నంబర్‌కు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.



వార్త

ఒక దేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ, పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

అందరూ శాఖాహారులే కానీ గంపకింద కోడి మాయమైనట్టు ఉంది రైతుల పరిస్థితి. వీరూ వారు అని తేడా లేకుండానే అందరు నాయకులు, రాజకీయ పార్టీలు అంతా రైతుల సంక్షేమం గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారైతే మరొక అడుగు ముందుకు వేసి తమది రైతుల ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమమే తమధ్యేయమని కొందరు చెప్పుకుంటే మరికొందరు రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని వాగ్దానాలు కురిపించేవారే. ఇప్పుడేకాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇదేమాట చెబుతున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబాల్లో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం అలామాట్లాడి శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్నికల ప్రణాళికల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకిక స్వర్గమే ననిపిస్తున్నది. కానీ అధికారంలోకి రాగానే మరచిపోవడమో, మాటమార్చడమో ఆనవాయితీ అయింది. ఎన్నికల ముందు ఈ నాయకులు చెప్పున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలుసు. అంతేకాదు తాము వేదికలు ఎక్కి ఇస్తున్న హామీలు అధికారంలోకి వస్తే పూర్తిగా అమలు చేయలేమని నాయకులకు సైతం తెలుసు. ఎన్నికల్లో పరాజయం పాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతులకు ఎంతో చేసి ఉండే వారమని చెప్పుకునేందుకు ఇవి పనికి వస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు అదే తరహాలో ఉన్నాయి. మిగిలిన వాటి విషయం ఎలా ఉన్నా తెలంగాణలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించదని వారికి తెలియందికాదు. ఇప్పటికే అప్పుల ఊబిలో రాష్ట్రం కూరుకుపోయి జీత భత్యాలు ఇవ్వడానికి వెతుక్కోవలసిన పరిస్థితి. ఏది ఏమైనా ఆగస్టు పదిహేను నాటికి రుణమాఫీ కార్యక్రమం చేస్తామని ముఖ్యమంత్రి సభాముఖంగా ప్రకటిస్తున్నారు. కానీ రైతుల్లో నమ్మకం కలగకపోవడంతో స్థానిక దేవుళ్లపై ప్రమాణం చేసి సభా వేదిక నుంచి స్పష్టం చేస్తున్నారు. దీనిపై ప్రతిపక్షాలు, పాలకపక్షాల మధ్య వాదోపవాదాలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు జరుగుతున్నాయి. రైతులు మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇప్పుడే కాదు గతంలో తమను ఎవరు ఎంతకాలం మోసం చేసినా రైతులు తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పరు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లుగా భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాగా నష్టం కలిగించినవారిపై ఆగ్రహంతెంచుకుంటుంది. అలాంటివారిపై ప్రతీకార చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితి ఏర్పడితే మళ్లీ ఈ రోదనే శరణ్యం. దేశవ్యాప్తంగానే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కోవడానికి కొంతమేరకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే తుఫాన్‌లు, కరవులు, అకాలవర్షాల నష్టాలను కొంతవరకు మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్నమోసాలను భరించలేకపోతున్నారు. అలాని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తనాల నుండి రైతుల కష్టాలు ఆరంభమవుతున్నాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక లేక తమను మోసం చేసిన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని రైతులపై ఎన్నో కేసులు పెట్టారు. ఇటు పోలీసులు, దళారుల భయంతో నిస్సహాయక స్థితిలో మౌనవేదన గురవుతున్నారు. రబీ సీజన్ పూర్తయింది. రేపు మే 25 నుంచి రోహిణికార్తెతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నది. ఇప్పడికే రైతులు సాగు సమాయత్తమవుతున్నారు. ఇప్పుడు వారికి కావలసింది నాణ్యమైన విత్తనాలు. ప్రతియేడాది ఈ నాణ్యమైన విత్తనాల సరఫరాలో పాలకులు విఫలమవుతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీడి చట్టం ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు ఎన్ని మాటలు చెప్పున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈసారి కూడాతెలుగు రాష్ట్రాల్లో ఈ నకిలీ, నాసిరకం విత్తన వ్యాపారులు పెద్ద ఎత్తున వీటిని సరఫరా చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాసిరకం విత్తనాలను నిల్వ చేసినట్లు చెప్పున్నారు. ప్రతి యేడాది భారీ ఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. కొందరిని జైళ్లకు కూడా పంపుతున్నారు. కానీ ఈ నకిలీ, నాసిరకం వ్యాపారం ఆగడంలేదు. ఇక సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇంకొక పక్క యేడాది పొడువునా కుటుంబానికి అయ్యే ఖర్చులను వ్యవసాయం మీదనే రాబట్టుకోవాలి. పిల్లల చదువులు, మందులు, పండుగలు తదితర ఖర్చులన్నీ వ్యవసాయం మీదనే ఆధారపడాల్సిందే. ఫలితంగా అధికశాతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. క్రమంగా వ్యవసాయానికి దూరమయ్యేవారి సంఖ్య పెరిగిపోతున్నది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కాదు.



ఆండర్సన్

## ప్రజావాక్కు



### ఎన్నికల గుర్తు అయోమయానికి గురి

జరగబోయే శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడం మూలంగా అమాయక ఓటర్లు అయోమయానికి గురయ్యే ప్రమాదముంది. 175 లో కేవలం 21 స్థానాల్లో మాత్రమే ఎన్నికల సంఘం ఆమోదం పొందిన జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తుపై పోటీ చేయడం విదితమే. తెలుగుదేశం, బిజెపితో కలిసి జనసేన కూటమిగా బరిలో నిలిచింది. మిగిలిన స్థానాల్లో అక్కడక్కడ గ్లాసు గుర్తు కేటాయించడం ఆయా ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులకు పడవలసిన ఓటు గ్లాసుకు పడడం మూలంగా భారీ నష్టం జరిగే ప్రమాదముంది. గతంలోఇటువంటి పోకడలు మూలంగా విజయం సాధించవలసిన అభ్యర్థులు కొన్ని ఓట్ల తేడాతో అపజయం ఎరుగని విజేతలకూ తలరాతలు మార్చిన సంఘటనలు కోకొల్లలు. జరగబోవు ప్రమాదాన్ని ఎన్నికలసంఘం పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ ఈవిఎమ్‌లలో జనసేన పోటీచేయని నియోజకవర్గాల్లో గ్లాసు గుర్తు తొలగించి ఓటర్ల అయోమయానికి తెరదించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### పెరుగుతున్న అసమానతలు

దేశంలో పేదరికం కంటే బలమైన ప్రమాదకరమైన సమస్య అసమానతల రూపంలో పొంచి ఉన్నది. దేశంలో ఒక శాతం జనాభా దగ్గర 40శాతం సంపద ఉన్నదన్న కఠోర వాస్తవం వెలుగుచూస్తుంది. అంతమాత్రమే కాదు దేశంలో ఒకశాతం జనాభా చేతిలో 22శాతం ఆదాయం పోగుపడడం విచారం కలిగించే అంశమేమరి. ప్రభుత్వం చెపుతున్న సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం ఏమి అయినట్టు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారతదేశం ఆర్థికవృద్ధి కుంటుపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

### సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

చాలాచోట్ల రహదారులు దెబ్బతినడంతో వాహనాలు నడపడం కష్టతరమవుతోంది. అధికారులు మెయిన్ రోడ్లపైన చూపే శ్రద్ధ, కాలనీలు, బస్తీలపైన పెట్టకపోవడంతో రహదారులన్నీ అస్తవ్యస్తంగా తయారైనాయి. ఇటువంటి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో వాహనదారులు ఆలోచించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

### రాజకీయాల్లో సినిమా హీరోలు

సినిమాల్లో నటించి కోట్లకు కోట్లు సంపాదిస్తారు. స్థిర, చరాస్తులు సమకూర్చుకుంటారు. సినిమాలు బోర్ కొట్టడం, సంపాదించినది చాలానుకోవడం వంటి కారణాలతో రాజకీయాల్లోకి వస్తున్నారు. తమకు అధికారదాహం, పదవీ వ్యామోహం వంటివి లేవనిపార్టీలు పెట్టేముందు హీరోలుచెబుతుంటారు. అయితే వారికి ఉన్నవే అవి ఇంకా చెప్పాలంటే రాజకీయ నాయకుల కన్న వీరికి అధికార దాహం, పదవీ వ్యామోహం ఎక్కువగా ఉంటాయి. వీరి కన్ను ముఖ్యమంత్రి పదవి మీదే ఉంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### చిట్‌ఫండ్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్ ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని, ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిటీదారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అదనపు రైళ్లను నడపాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ప్రతిరోజు కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకువస్తోంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలు చాలా తక్కువగా ఉంటున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి వీటిసంఖ్యను కేంద్రప్రభుత్వం పెంచడంలేదు. అందువల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అమృత్ భారత్, వందే భారత్, నమో భారత్ రైళ్లు ఈ దశాబ్దం చివరి నాటికి ఆధునిక రైల్వే వ్యవస్థకు సింబల్‌గా మారుతుందని ప్రధాని చెప్పారు. ప్రయాణికుల రద్దీదృష్ట్యా ఇప్పుడున్నటువంటి రైళ్లను కూడా ఆధునీకరించి, అదనపు రైళ్లను నడపాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# దక్షిణాదిపై ఎవరిది పైచేయి?

**ఈ లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలు ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. అలాగే ఈ రాష్ట్రాలలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికం తగ్గటమే కాదు దేశ జీడీపీలో ఈ రాష్ట్రాల వాటానే అధికం. కాబట్టి దక్షిణాది ఒక రాజకీయ కేంద్రంగా మారిన తరుణంలో దక్షిణాదిలో బలపడాలని కాంగ్రెస్ బిజెపిలు ఆశిస్తున్నాయి. కాబట్టి జాతీయ పార్టీల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయి అనేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.**



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో దక్షిణాదిలో ఉన్న కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి లాంటి ఆరు రాష్ట్రాలలో ఉన్న 130 లోక్‌సభ స్థానాలలో తమ బలాన్ని పెంచుకోవాలని జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మరొకవైపు బలమైన ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలలో రాజకీయం భిన్నంగా కనిపిస్తుంది. కేరళ, కర్ణాటక, తెలంగాణ జాతీయ పార్టీలు అధికారంలో ఉంటేతమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో మాత్రం ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాల నుండి జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీలే అత్యధిక లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాదిలో తమ బలాన్ని నిలుపుకోవడానికి ప్రాంతీయ పార్టీలు పూర్వవైభవాన్ని సాధించడానికి కాంగ్రెస్, బలం పెంచుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఎవరు పై చేయి సాధిస్తారనే చర్చ రాజకీయవర్గాలలో విస్తృతంగా జరుగుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైన పార్టీగా ఎదిగిన బిజెపి దక్షిణాది రాజకీయం కొరకుడు పడటం లేదనే చెప్పాలి. ఉత్తరాదిలో, పశ్చిమ రాష్ట్రాలలో, ఈశాన్య రాష్ట్రాలలో విస్తరించినంత వేగంగా బిజెపి దక్షిణాదిలో విస్తరించ లేకపోతుంది. 400 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే లక్ష్యాన్ని బిజెపి చేరుకోవాలంటే బిజెపి దక్షిణాదిలో తన బలాన్నిపెంచుకోవాలి. దక్షిణాదిలో పాండిచ్చేరితో సహా ఆరు రాష్ట్రాలలో ఉన్న130లోక్‌సభ స్థానాలలో 2019 లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలు మాత్రమే బిజెపి గెలువగలిగింది. ఈ 29 లోక్‌సభ స్థానాలలో కూడా ఒక్క కర్ణాటక నుండే 25 లోక్‌సభ స్థానాలలో గెలిస్తే తెలంగాణ నుండి నాలుగు లోక్‌సభ స్థానాలలో మాత్రమే భారతీయ జనతాపార్టీ విజయం సాధించింది. మిగతా నాలుగు రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో బిజెపికి ప్రాతినిధ్యమే లేదు. తమిళనాడులో ఎన్డీయే కూటమి నుండి ఏఐడీఎంకె వైదొలిగినా టిఎంసి, పిఎంకె, ఎండిఎంకే, ఏఎంఎంకే, ఏడిఎంకె లాంటి స్థానిక పార్టీలతో పొత్తుపెట్టుకుని అన్నామలై నాయకత్వంలో ద్రవిడ పార్టీలకు దీటుగా బిజెపికూడా ఎదిగింది. కాబట్టి తమిళనాడులో బిజెపి కూటమి దక్షిణాదిలో పది లోక్‌సభ స్థానాలు వస్తాయని ఆ పార్టీ అంచనా వేస్తుంది. అలాగే కేరళలో కూడా బిజెపికి రెండు మూడు లోక్‌సభ స్థానాలలో గెలిచే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపి లోక్‌సభ ఎన్నికలలో గెలుపు సాధించడం కోసం టిడిపితో పొత్తు పెట్టుకుని ముందుకు వెళుతుంది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి లోక్‌సభ స్థానాలను గెలవగలిగితే బిజెపికి దక్షిణాదిపై పట్టుచిక్కినట్లే కానీ కర్ణాటక శాసనసభకు జరిగిన ఎన్నికలలో బిజెపి ఓడిపోవడం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతుంది. కాబట్టి కర్ణాటకలో బిజెపి తన పట్టు నిలబెట్టుకోవడానికి ఒక్క లింగ ఓట్ల కోసం జెడిఎస్‌తో పొత్తు, లింగాయత్ ఓట్లకోసం బివై విజయేంద్రను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి కర్ణాటకలో తన పట్టు నిలబెట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. కానీ



కేరళలో తమిళనాడులో బిజెపి తన బలాన్ని పెంచుకోవటం అంత ఆషామాషి విషయం కాదు. కర్ణాటకలో తన బలాన్ని నిలబెట్టుకోవడానికి జేడిఎస్‌తో ఆంధ్రప్రదేశ్ లోక్‌సభస్థానాలు గెలవడానికి టిడిపితో బిజెపి పొత్తుపెట్టుకుంది అలాగే తమిళనాడులో దరిదాపు ఏడు చిన్నపార్టీలతో పొత్తుపెట్టుకుని దక్షిణాదిలో తన బలాన్ని పెంచుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది. ఒకనాడు దక్షిణాది రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా బలమైన రాజకీయ కేంద్రాలుగా ఉండేవి. కానీ దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీ ఆవిర్భావం తర్వాత బిజెపి బలం పెంచుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని కోల్పోయిందనే చెప్పాలి. 2004, 2009లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దక్షిణాది రాష్ట్రాల బలమే కారణం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి గెలిచిన లోక్‌సభ స్థానాలే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చాయి అనే విషయాన్ని గమనించాలి. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బలహీనపడిందని చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కేవలం28లోక్‌సభ స్థానాలకు మాత్రమే విజయం సాధించింది. వీటిలో ఒక్క కేరళ నుండే 15 స్థానాలను కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. మరొక 8 స్థానాలలో తమిళనాడులో డిఎంకెతో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ గెలవగలిగింది. 25 లోక్‌సభ స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఒక్క లోక్‌సభ స్థానాన్నికూడా గెలవలేకపోయింది. అయితే కాంగ్రెస్‌పార్టీ కర్ణాటకలో తెలంగాణలో అధికారంలోకి రావడం వలన ఈసారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో తమబలాన్ని పెంచుకోగలమనికాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తుంది. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో గత లోక్‌సభ ఎన్నికలలో ఒకేఒక్క లోక్‌సభ స్థానాన్ని గెలిచింది. కానీఈ లోక్‌సభ ఎన్నికలలో మెజార్టీ లోక్‌సభ స్థానాలలో గెలిస్తే దక్షిణాదిలో కాంగ్రెస్ బలం ఖచ్చితంగా పెరుగుతుందనటంలో సందేహం లేదు. ఇక్కడ బిజెపికి కాంగ్రెస్‌కి స్పష్టమైన తేడా గమనించాలి. బిజెపి అధికారంలో ఉన్న గుజరాత్ లాంటి రాష్ట్రంలో 26లోక్‌సభ స్థానాలు ఉంటే అన్ని లోక్‌సభ స్థానాలలో విజయం సాధిస్తుంటే కాంగ్రెస్ పార్టీమాత్రం తాను అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఉన్న 28 లోక్‌సభ స్థానాలలో ఒకటి రెండు స్థానాలకు మాత్రమే పరిమితమైతే కాంగ్రెస్ పార్టీ బిజెపిపై ఎలా పైచేయిసాధిస్తుంది. కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిలో పూర్వవైభవం సాధించాలంటే తాను అధికారంలో ఉన్న కర్ణాటకలో, తెలంగాణలో మెజార్టీ లోక్‌సభ స్థానాలలో గెలవడంతోపాటు కేరళలో తన పట్టుని నిలుపుకోవాలి. దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి లాంటి మూడు రాష్ట్రాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, డీఎంకే, ఎన్ఆర్ కాంగ్రెస్ లాంటి ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. ఇటీవల వరకు ఒక దశాబ్దం పాటు తెలంగాణలో కూడా ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ అధికారంలో ఉంది. 2019లోక్ సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలలో దరిదాపు 70లోక్‌సభ స్థానాలలో ప్రాంతీయ పార్టీలు విజయం సాధించాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి లాంటి పార్టీలు కూడా గెలుపుకోసం ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నాయంటే దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల బలాన్ని అంచనా వేయవచ్చు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బలమైన ప్రాంతీయ పార్టీలు గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలు ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. అలాగే ఈ రాష్ట్రాలలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికం తగ్గటమే కాదు దేశ జీడీపీలో ఈ రాష్ట్రాల వాటానే అధికం. కాబట్టి దక్షిణాది ఒక రాజకీయ కేంద్రంగా మారిన తరుణంలో దక్షిణాదిలో బలపడాలని కాంగ్రెస్ బిజెపిలు ఆశిస్తున్నాయి. కాబట్టి జాతీయ పార్టీ ల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయి అనేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. •

# ద్వైపాక్షిక యుద్ధాలను ఆపలేని యుఎన్‌ఓ

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

ఎంతో శక్తివంతమైన ఏకైక రాజ్యం ఆయా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలను ఆపలేకపోతుందనే చెప్పాలి. 1945 రెండవ ప్రపంచ యుద్ధం ముగిశాక మరో అంతటి యుద్ధం జరగలేదు. దానితో ఆయుధాల ఉత్పత్తిదారులు, ఆయుధాల స్మగ్లర్స్ పలు దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడానికి తమ వద్ద ఉన్న ఆయుధాలను అమ్ముకొనుటకు ఎంతో ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. అగ్రరాజ్యహోదాను కోల్పోయిన సోవియెట్ రష్యా, తనతోనున్న కమ్యూనిస్టు గ్రూపు దేశాలను నియంత్రణలో ఉంచి కలిసికట్టుగా ఉంచుటకు రష్యా ప్రావిన్స్ వాటి మీద దాడులు చేసి అయినా అందరిన్న ఐక్యం చేయడానికి పెద్దన్న పాత్రను పోషించుతూ క్రిమియా మీద స్లోవేకియా మీద యుద్ధం గత శతాబ్దంలోను 2021లోను క్రిమియా వలె ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి నేటివరకు యుద్ధం రష్యా చేస్తుంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల ఆయుధ ఉత్పత్తిదారులు, ఆయుధాల ఎగుమతిదారులు, స్మగ్లర్లు కలిసి ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఫిబ్రవరి 2022 నుండి సరఫరా చేస్తున్నాయి. చివరకు అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, జర్మనీ, ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు అమ్ముకుంటున్నాయి. ఉక్రెయిన్‌ను ఐరోపా యూనియన్‌లో సభ్యత్వాన్ని పొందుటకు అమెరికా అనుమతితో పొందుటకు ప్రయత్నించింది. అది తెలుసుకొన్న సోవియెట్ రష్యా పెద్దన్న పాత్రను పోషించాలని ఎంచుతూ ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్‌లో సభ్యత్వాన్ని తీసుకోవద్దని రష్యా కోరింది. దానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ మాటను తోసి పుచ్చి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఇయులో సభ్యత్వం పొందుటకు నిర్ణయించాడు. దానితో రష్యా అధ్యక్షుడు



పుతిన్ ఆగ్రహించి ఉక్రెయిన్‌ని అదుపు చేయడానికి యుద్ధాన్ని ప్రకటించారు. ఉక్రెయిన్ ఎదురు తిరిగి రష్యాతో యుద్ధం మొదలు పెట్టింది. వారంరోజుల్లో ఉక్రెయిన్‌ను లొంగ తీసుకోవచ్చని రష్యా భావించింది. కాని ఉక్రెయిన్‌కు అమెరికా, ఇయు దేశాలు పూర్తి స్థాయిలో మద్దతును ఇవ్వడమే కాక కోట్ల డాలర్లతో ఖరీదైన ఆయుధాలు, యుద్ధ విమానాలను, మిస్సైళ్లను ఉక్రెయిన్‌కు సరఫరా చేశాయి. చేస్తున్నాయి. ఆధునిక టెక్నాలజీ కాలంలో ఆయుధాలను కలిగిన దేశాల మీద అమెరికా ప్రత్యక్ష యుద్ధాలలో చొరబడటం లేదు. అంతేగాక ప్రాంతీయంగా అమెరికా సమిష్టి దళాలను ఆయా ప్రాంతాల నుండి తొలగించుకొంది. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాలంలో జరిగింది. ఏకైక అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు బిడెన్ సంయమనం పాటించి ప్రత్యక్షయుద్ధానికి దిగకుండా మూడో ప్రపంచ యుద్ధం రాకుండా నియంత్రించుకొంటుంది. కాని అమెరికాఅటు రష్యా, ఇటు చైనాను తనకు పోటీకి ఎదగకుండా జాగ్రత్త పడుతుంది. మరో ద్వైపాక్షిక యుద్ధం అక్టోబరు 2023న హమాస్ ఉగ్రవాదులు సడెన్‌గా ఇజ్రాయెల్‌పై అటాక్ చేయడం 250 మందిని చంపివేయడం, 1650 మంది ఇజ్రా యేలీయులను బందీలుగా పట్టుకోవడంతో ఇజ్రాయెల్ ఉలిక్కిపడి మేల్కొని హమాస్ పాలస్తీనీయులపై యుద్ధం ప్రకటించింది. ఆనాటి నుండి నేటి వరకు ఇజ్రాయెల్, హమాస్‌పై యుద్ధం చేస్తూనే ఉంది. ఈ యుద్ధంపై ఐక్యరాజ్యసమితి, సెక్యూరిటీ కౌన్సిల్, రెడ్‌క్రాస్, డబ్ల్యుహెచ్‌ఓ, ఆహారసంస్థఎఫ్ఎఒలు యుద్ధ బాధితులకు సహాయపడుతూ సామాన్య పౌరులు, పిల్లలు, మహిళలను కాపాడుతూ యుద్ధాన్ని నిరోధించాలని కోరుతున్నాయి తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇక ఏకైక అగ్రరాజ్యం కూడా ఈ యుద్ధాలను ఆపలేకపోతున్నది. వీటిని వెంటనే ఆపాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి. •

# ప్రతిష్టను దిగజారుస్తున్న విద్వేష ప్రసంగాలు

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

దేశంలో మొదటి విడత పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి అనుకూలంగా ఆశించిన ఫలితాలను వచ్చే అవకాశం లేదని ఆయనకు ఉన్న ఇంటెలిజెన్స్ సమాచార వ్యవస్థ ద్వారా కబురందింది. దానితో ఆయన మానసిక సమతుల్యతను కోల్పోయారు. మోడీ తాను ఈ దేశ ప్రధానమంత్రిననే విషయాన్ని మరచి, తన వ్యక్తిగత స్థాయి, దేశగౌరవాన్ని మంటగలపి అదుపుతప్పి పచ్చిఅసత్యాలతో, అసంబద్ధంగా రాజస్థాన్ ఎన్నికల సభలో ప్రసంగించారు. అకారణంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేని మాటలు, మాజీప్రధాని మన్మోహన్ సింగ్ అనని మాటలను అన్నట్లుగా ఆయన ప్రసంగంలోని మాటలను అసందర్భంగా వక్రీకరించి అసహనంతో, ఆవేశంగా ప్రసంగించారు. క్షణాల్లో ప్రపంచ మీడియా మోడీని, ఆయన సంకుచిత మతత్వ విద్వేష రాజకీయాలను ఎండగడుతూ పలు వ్యాఖ్యానాలు, కథనాలతో దుమ్మెతిపోసింది. ఎప్పుడో 2006 నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ 'దేశ వనరుల మీద తొలి హక్కుదారులు ముస్లింలకేనని' చెప్పాడని ఆయన ఉపన్యాసాన్ని వక్రీకరించి ప్రస్తావించాడు. ఈ దేశంలో ముస్లింలు, 'వారు ఇతర దేశాల నుండి వలస వచ్చిన చొరబాటుదారులు అని ముద్రవేశారు. కాంగ్రెస్ అధికారానికివస్తే హిందూ మహిళల పుస్తెలతోసహా, హిందువుల ఆస్తులన్నీ స్వాధీనం చేసుకొని ముస్లింలకూ, అధిక సంతానం గల చొరబాటుదారులకే పంచుతుందని' తన ఎన్నికల ప్రణాళికలో రాసుకుందని కాంగ్రెస్‌ను ఆడిపోసుకున్నారు. హిందువులు కష్టపడి సంపాదించుకున్న సొమ్మును చొరబాటుదారులు అయిన ముస్లింలకు పంచుతారని, అలా ఇవ్వాలా? మీరు దానికి అంగీకరిస్తారా? అంటూ హిందువులు, ముస్లింల మధ్య మతచిచ్చు పెట్టే విధంగా ప్రధాని నరేంద్రమోడీ రాజస్థాన్ బన్స్‌వారా ఎన్నికల సభలో ఆరోపించారు. పైగా ప్రస్తుత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇదే విషయాన్ని ప్రస్తావించిందని మరో అబద్ధాన్ని మోడీ గట్టిగా వాదించారు. కానీ మన్మోహన్ సింగ్ లాంటి గౌరవప్రదమైన వ్యక్తి మాటలను వక్రీకరించి మోడీ అలా అబద్ధాలు మాట్లాడి ఉండాల్సింది కాదు అని బిజెపి, ఆర్ఎస్సెస్ అభిమానులే కొందరు బహిరంగంగా అంటున్నారు. అసలింతకు మోడీ అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది? లోగుట్టు పెరుమాళ్లకెరుక అన్న చందాన లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితి దిగజారిన స్థితి గురించి మోడీకి పీపుల్స్ పల్స్ రేట్ తెలియవచ్చింది. తన అంచనాలు గతి తప్పిన స్థితిలో అసత్యాల ప్రేలాపనలు వచ్చాయి. ప్రతిసారి ఎన్నికలలో ఏదో ఒక జిమ్మిక్కులతో ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడం ఆయనకున్న అలవాటే. ఈ ఎన్నికల్లో కూడా అలాంటి ట్రిక్‌నే ఎంచుకున్నాడు. అందుకే హిందూ, ముస్లిం మతస్తులను ఏదో నెపంమోపి చీలిస్తే తప్ప ఈసారి ఎన్నికలలో బయటపడలేమనే భయం పట్టుకుందేమో? అందుకే ఈ అబద్ధాల ప్రచారానికి ఒడిగట్టారు. మోడీ చెప్పిన అంశాల్లో నిజాలను వక్రీకరించే ప్రయత్నం కాస్తా బెడిసి కొట్టింది. మనదేశానికి స్వాతంత్య్రం వచ్చిన దగ్గర ఉండి కేంద్రంలోనూ, అధిక రాష్ట్రాలలోనూ పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీనే కదా? అప్పుడు ఏ మహిళల మెడలో బంగారం తీసుకొని, ఏ ముస్లిం స్త్రీలకు ఎన్నడు కాంగ్రెస్ ఇచ్చింది? చొరబాటుదారులు ఎవరు? ఎవరి సంపద గుంజుకొని ఎవరికి పంచింది? అధిక సంతానం కనేది కేవలం ముస్లింలేనా? వెనుకటి రోజుల్లో అధిక సంతానం వారూ వీరు అనే తేడా లేకుండా కనేవారు. సంతానం భగవంతుడు ఇచ్చేవరం. మనం కృత్రిమంగా సంతానం కనకుండా ఆపుకుంటే పాపం అనే భీతి ప్రజలకు ఉండేది. ఫ్యామిలీ ప్లానింగ్ పథకం అమలులోకి వచ్చేంత వరకు బర్త్ కంట్రోల్ ఉండేది కాదు. ఇద్దరులేక ముగ్గురు చాలు నినాదం ప్రభుత్వం ఇచ్చింది. ఆ తరువాత 'ఒక్కరూ లేక ఇద్దరు చాలు' నినాదంగా బలపడింది. ప్రభుత్వ ఉద్యోగుల పరిమితి కుటుంబాన్ని కలిగిఉంటే ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కుటుంబ నియంత్రణ చేయించుకున్నందుకు బహుమతులు, ఉద్యోగులు అయితే సెలవులు ఇచ్చేవారు. ఇవన్నీ మరచి మొదటి విడత పోలింగ్ చూసి బంబేలు పడిపోయి, రానున్న ఎన్నికల ఫలితాలు తనను అధికారానికి ఎక్కడదూరం చేస్తాయో అన్న ఫోబియాలో అర్థం, పర్థం లేకుండా ఒకదానిపై మరొకటి అసత్యాలను చెబుతూ రాజస్థాన్‌లో ఎన్నికల సభలో మాట్లాడిన ప్రతీమాట అసత్యమేనని ప్రపంచ మీడియా క్షణాల్లో వైరల్ చేసింది. గతంలో రాహుల్ గాంధీ విదేశాల్లో మోడీ విధానాల గురించి మాట్లాడి దేశ పరువు తీశారని విమర్శించిన బిజెపి ఇప్పుడు నరేంద్రమోడీ దేశంలో ఉండే చేసిన వ్యాఖ్యలు దేశపరువును ప్రశ్నార్థకం చేసినందున ఏం సమాధానం చెబుతుంది. ఫ్రాన్స్ 24 టీవీ, వెబ్‌సైట్ ఆశ్చర్యం కలిగించని అసహ్యకర ప్రసంగం అన్న శీర్షికతో వార్తను ప్రసారం చేసింది. ఆ ప్రసంగం తరువాత మోడీ మీద చర్య తీసుకోవాలని పదిహేడు వేలమంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు పంపిన వినతి పత్రాల మీద సంతకాలు చేసినట్లు పేర్కొన్నది. గత పది సంవత్సరాలుగా భారత్‌లో ఎన్నికలను పరిశీలిస్తున్న వారికి మోడీ ప్రసంగం ఆశ్చర్యం కలిగించలేదని, తన పార్టీ పునాదిని పెంచుకొనేందుకు ఎంతకైనా దిగజారి విద్వేష ప్రసంగాలు చేయడంలో జయప్రదమైనట్లు పేర్కొన్నది. తాజాగా చేసిన అసహ్యకర ప్రసంగం గత పదిసంవత్సరాలలో చేసిన ప్రచారానికి అనుగుణంగా ఉందని, ప్రపంచ వేదికల మీద చెప్పే మాటలకు పూర్తి విరుద్ధంగా స్వదేశంలో ప్రసంగాలు చేస్తున్నట్లు ఒక విశ్లేషకుడు చెప్పిన మాటలను ఉటంకించింది. మోడీ ప్రసంగాల గురించి అంతర్జాతీయ మీడియా ఇచ్చిన వార్తను ప్రపంచ పత్రికలన్నీ ప్రచురించాయి. టీవీలలో చెప్పారు. మనదేశంలోని ముస్లింలు, హిందువులందరి జన్యువులు ఒకటేనని ఆర్ఎస్ఎస్ నేతలు గతంలో సెలవిచ్చారు. వసుధైక కుటుంబమని చెబుతారు. కుట్రతో విభజించారని అఖండ భారత్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతారు. మరి నరేంద్రమోడీ ముస్లింలను చొరబాటుదారులని ఎలా వర్ణించారు? సాధారణ పరిస్థితుల్లో అక్రమంగా వచ్చిన వారిని అలావర్ణిస్తారు. అంతర్యుద్ధాలు, ఇతర విపత్తులు తలెత్తినప్పుడు వచ్చేవారిని చొరబాటుదారులు అంటారు. శ్రీలంకలో ఉగ్రవాదుల దాడులు, ప్రభుత్వ ప్రతిదాడులు సమయంలో అనేక మంది అక్కడి తమిళులు మనదేశానికి ఆశ్రితులుగా వచ్చారు. ఆ మాటకు వస్తే మన పూర్వీకులందరూ ఆఫ్రికా, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినవారే, రాజులు, రాజ్యాలు, సరిహద్దులు లేనప్పుడు జీవనపోరులో ఎక్కడో ఒకచోట స్థిరపడ్డారు. అంటే మోడీ భాష్యంప్రకారం అందరూ చొరబాటుదారులే కదా. ఈ విద్వేష ప్రసంగాలతో తన వ్యక్తిగత ఇమేజ్‌తోపాటు భారతదేశ ఇమేజిని కూడా దెబ్బతీయడం ఏమాత్రం మంచిదికాదు. •

# అమేథి, రాయ్‌బరేలిపై నేడో, రేపో నిర్ణయం



## పలు పేర్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మే 1:** రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని అమేథి, రాయ్‌బరేలి నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక మరో 24 గంటల్లో వెల్లడి అవుతుందని పార్టీ శ్రేణులు చెపుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిటీ ఇందుకుగాను అన్ని అధికారాలు ఉంటాయని, కమిటీ మరో 24 గంటల్లో పేర్లనుప్రకటిస్తుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. ఈనియోజక వర్గాల్లో పోటీకి ఎవ్వరూ భయపడటంలేదని, ఎవ్వరూ పారిపోవడం లేదని, ఎన్డీయే చేస్తున్న వ్యాఖ్యలు అసలు పరిగణనలోనికే తీసుకోవడం లేదని ఆయన అన్నారు. అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులనుప్రకటించినా ఈరెండింటికి మాత్రం అభ్యర్థులనుప్రకటించకపోవడంతో వీటిపై సస్పెన్స్ కొనసాగుతోంది. ముందురోజు కొందరు అభ్యర్థులనుప్రకటించినా ఈరెండు నియోజకవర్గాలకు మాత్రం కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించలేదు.

అమేథిలో అయితే కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యర్థులప్రకటనలో జాప్యంపట్ల నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు. అమేథి గాంధీ కుటుంబాన్ని కోరుతోందంటూ నినాదాలుచేసారు. పార్టీ ఆఫీసు ముందు బైఠాయించి కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. అమేథిలో గత ఎన్నికల్లో ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర మంత్రి స్మృతి ఇరాని చేతిలో ఓటమి చవిచూడటం, అక్కడితో ఆగకుండా కేరళలోని వాయనాడులో కూడా పోటీచేసి ఎంపిగా గెలవడం జరిగింది. అమేథి గాంధీ కుటుంబానికి పెట్టనికోటగా నిలిచింది. అలాంటి నియోజకవర్గంలో గాంధీ కుటుంబసభ్యుడు ఓటమి చవిచూడటంతో రాహుల్‌కు తీవ్ర అసంతృప్తి కలిగిన మాట వాస్తవమే. అయితే ఈసారి కూడా అమేథితోపాటు వాయనాడులో కూడా పోటీచేస్తారని చెపుతున్నారు. ఇక రాయ్‌బరేలి నియోజకవర్గంనుంచి ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు, యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీ 2004నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈనియోజకవర్గంనుంచి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పోటీచేస్తారని, లేనిపక్షంలో ఆమె భర్త రాబర్ట్ వాద్రా కూడా పోటీచేయవచ్చున్న అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రియాంక పోటీపై సిఇసి నిర్ణయం తీసుకుంటుందని కాంగ్రెస్ నేత రాజీవ్‌శుక్లా తెలిపారు. గాంధీ కుటుంబం ఇక్కడ ఎంతోప్రాధాన్యత కలిగిన కుటుంబం అని లక్షలాదిమంది వారి బహిరంగసభలకు వస్తుంటారని, సిఇసికే ఎంపిక నిర్ణయాన్ని వదిలిపెట్టినట్లు చెప్పారు. ఈ రెండుస్థానాలకు ఎన్నికలు 2 నెల 20వ తేదీ జరుగుతాయి.

# 'పోల్' పదనిసలు



బుధవారం బిజెపిలో చేరిన నటి రూపా గంగూలి

## బిజెపిలో చేరిన నటి రూపా గంగూలీ

**న్యూఢిల్లీ,మే 1:**లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఓవైపు బిజెపి దూసుకుపోతోంటే మరోవైపు పలువురు నేతలు ఆపార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. తాజాగా ప్రముఖ బుల్లితెరనటి నటి రూపాలీ గంగూలీ బిజెపిలో చేరారు. 'సారాభాయ్ వర్సెస్ సారాభాయ్'అనుపమ సీరియల్స్ ద్వారా ఆమె బాగా పాప్యులర్ అయ్యారు. బుధవారం బిజెపి పార్టీ కార్యాలయంలో వినోద్ తావ్డే, అనిల్ బలూని సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. అనంతరం రూపాలి గంగూలీ మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ పనితీరును, ఆయన నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిజెపిలో చేరానని ఆయన అడుగుజాడల్లో నడవాలనుకుంటున్నాని .. ప్రజా సేవ చేసేందుకు తనకు ఏ పని అప్పగించినా చేస్తానని తెలిపారు. అమిత్‌షా మార్గనిర్దేశంలో అందరూ గర్వపడేలా పని చేస్తానని చెప్పారు. బిజెపి హయంలో ఒక యజ్ఞంలా జరుగుతున్న అభివృద్ధి చేసినప్పుడు అందులో నేను కూడా భాగం కావాలని భావించాను. నేను చేసిన మంచికి. మీ దీవెనలు, మద్దతు నాకు కావాలి అన్నారు.

వినోద్ తావ్డే మాట్లాడుతూ .. సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు, ఆలం 'ఓట్‌జీహాద్' వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఫరూఖాబాద్ ఎంపీ స్థానం నుంచి ఇండియా కూటమి తరఫున మరియా పోటీ చేస్తున్నారు. బిజెపిని మైనార్టీ కమ్యూనిటీ అధికారం నుంచి దించడం అవసరమని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై తావ్డే స్పందిస్తూ ఓట్‌జీహాద్‌ను ప్రారంభించాయని మండిపడ్డారు.



## పాకిస్థాన్‌లో 5లక్షల సిమ్‌కార్డులు బ్లాక్!

**ఇస్లామాబాద్, మే 1:** పాకిస్థాన్‌లో 5లక్షల సిమ్‌కార్డులు బ్లాక్ చేయాలని అధికారులు నిర్ణయించారు. మరి ఈ నిర్ణయం వెనుక కారణం.. ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న పాక్ పన్ను ఆదాయం పెంచుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను ఎగవేత దారులపై కఠిన చర్యలకు ఉపక్రమించింది. గతేడాది రిటర్నులు ఫైల్ చేయని 5లక్షలమంది ఇమొబైల్ ఫోన్ సిమ్‌కార్డులను బ్లాక్ చేయాలని టెలికాం సంస్థలను ఆదేశించింది. పన్ను చెల్లింపుల పరిధి పెంచడంపై పాక్ ఫెడరల్ బోర్డు ఆఫ్ రెవెన్యూ దృష్టిపెట్టింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 24 లక్షల మంది పన్ను చెల్లించడం లేదని గుర్తించి వారికి నోటీసులు జారీ చేసింది. వీరు గత మూడేళ్లలో కనీసం ఒక సంవత్సరానికైనా తమ ఆదాయాన్ని ప్రకటించాలని స్పష్టం చేసింది. అయితే ఈనోటీసులువచ్చినా 5,06,671 మంది రిటర్నులను దాఖలు చేయలేదు. దీతో వారి సిమ్ కార్డులను తక్షణమే బ్లాక్ చేయాలని పాకిస్థాన్ టెలికమ్యూనికషన్ అథారిటీ సహా అన్ని టెలికాం ప్రొవైడర్లను ఎఫ్‌బీఆర్ ఆదేశించింది. దీనిపై మే 15లోగా నివేదిక ఇవ్వాలని సూచించింది. ఈ వ్యక్తులు రిటర్నులుదాఖలు చేసిన తర్వాత ఆటోమెటిక్‌గా సిమ్‌కార్డులు పునరుద్ధరిస్తామని వెల్లడించింది.

## కాంగ్రెస్ నుంచి మరో ఇద్దరు కీలక నేతలు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు కలవరపెడుతున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన ఇద్దరు పరిశీలకులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఢిల్లీలోని రెండు లోక్‌సభ స్థానాలకు పరిశీలకులుగా ఉన్న నీరజ్ బసోయా, నసీబ్‌సింగ్ ఇద్దరూ కాంగ్రెస్ జాయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు వేర్వేరుగా రాజీనామా లేఖలు పంపారు. పశ్చిమ ఢిల్లీ పార్లమెంటరీ స్థానానికి పరిశీలకుడిగా ఉన్న నీరజ్ బసోయా మాట్లాడుతూ ఢిల్లీలో ఢిల్లీలో ఆప్‌తో మే 1న కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం నాకునచ్చలేదు. ఈ చర్య కాంగ్రెస్ కార్యకర్తలకు చెడ్డపేరు తీసుకువస్తోంది. ఆత్మ గౌరవం ఉన్న పార్టీ నాయకుడిగా నేను ఇకపై పార్టీతో కలిసి ఉండలేను. నేను కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించాను. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. గత 30 ఏళ్లలో నాలాంటి సామాన్యుడికి అన్ని అవకాశాలు కల్పించినందుకు ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి ధన్యవాదాలు అని అన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్‌గా దేవేంద్ర యాదవ్ నియామకాన్ని వాయువ్య ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ పరిశీలకుడు నసీబ్‌సింగ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 'దేవేంద్ర యాదవ్ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అజెండాను అమలు చేస్తున్నాడు. అలాంటి వ్యక్తికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వటం నచ్చలేదు. అందుకే పార్టీ నుంచి బయటకి వస్తున్నా' అని నసీబ్ తన లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీలో మే 25న లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ విభాగం తాత్కాలిక అధ్యక్షుడిగా దేవేంద్ర యాదవ్‌ను ఏప్రిల్ 30న ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఆయన నియామకం తక్షణం అమల్లోకి వచ్చినట్లు ఎఐసిసి ఒక ప్రకటలో తెలిపింది. డిపిసిసిఐ చీఫ్ పదవికి అరవింద్ సింగ్ లవ్లీ రాజీనామా చేయడంతో తాజా నియామకం జరిగింది. కీలకమైన ఢిల్లీ యూనిట్ చీఫ్ పదవికి దేవేందర్ యాదవ్ పేరుతో పాటు రాజేష్ లిలోతియా, అభిషేక్ దత్ పేరుకూడా పరి శీలనకు వచ్చినట్లు డిపిసిసి వర్గాలు తెలిపాయి. కాగా, డిపిసిసి చీఫ్ పదవికి అర విందర్ సింగ్‌లవ్లీరాజీనామా చేయడం పార్టీలో ఒకింతకలకలంరేపింది. ఢిల్లీయూనిట్ వ్యతిరేకత వ్యక్తంచేసినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం తనకు అసంతృప్తి కలిగించినట్లు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకు పంపిన లేఖలో లవ్లీ అసంతృప్తి వ్యక్తం చేశారు.

### సల్మాన్ ఇంటివద్ద కాల్పుల ఘటన నిందితుడు

# పోలీసు కస్టడీలో ఆత్మహత్య



**ముంబయి,మే 1:** సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు జరిపిన కేసులో ఒక నిందితుడు పోలీసు కస్టడీలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రముఖ బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద ఇటీవల కాల్పులు చోటు చేసుకోవడం తీవ్రకలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ముంబయి పోలీసు క్రైమ్ బ్రాంచ్ అధికారులు కొంతమంది నిందితులను అరెస్టు చేసిన కస్టడీలోకి తీసుకున్నారు. వీరిలో ఒకడైన అనూజ్ తపన్ బుధవారం బలవనర్మణానికి పాల్పడ్డారు. పోలీసు లాకప్‌లో ఉన్న అతడు ఈ ఉదయం బాత్రూమ్‌కు వెళ్లి బెడ్‌షీట్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన అధికారులు వెంటనే అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన 23 ఏళ్ల అనూజ్ ఏప్రిల్ 26న పోలీసులు అరెస్టు చేశారు. ఏప్రిల్ 14న సల్మాన్ ఇంటి వద్ద కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.

ఆయన నివాసం.. ఉంటున్న ముంబయిలోని బాంద్రా ప్రాంతంలో గల గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద మోటారు సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయాయరు. ఘటన అనంతరం దుండగులు బైక్‌పై వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్‌ల ఆధారంగా కాల్పులు జరిపిన నిందితులు విక్కీ గుప్తా, సాగర్ పాల్‌ను అరెస్టు చేశారు. అనంతరం వీరికి ఆయుధాలు సరఫరా చేశారన్న ఆరోపణలపై అనూజ్ తపన్, సోనూ సుభాష్ చందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా సోనూ మినహా మిగతా ఇద్దరికి కస్టడీ విధించింది. ఆనారోగ్యం కారణంగా సోనూను కస్టడీకి ఇవ్వాలని పోలీసులను కోరలేదు.

ఈనలుగురు నిందితులు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యులని పోలీసులు తెలిపారు. సల్మాన్‌ఖాన్ వద్ద కాల్పులకు పాల్పడింది. తమేనంటూ లారెన్స్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ ఇప్పటికేసోషల్ మీడియాలో ప్రకటించిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఖాన్‌పై బిషోణయ్ పలుమార్లు బెదిరింపులకు పాల్పడింది. దీంతో అప్పటినుంచి నటుడికి వై ప్లస్ భద్రత కల్పిస్తున్నారు.

# వేరుపడిన గోద్రెజ్ కుటుంబం



## రెండు గ్రూపులుగా విభజన

**ముంబయి, మే 1:** పారిశ్రామికరంగంలో 127 ఏళ్లపాటు నిరాఘాటంగా కొనసాగిన గోద్రెజ్‌గ్రూప్ ఎట్టకేలకు విడిపోయింది. సబ్బులనుంచి గృహోపకరణాలు, రియల్ ఎస్టేట్ రంగాలకు విస్తరించిన గోద్రెజ్‌గ్రూప్‌ను కుటుంబసభ్యులు పంచుకున్నారు. ఆదిగోద్రెజ్, ఆయన సోదరుడు నాదిర్‌గోద్రెజ్‌లు గోద్రెజ్ ఇండిస్ట్రీస్, అనుబంధంగా ఉన్న ఐదు సంస్థలు, తర్వాత సోదరులు జమ్‌షిడ్; స్మిత గోద్రెజ్‌లు గోద్రెజ్ అండ్ బాయిస్ అనుబంధ సంస్థలు, రియల్‌ఎస్టేట్, ముంబయిలోని కీలకప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తులు వంటి వాటిని పర్యవేక్షిస్తారు. గోద్రెజ్ వ్యవస్థాపక కుటుంబంలో ఉన్న రెండువిభాగాలుగా మారుతోంది. 82 ఏళ్ల ఆదిగోద్రెజ్ ఆయన సోదరుడు73 ఏళ్ల నాదిగోద్రెజ్‌లు ఒకవైపు, ఇతర సోదరులు జమ్‌షిడ్‌గోద్రెజ్(75), స్మితాగోద్రెజ్‌కృష్ణ(74) మరోవైపు ఉన్నారు. గోద్రెజ్ విడుదలచేసిన ప్రకటనలో యాజమాన్య పునరేకీకరణ, సమన్వయం జరిగిందని వెల్లడించింది. గోద్రెజ్‌అండ్ బాయిస్ విభిన్నరంగాల్లో విస్తరించింది. ఏరోస్పేస్, ఏవియేషన్, రక్షణరంగం, ఫర్నిచర్, ఐటి సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉంది. ఈగ్రూప్‌నకు సీఎండిగా జమ్‌సిడ్‌గోద్రెజ్ వ్యవహరిస్తారు. ఆయన సోదరి స్మితా కుమార్తె నైరికా హోల్కర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉంటారు. వీటితోపాటు ముంబయిలోని కీలక ప్రాంతంలో ఉన్న 3400 ఎకరాల ల్యాండ్‌బ్యాంక్‌కూడా వీరిపరిధిలోనే ఉంటుంది. ఇక నాదిర్‌గోద్రెజ్ ఆదిగోద్రెజ్‌లు గోద్రెజ్ ఇండస్ట్రీస్‌గ్రూప్‌ను పర్యవేక్షిస్తారు. గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్టులు, గోద్రెజ్ ప్రాపర్టీస్, గోద్రెజ్ ఆగ్రోవెట్; ఆస్టెక్ లైఫ్‌సైన్సెస్ వంటివి ఉన్నాయి. నాదర్ ఛైర్మన్‌గాను, ఆది నాదిర్ కుటుంబాలు సంయుక్తంగా పర్యవేక్షణ చేసుకుంటాయి.

పిరోజ్‌షాగోద్రెజ్ జిఐజికి ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్‌గాను ఉంటారు. 2026 ఆగస్టునుంచి ఆయన ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. 1897లో ఆర్దేషిర్‌గోద్రెజ్ ఆయన సోదరుడుకలిసి ఈ సామ్రాజ్యాన్ని స్థాపించి దశదిశలా విస్తరింప చేసారు. అయితే ఆర్దేశిర్‌కు పిల్లలు లేరు. దీనితో చిన్నతమ్ముడు పిరోజ్‌షా పర్యవేక్షించారు. ఆయనకు సొహ్రాబ్, దోశా, బుర్జర్, నావల్ అనే నలుగురు పిల్లలున్నారు. బుర్జర్ పిల్లలు ఆది, నాదిర్, నావల్ పిల్లలు జమ్‌షడ్, స్మితా పిల్లలు గోద్రెజ్‌లోకి ప్రవేశించారు. అలాగే సొహ్రాబ్‌కు పిల్లలు లేకపోవడంతో దోషాకు రిషద్ కుమారుడున్నా ఆతనికికూడా పిల్లలులేరు. మొత్తంగా ఇపుడు తరాలు మారి గోద్రెజ్ పర్యవేక్షణ యువతరం చేతుల్లోకి వెళుతోంది.


## ఢిల్లీలో దాదాపు 100 స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదరింపులు..

**న్యూఢిల్లీ, మే 1:** బాంబు బెదిరింపులతో దేశ రాజధాని ఉలిక్కిపడింది. బుధవారం ఉదయం ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలోని పలు స్కూళ్లకు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. ముందు జాగ్రత్తగా పాఠశాలలను ఖాళీ చేయించారు. పోలీసులు వెంటనే ఆయా స్కూళ్లకు వెళ్లి బాంబ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. ఢిల్లీలోని ద్వారక, చాణక్యపురి, మయూర్ విహార్, వసంత్‌కుంజ్, సాకేత్ స్కూళ్లకు తొలుత ఈబదరింపు వచ్చాయి. ఆ తర్వాత రాజధానితో పాటు నోయిడాలోని దాదాపు 100 పాఠశాలకు బెదిరింపు ఈ మెయిల్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని స్కూళ్లలో ఈ రోజు పరీక్షలు జరుగుతున్నాయి. బెదిరింపుల నేపథ్యంలో వాటిని మధ్యలోనే ఆపి విద్యార్థులను ఇంటికి పంపించారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు ఆయా స్కూళ్లకుచేరుకుని పిల్లలను తీసుకెళ్లారు. ఒకే సమయంలో ఇన్ని స్కూళ్లకు బెదిరింపు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రిత్వశాఖ దీనిపై స్పందించింది. ఈ బెదిరింపు మెయిల్స్ నకిలీ మాదిరిగానే కనిపిస్తున్నాయి. ప్రజలెవరూ కంగారు పడొద్దు. పోలీసులు, భద్రతా ఏజెన్సీలు తనిఖీలు చేపడుతున్నాయి అని హోంశాఖ అధికారి వెల్లడించారు. అటు ఢిల్లీ పోలీసులు కూడా ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు. తనిఖీల్లో ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని తెలిపారు. అవి నకిలీ బెదిరింపులే అయి ఉంటాయని పేర్కొన్నారు. మెయల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ మెయిల్ ఐపి అడ్రస్‌లను బట్టి విదేశాల నుంచి వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒకే వ్యక్తి నుంచి ఈ బెదిరింపులు వచ్చి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. రష్యా నుంచి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. కాగా ఈ యేడాది ఫిబ్రవరిలోనూ ఢిల్లీలో పలు స్కూళ్లకు ఇలాంటి బాంబు బెదరింపులే వచ్చాయి. పోలీసులు తనిఖీలు జరపగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. అది నకిలీ బెదిరింపు అయి ఉంటుందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు.

## నిజాలు త్వరలోనే తెలుస్తాయి: హసన్ ఎంపి అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ

**బెంగళూరు, మే 1:** లైంగికవేధింపులకు పాల్పడినట్లు విడియో క్లిప్‌లు బయటికి రావడం ఆపై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసి కేసులునమోదుచేయడంతో తనపై వచ్చిన ఆరోపణలు దర్యాప్తులోనే నిజానిజాలు వెల్లడి అవుతాయని మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ పేర్కొన్నారు. తానుప్రస్తుతం విదేశాల్లో ఉన్నానని, దర్యాప్తుకు పూర్తి సహకారం అందిస్తామని సిఐడికి తన న్యాయవాదిద్వారా సమాచారంఇచ్చినట్లు ప్రజ్వల్ రేవణ్ణ తెలిపారు. ఆరోపణలన్నీ అవాస్తవమని, కుట్రచేసి తన ప్రతిష్టకు భంగం కలిగించడంతోపాటు ఓటర్ల మనస్సుల్లో విషం నింపేందుకు ప్రత్యర్థులే ఈ కుట్రలకు పాల్పడినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం దౌత్యపరమైన కేటగిరీ పాస్‌పోర్టుపై ఆయన జర్మనీలో ఉన్నారు. తాను వచ్చిన వెంటనే సిఐడి దర్యాప్తునకు సహకరిస్తామని వెల్లడించారు. మరోపక్క కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ వ్యవహారంపై ప్రధాని మోడీకి లేఖరాసారు. ప్రజ్వల్‌కు ఉన్న డిప్లొమాటిక్ పాస్‌పోర్టును రద్దుచేయాలని కోరారు. ఈకేసులో కీలక నిందితుడే అయినప్పటికీ ఈ కేటగిరీ పాస్‌పోర్టు కారణంగా సులువుగా తప్పించుకోగలిగారని అన్నారు. ప్రస్తుతం తాను బెంగళూరులో లేనని, సిఐడికి తాను ఇప్పటికే తెలియ జేసానని, నిజాలు త్వరలోనే వెలుగు చూస్తాయని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేసారు. ఇప్పటికే ప్రజ్వల్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదుచేసారు. కర్ణాటకప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈటీమ్ త్వరలోనే ప్రజ్వల్‌పోటీచేస్తున్న హసన్ నియోజకవర్గంలో పర్యటిస్తుందని ఆరోపణలపై దర్యాప్తు షురూ అయిందని సిఐడి ప్రకటించింది. జెడిఎస్ నేత హెచ్‌డి కుమారస్వామి ఆరోపణలు వచ్చిన వెంటనే హసన్ ఎంపిని పార్టీనుంచి సస్పెండ్‌చేసారు.

## ఓటేయండి డైమండ్ రింగ్ పట్టేయండి: ఇసి



**బోపాల్,మే 1:** ఓటింగ్ శాతం పెంచడానికి ఎన్నికల సంఘం అధికారుల వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఓటువేయండి. గిఫ్టులు పట్టండి. అంటూ ఓటర్లు ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఓటువేసిన వారికి లక్కీడ్రా ద్వారా డైమండ్ రింగ్‌తోపాటు ఇతర బహుమతులను ఆఫర్ చేయనున్నారు. మధ్యప్రదశ్‌లోని ఓటర్లకు సంబంధించిందే ఈ వార్త ఓటింగ్‌ను పెంచడానికి గిఫ్టల పేరుతో ఓటర్లను పోలింగ్ వైపు మళ్లించేలా చేస్తున్నారు. రాష్ట్రంలో రెండు దశల ఓటింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ శాతం అతి తక్కువగా నమోదైంది. దీంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను రప్పించేందుకు లక్కీడ్రాను ప్రకటించింది. ఓటు వేయడం ద్వారా లక్కీ డ్రాలో భాగస్వామ్యం కావచ్చు. ఇందులో పాల్గొన్న వారికి డైమండ్ రింగ్‌ని గెలుచుకునే అవకాశం ఉంది. ఈ మధ్యే రెండో దశపోలింగ్ రోజుల భోపాల్ లోక్‌సభ నియోజక వర్గంలో ఎన్నికల సంఘం ప్రతి రెండు గంటలకు ఒక లక్కీ డ్రాను ప్రకటించింది. ఓటు వేసిన తర్వాత సిరామార్క్ చూపించిన వారికి డైమండ్ రింగ్, ఫ్రిడ్జ్, టీవీ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గెలుచుకునే ఛాన్స్ కల్పించింది. మే 7న భోపాల్ మూడో దశ పోలింగ్ జరగనుంది. మధ్యప్రదేశ్‌లో మొదటి రెండు దశల్లో సగటున 8.5 శాతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం తగ్గింది. 2019లో ఇతర చోట్ల పోలింగ్ శాతం పెరగగా, భోపాల్‌లో పోలింగ్ శాతం 65.7శాతం నమోదైంది. దీంతో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఇసి వివిధ మార్గాలను అన్వేషిస్తోంది. కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ మాట్లాడుతూ..పోలింగ్ రోజు ప్రతి బూత్ వద్ద మూడు లక్కీడ్రాలు ఏర్పాటు చేస్తాం. ఉదయం 10.గంటలకు, 3గం.లకు సాయంత్రం 6గంటలకు విజేతలను ప్రకటిస్తాం. పోలింగ్ పూర్తయ్యాక ఒకటి లేదా రెండు రోజులు మేగా డ్రా నిర్వహిస్తాం. అక్కడ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తాం' అని ఆయన అన్నారు. పోలింగ్ రోజు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతాయనే ఆందోళన నడుమ ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నారు.

## సుల్తాన్‌పూర్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేసిన మేనకాగాంధీ



**లక్నో,మే 1:** సుల్తాన్‌పూర్ లోక్‌సభ నియోజక వర్గ స్థానానికి మేనకాగాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ లోక్‌సభ నియోజక వర్గ స్థానానికి మేనక గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. భారతీయ జనతాపార్టీ తరఫున ఆమె ఇవాళ సుల్తాన్‌పూర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

ఈ క్రమంలో బుధవారం కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు సమ ర్పించారు. అనంతరం కార్యాలయం వెలుపల మీడియా అడిగిన పలు ప్రశ్నలకు మేనక సమాధానం ఇచ్చారు. ఈక్రమంలో అమేథీ, రాయబరేలీ లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించకపోవడంపై స్పందిచాలని కోరారు. ఆ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల పేర్లు ఎప్పుడు ప్రకటిస్తుందో తమకు తెలియదన్నారు. ఆయా లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు నామినేష్ గడువు మే 3వ తేదీతో ముగియనుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మరోవైపు సుల్తాన్‌పూర్ నుంచి మరోసారి గెలిపిస్తే ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద మరిన్నీ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ సభ్యురాలిగా గతంలో కష్టపడిన దానికంటే మరింత కష్టపడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. నామినేషన్ వేసి సమయంలో ఆమె వెంట నిషాద్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ నిషాద్ అప్నా దల్ నాయకుడు కేంద్ర మంత్రి అషిష్ పటేల్ ఉన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం కోసం రాజానయంగాన్ని మార్చడం ద్వారా రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకు వస్తుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఖండించారు. అలాగే కుమారుడు వరుణ్ గాంధీ రాయబరేలీ నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో నిలుస్తారంటూ సాగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కాగా సుల్తాన్‌పూర్‌లోక్‌సభ స్థానం నుంచి మేనకా గాంధీకి బీజేపీ మరోసారి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇక సుల్తాన్‌పూర్‌లోక్‌భ స్థానానికి ఆరో విడత ఎన్నికల్లో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది.

## మహారాష్ట్రలో కొలిక్కి వచ్చిన సీట్ల పంపకాలు



**ముంబయి, మే 1:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమి మధ్య సీట్ల పంపకాలపై బుధవారం ఏకాభిప్రాయం కుదిరింది. 48 లోక్‌సభ నియోజకవర్గాల్లో బిజెపి 28 సీట్లలో పోటీ చేయనుంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 15 సీట్లలో, ఎన్సీపి 4 సీట్లలో పోటీ చేస్తున్నాయి. మహారాష్ట్రలో విపక్ష కూటమి మధ్య కుదిరిన సీట్ల ఒప్పందం ప్రకారం శివసేన 21 స్థానాల్లో పోటీ చేయనుంది. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 10 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఈ మూడు పార్టీలు మహా వికాస్ అఘాడి ప్రభుత్వంలో అధికారాన్ని పంచుకోగా శివసేనలో చీలికతో 2023 జూన్‌లో ఆ ప్రభుత్వం కూలిపోయింది. కాగా, మహారాష్ట్రలో ఇంతవరకు 2 విడతల పోలింగ్ జరిగింది. ఏప్రిల్ 19న 5 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. 63.70 శాతం పోలింగ్ నమోదైనట్లు ఇసి తాజా గణాంకాలు చెబుతున్నాయి.

# ఐసెట్ దరఖాస్తు గడువు పెంపు

## అపరాధ రుసుం లేకుండా 7వరకు స్వీకరణ, అపరాధంతో మే 25 వరకు అవకాశం, జూన్ 4, 5 తేదీల్లో పరీక్ష

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024కి సంబంధించి దరఖాస్తుల గడువును పెంచుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మే 7 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఐసెట్-2024 ఛైర్మన్ ప్రొఫెసర్ టి రమేష్, ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ నరసింహా చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ నోటిఫికేషన్ను మార్చి 5న జారీ చేశారు. మార్చి 6 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఐ సెట్-2024ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 30 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు నోటిఫికేషన్లో ప్రకటించగా అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు అపరాధ రుసుం లేకుండా ఈ నెల7వరకు దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించారు. అపరాధ రుసుంతో మే 27వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి మే 17 నుంచి 20వరకు అవకాశం కల్పించారు. మే28నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవడానికి అవకాశమిచ్చారు. పరీక్షలను జూన్ 4,5 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5వరకు రెండు విడతలుగా నిర్వహించనున్నారు.



## కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరు: డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి హోదా స్థాయిని దిగజార్చేలా రేవంత్రెడ్డి మాట్లాడుతున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు. ఆఖరికి ఫేక్ వీడియోలు సృష్టించే స్థాయికి రేవంత్రెడ్డి దిగజారారన్నారు. కాంగ్రెస్ వాళ్ళ ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా ప్రజలు ఛీత్కారానికి గురౌతున్నారన్నారు. అబద్ధాలను ఆధారం చేసుకుని బిజెపిపై బురద రుద్దాలని చూస్తున్నారు. అబద్ధాల ప్రచారంలో చివరికి ఆర్ఎస్ఎస్ను కూడా లాగడం జరి గిందన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్కూడా రిజర్వేషన్లు రద్దు చేసేదిలేదని అని బహిరంగ ప్రకటన చేశారన్నారు. దీనిపై సిఎం రేవంత్రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. రాజ్యాంగం అంటే మాకు పవిత్ర గ్రంథంగా భావోద్వేగంగా మోడి చెప్పారు. అబద్ధపు విషప్రచారం వల్లే ప్రజలు మోసపోయి కాంగ్రెస్ని గెలిపించారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ దోపిడీని ప్రజలు నిలబెట్టబోతున్నారన్నారు.

## బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగానికే ప్రమాదం

### తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



**సంగారెడ్డి బ్యూరో, మే1 ప్రభాతవార్త:** బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు, మేధావులు, మైనార్టీలు, బీసీల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూకలిసి కాంగ్రెస్ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్ను 30 శాతం, వ్యవసాయ సబ్సిడీలను 43 శాతం తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు కొండల్రెడ్డి, సభ్యులు పీడీ ఆనందం, భుజంగంరెడ్డి, మైనార్టీ నాయకులు అబేద్ అలీ, న్యాయవది గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు దయాసాగర్, పలు సంఘాల నాయకులు గుంట సంపత్, ప్రభాకర్, ప్రభుదాస్, రాంచందర్, దేవరం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంపదను దోచి కార్పొరేట్లకు..

## పదేళ్లలో అదానీ ఆస్తి రూ.16 లక్షల కోట్లకు ఎలా పెరిగింది?

### మేడే దినోత్సవంలో సీపీఎం పొలిట్బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త:** దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల సంపదను దోచి కార్పొరేట్లకు పెడుతోందని సీపీఐఎం పొలిట్బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. దోపిడీకీ వ్యతిరేకంగా సంపద పునః పంపిణీ కోసం పోరాటాలు చేయాలని కార్మికవర్గానికి రాఘవులు పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా బుధవారం హైదరాబాద్లోని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంబీ భవన్ మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు అరుణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జి నాగయ్య, టి సాగర్, సీనియర్ నాయకులు బి వెంకట్, సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు జె బాబురావు, బి ప్రసాద్, జంగారెడ్డి, టి.నాగరాజు,మూర్తి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి రాకుండా కార్మికోద్యమం మరింత తీవ్రరూపం దాల్చాల్సిన అవసరం ఉందని రాఘవులు అన్నారు. దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ సంస్థలపై పన్నులు వేయడానికిగానీ,కార్మికులకు మేలు చేయాలనే ఆలోచన మోడీ సర్కార్కి లేదన్నారు. పదేళ్లకాలంలో అదానీ ఆస్తిరూ.60వేలకోట్ల నుంచి రూ. 16లక్షల కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. అది ప్రజలను కొల్లగొట్టి సంపాదించిన ఆస్తికాదా? అని రాఘవులు ప్రశ్నించారు.

## రచయితల పుస్తకాల ముద్రణకు తెలుగువర్సిటీ ఆర్థిక సహాయం

**హైదరాబాద్ (నాంపల్లి), మే 1 ప్రభాతవార్త :** తెలంగాణ తెలుగు రచయితలకు తమ రచనలను ముద్రించుకోవడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం ఆర్థిక సహాయం అందజేస్తుంది. దరఖాస్తును విశ్వవిద్యాలయంలోని విస్తరణ సేవావిభాగం నుండి లేదా విశ్వవిద్యాలయం వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఎసి.ఇన్ నుండి పొందవచ్చు. దరఖాస్తును పూర్తిచేసి ఏదేని ముద్రణా సంస్థ నుండి పొందిన ఒక కొటేషన్ను తీసుకొని దరఖాస్తుకు జతపరచాలి. 31-05-2024 తేదీలోగా ఇన్చార్జి, విస్తరణ సేవావిభాగం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పరిపాలనా భవనం, సాయినగర్, బాచుపల్లి ప్రాంగణం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా-500 118 చిరునామాకు పంపాలని విశ్వవిద్యాలయం కోరుతోంది.

**ఫైన్ ఆర్ట్స్లో వేసవి శిక్షణా తరగతులు :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ శిల్పం, చిత్రలేఖనం శాఖ ఆధ్వర్యంలో ఈ వేసవి సెలవులలో ఫైన్ ఆర్ట్స్ లో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు. మే 8వ తేదీ నుండి ప్రారంభించబడే ఈ కోర్సు మొత్తానికి కలిపి 6వేల రూపాయల ఫీజును చెల్లించాల్సి ఉంటుందని, సంబంధిత డి.డి.ని రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరిట చెల్లించాలని వెల్లడించారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఓఎంఆర్ విధానంలో నిర్వహణ

### జూన్ 9న పరీక్ష, స్పష్టం చేసిన టీఎస్పీఎస్సీ

**హైదరాబాద్, మే1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించినున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్పీఎస్సీ) స్పష్టం చేసింది. ప్రిలిమినరీ పరీక్షను జూన్ 9న నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 563 గ్రూప్-1పోస్టుల భర్తీ కోసం టీఎస్పీఎస్సీ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ను జారీ చేసిన సంగతి తెలిసిందే. గతంలో 560 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 4/2022ను రద్దు చేసి.. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం కొత్తగా నోటిఫికేషన్ నంబర్ 2/2024ను జారీ చేసింది. కొత్తగా 563 గ్రూప్-1పోస్టులకు కొత్త నోటిఫికేషన్ను జారీ చేసి.. కొత్త నోటిఫికేషన్కి సంబందించి దరఖాస్తులను ఫిబ్రవరి 23నుంచి మార్చి 16వరకు ఆన్లైన్లో స్వీకరించారు. అనంతరం మార్చి 22 నుంచి 27 వరకు ఎడిట్ ఆప్షన్కి అవకాశం కల్పించింది. ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్లో జూన్ 9న నిర్వహించాలని ముందుగానే ప్రకటించిన కమిషన్.. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నట్టు ప్రకటించింది.మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్టు టీఎస్పీఎస్సీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో జరిగి రద్దయిన గ్రూప్-1 పరీక్షకి 3.80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో సుమారు 2.90 లక్షల మంది ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పుడు కొత్తగా జారీ చేసిన గ్రూప్-1కి 4.01 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్,బీజేపీలకు భారీ షాక్

### సీఎం రేవంత్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్పార్టీ తీర్థం పుచ్చుకున్న ప్రముఖ నేతలు

**శేరిలింగంపల్లి, మే 1 ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భారీ షాక్ తగిలింది.ప్రధాన పార్టీలలో పనిచేస్తూ క్రియాశీలకంగా వ్యవహరించే నేతలు సీఎం రేవంత్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరటంతో నియోజక వర్గంలో కాంగ్రెస్ బలం మరింత పెరిగినట్టయ్యింది. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో సీనియర్ నాయకులు, మునిసిఫల్ మాజీ ఫ్లోర్లీడర్ కే.రఘుపతిరెడ్డి, చందానగర్ మాజీ కార్పొరేటర్ ఆశోక్గౌడ్,నియోజక వర్గ గౌడ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు ఉరిటి వెంకట్రావు,కరుణాకర్గౌడ్, కుమార్యాదవ్, రామచందర్,లక్ష్మారెడ్డి, రవీందర్రెడ్డిలు కాంగ్రెస్పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్పార్టీ తీర్థ ం పుచ్చుకున్నారు.

# తెలంగాణ గడ్డపైకొచ్చి బెదిరిస్తే ఊరుకోం

## భయపెడితే నిజాం రజాకార్లగతే బిజెపికి పడుతుంది

## తెలంగాణ పౌరుషం, గుజరాత్ ఆధిపత్యం మధ్య ఈ ఎన్నికలు

## కెసిఆర్ పాలనలో రాష్ట్రం 100 సంవత్సరాలు వెనక్కి

### కోరుట్ల జనజాతరలో సిఎం రేవంత్





బుధవారం కోరుట్లలో జరిగిన జనజాతర సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్రెడ్డి, సభకు హాజరైన ప్రజలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ పౌరుషం గుజరాత్ ఆధిపత్యం మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణ గడ్డమీదికొచ్చి బిజెపి నాయకులు బెదిరిస్తే ఊరుకోమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కోరుట్లలో బుధవారం జన జాతర సభ నిర్వహించగా ముఖ్య అతిథిగా సిఎం రేవంత్రెడ్డి హాజరయ్యారు.నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్రమంత్రులు దుద్దిళ్ల శ్రీధర్బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ మహేష్కుమార్గౌడ్, ఎమ్మెల్యేలు హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన జాతర సభలో సిఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ మొదట తెలంగాణ ఉద్యమంలో శ్రమించిన సింగరేణి కార్మికులు ఆర్టీసి కార్మికులు విద్యుత్ కార్మికులు మున్సిపల్ కార్మికులు ప్రతి ఒక్క కార్మికునికి మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓట్లు వేయాలన్నారు.స్వతంత్ర్యం వచ్చిన నాటి నుండి 17 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని ఇది 18వ సారి ఎన్నికలు జరుగుతున్నాయని స్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా ఇప్పటికీ ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు ఎలాంటి అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు.రాహుల్గాంధీ 4500 కిలోమీటర్లు చేసిన పాదయాత్రలో ఉద్యోగులు మేధావులు రాహుల్ గాంధీకి ఇప్పటి వరకు దేశంలో కొందరికే ఉద్యోగ సరఫరా రాజకీయపరంగా అభివృద్ధి చెందాలని కులగణన చేస్తే బాగుంటుందని తెలపడంతో రాహుల్గాంధీ నిర్ణయం మేరకు కులగణన చేయడం జరుగుతుందని దీంతో ప్రతి ఒక్కరికి అన్ని విదాల లాభం జరుగుతుందని పేర్కొన్నారు.నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్రెడ్డి తన 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో సమితి అధ్యక్షునిగా మంత్రిగా,ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీ గా అనేక పదవులు అనుభవించారని అతని చేపట్టిన పదవికి వన్నెతెచ్చాడు కానీ అతను పదవులతోని,ఎలాంటి లాభాపేక్ష పొందలేదన్నారు.ప్రజలకు సేవ చేసే నాయకుడు జీవన్రెడ్డి అని ప్రతి ఒక్కరూ ఓటు వేసి కోరుట్ల జగిత్యాల నియోజకవర్గం నుంచి 2 లక్షల మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ సిఎం కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో 100 సంవత్సరాలు తెలంగాణను వెనుకకు పోయిందని కెసిఆర్ను ఎదిరించిన వ్యక్తిని జైల్లో పెట్టడం కేసులు పెట్టడం దాడులు చేయడం ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు.బిజెపి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామనడం సమంజసం కాదని,హైదరాబాద్కు వచ్చి ప్రధాని మోడీ కేంద్రమంత్రి అమిత్షా బెదిరించడం సరికాదన్నారు.ఢిల్లీలో కేసు పెట్టి ఢిల్లీ పోలీస్ స్టేషన్లో హాజరు కమ్మని తెలపడం సరికాదని ఇది తెలంగాణ పౌరుషానికి గుజరాత్ ఆదిపత్యానికి మద్య జరుగుతున్న ఎన్నికలని తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరు ఆలోచించి కాంగ్రెస్కు ఓటు వేయాలని పేర్కొన్నారు. ఐటీ మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ ప్రజా సేవకుడు జీవన్రెడ్డిని ఎంపిగా గెలిపిస్తా పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ఇలాంటి అభివృద్ధి చేయలేదని మాయ మాటలతో ప్రజలను మోసం చేయడం తప్ప ఈ రెండు పార్టీలకు మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్కుమార్,ఎమ్మెల్యేలు సుదర్శన్రెడ్డి,ఆది శ్రీనివాస్,భూపతిరెడ్డి, సిపిఎం జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు జువ్వాడి నరసింహరావు, కాంగ్రెస్ నాయకులుసునీల్రెడ్డి,వినయ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో రిజర్వేషన్లకు పొంచి ఉన్న ప్రమాదం

## అణగారిన వర్గాల చైతన్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ

### ఎఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,మే1,ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ఏడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు తొలగించే ప్రమాదం ఉందని ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. గాంధీభవన్లో ఏఐసిసి ఇంచార్జీదీపాదాస్ మున్షీ ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ లతో దళిత నాయకులు మాజీమంత్రి ఏ.చంద్రశేఖర్, దళిత కాంగ్రెస్ చైర్మన్ ప్రీతం, నాయకులు గజ్జెలకాంతం, సతీష్ మాదిగలు సమావేశమైనారు . ఈ సందర్భంగా దీపాదాస్ మాట్లాడుతూ అణగారినవర్గాలను రాజ్యాంగ పరిరణక్షణ కోసం చైతన్యపరిచి వారి ఓటును కాంగ్రెస్కు పడేలా చూడాలని కోరారు. మే4న రాజ్యాంగం రద్దును నిరసిసూనత మే4న ధర్నా చేస్తామని ఆమెతెలిపారు. నాలుగువందల సీట్లు మోడీకి వస్తే రాజ్యాంగం మార్చడం సుల భంగా అవుతుందని ఆమె తెలిపారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కులగణనద్వారా రిజర్వేషన్లు పెంచడానికి యత్నిస్తున్న విషయం ప్రజలకు తెలుపడానికి క్షేత్రస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టడం దీపాదాస్కు వివరించారు. గజ్జెల కాంతం ఇది బిజెపికి బిసిఎస్సీ ఎస్టీ మైనార్టీలకు జరుగుత్ను యుద్ధంగా ఈ ఎన్నికలను అభివర్ణించారు. సతీష్మాదిగా ప్రజాస్వామ్యం పరిరక్షణతో రాజ్యాంగ పరిరక్షణ చేద్దామని అన్నారు.



బుధవారం గాంధీ భవన్లో దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి

## కాంగ్రెస్ బాట పట్టిన ఇంద్రకరణ్రెడ్డి

### దీపాదాస్ సమక్షంలో చేరిక

### సిఎం రేవంత్ సమక్షంలో బిజెపి కార్పొరేటర్ చేరిక

### దీపాదాస్ అనుమతితో కాంగ్రెస్లో ఇక చేరికలు: జగ్గారెడ్డి

**హైదరాబాద్, మే1,ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి ఇంద్రకరణ్రెడ్డి బుధవారం గాంధీభవన్లో ఏఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు డాక్టర్ వెన్నల అశోక్, సంచార జాతుల కులాలకు చెందిన ముఖ్యనాయకులు చేరారు. అంతకు ముందు ఇంద్రకరణ్రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేశారు. ఆయన రాజీనామాలేఖను కెసిఆర్కు నేరుగా పంపారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమక్షంలో వనస్థలిపురం బిజెపి కార్పొరేటర్ వెంకటరేశ్వర్రెడ్డి కాంగ్రెస్లో చేరారు. ఈకార్యక్రమంలో మధుయాష్కి, మల్రెడ్డిరాంరెడ్డి, రాంమోహన్గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకునేవారు ఇక నుంచి ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీని సంప్రదించాలి కోరారు. ఏఐసిసి ఆదేశాలమేరకు రెండు రోజులు ఘర్వాపసి ద్వారా పెద్ద ఎత్తున కాంగ్రెస్లోకి వచ్చిచేరినారని ఆయన తెలిపారు. ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని కూడ చాలా మందిని ఆహ్వానించాం అని ఆయన అన్నారు. ఇక నేరుగా చేరికలు ఉండవని ఆయన ప్రకటించారు.

# 'గీత'ను భయభ్రాంతులకు గురిచేసిన ఢిల్లీ పోలీసులు

## ఫోన్ సీజ్ చేయడం చట్టవ్యతిరేకం

### టిపిసిసి లీగల్ సెల్ ఇంచార్జీ రాంచంద్రారెడ్డి, కోదండరెడ్డి, నిరంజన్

**హైదరాబాద్,మే1,ప్రభాతవార్త:** ఢిల్లీ పోలీసులు కాంగ్రెస్ కార్యకర్త గీత ఇంటికి వెళ్ళి ఆమెను భయభ్రాంతులకు గురిచేసి సెల్ సీజ్చేశారని టిపిసిసి లీగల్ సెల్ ఇంచార్జీ రాంచంద్రారెడ్డి ఆరోపించారు. గాంధీభవన్లో కిసన్సెల్ జాతీయకాంగ్రెస్ నాయకులు కోదండరెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్లతో కలిసి ఆయన మాట్లాడుతూ బిజెపి చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఢిల్లీపోలీసులు గాంధీభవన్కు వచ్చి నోటీసులు ఇచ్చారు ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి స్టార్ క్యాంపెయినర్గా ఉన్నారని 15రోజులు టైం అడిగా మని తెలిపారు. పోలీసులు యుఆర్ఎల్ లింక్ను పూర్తిగా పరిశీలించడానికి నాలుగు వారాల టైం అడిగామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్త గీత ఇంటికి వెళ్ళి ఇంటికి వెళ్ళిఫోన్ని సీజ్ చేశారనిఆరోపించారు. ఆమెను భయభ్రాంతులకు గురి చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. మహిళల వద్దకు ఢిల్లీ మగపోలీసులు వెళ్ళడం తగదని అన్నారు. 41సిఆర్పిఎస్ నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను భయపెడుతున్నారు. పరిధి దాటి ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు కాంగ్రెస్ తీసుకొంటుంది. కోదండిరెడ్డి మాట్లాడుతూ బిజెపి తీరు అందరికి అనుమానంగా ఉందని ఎన్నికల్లో ఓడిపోతామని పరుషపదజాలంతో మోడీ మాట్లాడుతున్నారని అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ నోటిస ులలో గీతపేరులేదు ఆమె ఫోన్ ఎందుకు సీజ్ చేశారని నిలదీశారు.

ఢిల్లీ పోలీసులు తెలం గాణకు వస్తే తెలంగాణ పోలీసులు ఏంచేస్తున్నారు డిజిపి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.

# ఎన్టీపీసీలో 1445.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రామగుండం ఎన్టీపీసీలో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి నెల గరిష్ట విద్యుత్ ఉత్పత్తి జరిగింది. గత ఏప్రిల్లో 80.10 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్తో (ఎఫ్సీఎల్) 1445.5 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి సాధించింది. గత ఆర్థిక సంవత్సరం గడువు కన్నానిర్దేశిత విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన రామగుండం ఎన్టీపీసీలో ఈ ఆర్థిఖ సంవత్సరంలో కూడా ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందించారు. 2600 మెగావాట్ల ఈ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మొత్తం 7 యూనిట్లు ఉన్నాయి. ఇందులో 200 మెగావాట్లకు సంబంధించి 3 యూనిట్లు, 500 మెగావాట్ల సామర్థ్యం కలిగినవి 4 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రస్తుత డిమాండ్కు అనుగుణంగా సగటున 50 నుండి 55 మిలియన్ యూనిట్ల మేరకు ఉత్పత్తి చేస్తోంది.

వేసవిలో విద్యుత్ను పొందుతున్న రాష్ట్రాల్లో డిమాండ్ అధికంగా ఉన్న నేపధ్యంలో మరో రెండు నెలలు ప్రాజెక్టులో అన్ని యూనిట్లలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రానున్న వర్షాకాలంలో ప్రాజెక్టులోని అన్ని యూనిట్లలో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో మరో రెండు నెలలు ప్రాజెక్టులో అన్ని యూనిట్లలో పూర్తి స్థాయిలో చేసేందకు ప్రయత్నిస్తున్నారు. వచ్చే వర్షాకాలంలో ప్రాజెక్టులోని కొన్ని యూనిట్లను దశల వారీగా వార్షిక మరమ్మతులు చేసేందుకు సైతం అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేశారు.

# ఫైనల్ మ్యాచ్ మిగిలేవుంది..

## సెమీ ఫైనల్లో టిఆర్ఎస్ను ఓడించాం

## ఫైనల్లో బిజెపిని మట్టికరిపించాలి: ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి

**సైబరాబాద్ ప్రతినిధి, మే 1 ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో సెమీఫైనల్స్ ఆడి టిఆర్ఎస్ను గద్దె దించామని, రానున్న ఫైనల్మ్యాచ్లో బిజెపిని మట్టి కరిపించి గుజరాత్ ఆదిపత్యంపై తెలంగాణ సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్లో స్థానిక కాంగ్రెస్పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతూ కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎంతో అనుభవం ఉన్న రంజిత్రెడ్డి చేవెల్ల పార్లమెంట్ నియోజకవర్గానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో ముందుంటాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, నాటి జవహర్లాల్ హయాంనుంచి సోనియాగాంధి వరకు తెలంగాణకు ఎంతో ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. రాజ్యాంగాన్ని తిరగరాసి బడుగు,బలహీనవర్గాల రిజర్వేషన్లను తొలగించడమే బిజెపి ధ్యేయమని, బిజెపి విధానాన్ని ప్రశ్నించిన తనపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారన్నారు. గతంలో కెసిఆర్ తనపై 200కేసులు పెట్టినా భయపడలేదని, బిజెపి బెదిరింపులకు తాను భయపడుతానా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల బలహీనవర్గాల ప్రజల జనాభాను లెక్కించి వారికి రిజర్వేషన్లు పక్కాగా అమలు చేసే బాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకుందని, తెలంగాణ నుంచి అత్యధిక స్థానాలను గెలిపించి కేంద్రంలో సోనియాగాంధీ నాయకత్వంలో ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డ రంజిత్రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంపై తనకు పూర్తి పట్టుందని, ఈప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను తాను పరిష్కరించేందుకు పాటుపడుతానన్నారు. కేంద్రంలో ఈదఫా కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి రానుందని, తనను గెలిపించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతకు ముందు నియోజకవర్గం కా ంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్గౌడ్ మాట్లాడుతూ తెలంగాణను అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. తాను గత నాలుగు నెలలుగా శేరిలింగంపల్లిలోని అన్ని ప్రాంతాలలో పర్యటిస్తుండగా కనీస మౌలిక సదుపాయాలు సైతం లేని బస్తీలు దర్శనమిస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడే గడ్డం రంజిత్రెడ్డిని గెలిపించుకునే బాధ్యత శేరిలింగంపల్లి ప్రజలపై ఉందన్నారు.

# బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు

### "ఎక్స్"వేదికపై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,మే1,ప్రభాతవార్త:** తెలంగాణకు బిజెపి ఇచ్చింది గాడిద గుడ్డ అంటూ టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి "ఎక్స్" వేదికపై ట్వీట్ చేశారు. తెలంగాణ అడిగింది పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా, బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు. తెలంగాణ అడిగింది రైల్వే కోచ్ఫ్యాక్టరీ బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు. తెలంగాణ అడిగింది బయ్యారం స్టీల్ఫ్యాక్టరీ బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు. తెలంగాణ అడిగిది కృష్ణా గోదావరినదిజలాలలో న్యాయమైన వాటా పంపకం బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు. తెలంగాణ అడిగింది మేడారంకు జాతయ హోదా బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు. తెలంగాణ అభివృద్ధికి బిజెపినే అడ్డుపదేళ్ళమోడీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది 'పెద్దగాడిదగుడ్డు' అని ట్వీట్ చేశారు.

# బ్యాంకు సమస్యలతో రైతు బంధు వెనక్కి

## 30 వేల మంది సొమ్ము తిరిగి సర్కార్కు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** యాసంగి సీజను ముగిసినా రైతులకు మాత్రం రైతు బంధు పెట్టుబడి సాయం అంద లేదు. సాంకేతిక సమస్యల కారణంగా బ్యాంకు ఖాతాల్లో రైతు బంధు సొమ్మును సర్కార్ జమ చేసినా అవి రైతులకు పంపిణీ కాలేదు. రైతుల ఖాతాల్లో నుండి తిరిగి సర్కార్ ఖాతాల్లోకి జమ అవుతున్నాయి. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 వేల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లోని రైతు బంధు సొమ్ములు వెనక్కి ప్రభుత్వ ఖజానాకు చేరినట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. అందువల్లే ఐదెకరాల వరకూ రైతు బంధు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం పంపిణీ చేసినా అవి వారికి చేర లేదని సమాచారం. ప్రతీ జిల్లాలలోనూ 500 మంది నుండి 1000 మంది వరకూ రైతుల సొమ్ము తిరిగి సర్కారు ఖాతాల్లోకి జమ అయినట్లు అధికారులు కనుగొన్నారు. ప్రధానంగా బ్యాంకుల్లో రైతులు కేవైసీ చేయించకపోవడం, రుణ మాఫీ కాకపోవడం, పలువురు తమ బ్యాంకు ఖాతాలను మూసివేయడం, మరికొందరి ఐఎఫ్ఎస్ కోడ్ మారడం వంటి సాంకేతిక కారణాలతో సమస్యలు ఏర్పడినట్లు తెలుస్తోంది.

# పార్లమెంట్ ఎన్నికల బందోబస్తుపై పోలీసుల నజర్

### సున్నిత, అతి సున్నిత ప్రాంతాల వద్ద నిరంతర భద్రత

### గత ఎన్నికల్లో గొడవలు జరిగిన ప్రాంతాల్లో అదనపు బలగాలు, సిసి కెమెరాల ఏర్పాటు

### హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్లపై ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు ఓవైపు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తుండగా మరోవైపు సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసు శాఖ బందోబస్తు చేపట్టింది. ఎన్నికలకు ఇంకా 11 రోజుల గడువు మాత్రమే వుండడంతో ఇంతకు ముందు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లు జరిగిన ప్రాంతాలలో అదనపు భద్రత కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని ఆయా జిల్లాలు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అనుసంధానించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. సు న్నిత, అతి సున్నిత ప్రాంతాలు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోనే ఎక్కువగా వుండడంతో ఈ మూడు కమిషనరేట్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆరుకు పైగా పార్లమెంట్ నియోజక వర్గాలు ఇక్కడ వుండడం, పార్టీల మధ్య పోటీ తీవ్రంగా వుండే వీలుండడంతో గతంలో గొడవలు జరిగిన ఆస్కారం వుం దని నిఘా వర్గాలు కూడా హెచ్చరించిన నేపథ్యంలో జంట నగరాలు, శివార్లలో ఎన్నికల నాటికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది.

ఉమ్మడి ఏపి హయాంలో తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఎన్నికలు చిన్నా చితక ఘటనలు మినహా ప్రశాంతంగానే జరిగేవి. ఉమ్మడి ఏపి హయాంలో చివరగా 2014లో జరిగిన జమిలీ ఎన్నికలు సైతం తెలంగాణలో హోరా హోరీగా జరిగినా దాదాపు సాఫీగానే ముగిశాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అసెంబ్లీకి మూడు సార్లు, పార్లమెంట్‌కు రెండుసార్లు ఎన్నికలు జరగగా చిన్నపాటి ఘటనలు మినహా ఎలాంటి గొడవలు లేకుండా చూడడంలో పోలీసులు విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికలు వేరుగా వుండడం తెలిసిందే. ఏ ఎన్నికలు అయినా మొదట పోలీసులకు సున్నిత, అతి సున్నిత ప్రాంతాలు పెద్ద సమస్యగా మారుతుంటాయి. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలు రాష్ట్రంలో వేల సంఖ్యలో వున్నా ఇందులో హైదరాబాద్‌లోని పాతబస్తీతో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో మరికొన్ని ఇప్పటికే పోలీసులకు సవాల్‌గానే వున్నాయని చెప్పాలి. పాతబస్తీ వరకు వస్తే సరికొ ఇక్కడ వక్ఫం తిష్టుతున్న ఒక ప్రధాన పార్టీ హంగామా పోలీ సులకు ప్రతిసారి తలనొప్పిగా మారుతోంది. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అంతకు ముందు వడేళ్ల క్రితం జరిగిన బల్దియా ఎన్నికల సమయంలో ఆ పార్టీ నేతల హల్‌చల్‌ను నివారించేందుకు పోలీసులు నానా పాట్లు పడాల్సి వచ్చింది. ఆ పార్టీ నేతలు ఇతర పార్టీల నాయకులపై భౌతిక దాడులకు దిగడం సంచలనం రేపింది. ముఖ్యంగా బల్దియా ఎన్నికల సమయంలో తమ దౌర్జన్యాలపై పోలీసు స్టేషన్ల వద్ద తమపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఇతర పార్టీల నాయకులపై ఆ పార్టీ ఎం.ఎల్.ఎ నుంచి ఎంపి నేరుగా దాడులకు పాల్పడి పొక్కాలు చించిన వైనం మౌన ప్రేక్షకులుగా చూస్తుండి పోయారు. ఈ ఎన్నికల విషయం అలావు వుంచితే ఈసారి పార్లమెంట్ ఎన్నికలు పాతబస్తీలో హోరా హోరీగా వుండే వీలుంది. ఈసారి హైదరాబాద్ నుంచి బిజెపి అభ్యర్థిగా ఒక మహిళ పోటీచేస్తుండడం, ప్రచా రంలో ఆమె దూకుడు పోతుండడంతో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని వార్తలు వస్తున్నాయి. హైదరాబాద్ సెగ్మెంట్ వరకు వస్తే ఒక బహదూర్ పురా అసెంబ్లీ నియోజకవర్గం మినహా మిగతా అన్ని నియోజకవర్గాలలో మజ్లిస్, బిజెపిల మధ్య పోటీ తీవ్రంగా వుండే వీలుండడంతో ఈ ప్రాంతాలలో కచ్చితంగా ఎన్నికల వేళ గొడవలు జరిగే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. యాకుత్‌పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, గోషామహల్, కార్వాన్‌లలోని 500 బస్తీ గొడ వలకు ఆస్కారం వుందని నిఘా వర్గాలు అంచనాకు వచ్చాయి. గతంలో ఈ ప్రాంతాలలో అనేకమార్లు గొడవలు జరగడంతో నిఘా వర్గాలు ఈ అంచనాకు వచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ ప్రాంతంలో అధికారంలో వచ్చిన ఒక పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఒక పద్ధతి ప్రకారం దొంగ ఓట్లు వేసి న విషయం సోషల్ మీడియాలో రావడం తెలిసిందే. దీనిపై ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించినా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. ఈ సెగ్మెంట్‌తో పాటు మలక్‌పేట్, నాంపల్లి, అంబర్‌పేట్, రాజేంద్రనగర్‌లలో కూడా గొడవలు జరిగే వీలుందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ఎన్నికల వేళ ఒక పార్టీ నుంచి మరో పార్టీలో మారిన వారిపై భౌతిక దాడులు జరిగిన ఉదంతాలు అనేకం వుండగా కొన్నిసార్లు కొందరు దారుణంగా హత్యకు గురవడం సంచలనం రేపింది. ఈ తరహా ఘటనలు ఆయా ప్రాంతాలలో తీవ్ర కలకలం రేపడంతో పాటు శాంతి భద్ర తలకు విఘాతం కలిగించాయి. అయితే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇటువంటి ఘటనలకు తావులేకుండా చూసేందుకు పోలీసులు కసరత్తులు చేపట్టారు. ముఖ్యంగా పోలింగ్ బూత్‌ల ఆక్రమణ, దొంగ ఓట్లు వేయడం, రిగ్గింగ్‌కు పాల్పడ డం వంటి ఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు శాఖ సమాయత్తం అవుతోంది.

**ఇతర ప్రాంతాలలోనూ సున్నిత, అతి సున్నిత ప్రాంతాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ముందస్తు కూంబింగ్**

ఇదిలావుండగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండలలో సున్నిత, అతి సున్నిత ప్రాంతాల సంగతి అలావుంచితే రాష్ట్ర వ్యాప్తంగా ఇతర చోట్ల కూడా ఇటు వంటివి పెద్ద సంఖ్యలో వున్నట్లు పోలీసు శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో సిఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు మాజీ సిఎం కెసిఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, కెటిఆర్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట, సిరిసిల్లలో కూడా సున్నిత ప్రాంతాలు వుండడం గమ నార్హం. దీంతో పాటు ఇతర చోట్ల కూడా ఈ తరహా ప్రాంతాలు వుండడంతో అంతటా పోలీసు బందోబస్తు పెంచారు.ఇక మావోయిస్టు ప్రభావిత జిల్లాలలో సున్నిత, అతి సున్నిత ప్రాంతాలు వుండడం మరో విశేషం. ఎన్నికల వేళ హింసకు పాల్పడేందుకు మావోయిస్టులు ఇప్పటికే అనేక వ్యూహాలు రచించినట్లు పోలీసులకు సమాచా రం అందింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మావోయిస్టుల కుట్రలను పోలీసులు భగ్నం చేసిన, ఇటీవల పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరగడం, వదుల సంఖ్యలో నక్సలైట్లు మరణించడంతో దాని ప్రభావం తెలంగాణపై పడకుండా వుండేందుకు పోలీసులు సరిహద్దు గ్రామాలు, అటవీ ప్రాంతాలలో భా రీగా కూంబింగ్ చేపట్టారు. గతంలో ఎన్నికల వేళ కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో పోలీసులను లక్ష్యం చేసుకుని మావోయిస్టులు రెండుసార్లు మందు పాతరలు పేల్చారు. అయితే వీటి నుంచి పోలీసులు సురక్షితంగా తప్పించుకున్నారు. ఇదే సమయంలో పలువురు మావోయిస్టులు కల్వర్టులు, రోడ్లను పేల్చివేయగా ఆ సమయంలో ఎవ రూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గత అసెంబ్లీ ఎన్నికల వేళ పోలింగ్ ముందుగానే ముగించడం తెలిసిందే.

పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని పోలీసు శాఖ భావిస్తోంది. ఇదే సమయంలో ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ఎన్నికలు ముగిసే వరకు కూంబింగ్ చేపట్టాలని అక్కడి పోలీసులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే పారా మిలటరీ బలగాలు, గ్రే హౌండ్స్ బలగాలను మోహరించారు.

# ఈ యేడాది ఫీజు భారం భరించాల్సిందే..

### ఫీజు నియంత్రణ చట్టం ఈ యేడాది రావడం కష్టం

### జూన్ 6 వరకు ఎన్నికల కోడ్ అమలు

### ప్రైమరీకే లక్షల్లో ఫీజులు.. పుస్తకాలు, బట్టలు స్కూల్‌లోనే కొనాలి

### భారంగా మారుతున్న పాఠశాల విద్య

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులు ఈ ఏడాది 2024–25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజుభారం భరించక తప్పని పరిస్థితి. ఈ ఏడాది ఫీజుల నియంత్రణ చట్టం చేసే అవకాశం లేదు. అందుకు కారణం ఈ నెల 13న రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉండగా.. జూన్ 4న లెక్కింపు చేపట్టనున్నారు. జూన్ 6 వరకు ఎన్నికల కోడ్ కొనసాగనుంది. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని ప్రభుత్వం భావించినా.. అందుకు ప్రాసెస్ చేయడానికి కనీసం మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుంది. అంటే జూన్ నుంచి ప్రాసెస్ ప్రారంభించినా.. అసెంబ్లీలో చర్చించి బిల్లు పాస్ చేయించి.. చట్టం చేయడానికి మూడు, నాలుగు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. అంటే ఈ లోపు విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుండగా.. పాఠశాలలు జూన్ 12 నుంచి ప్రారంభం అవుతాయి. కోడ్ ముగిసిన వారం రోజుల్లోనే పాఠశాలలు ప్రారంభం అవుతాయి కాబట్టి ఫీజుల నియంత్రణకు ఈ ఏడాది ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశం లేకుండా ఉన్న పరిస్థితులు ఉన్నాయి. అయితే ఇప్పటికే ఫీజు నియంత్రణ కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమిటీని ఏర్పాటు చేయడం.. కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది. నివేదికపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో.. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజులను ప్రతి ఏడాది పెంచుతూనే ఉన్నారు. ఇక స్కూల్ రేంజ్‌ను బట్టి ఫీజుల పెంపు ఉంటుంది. సాధారణ ప్రైవేటు స్కూల్స్ 10 నుంచి 15 శాతం ఫీజులు పెంచుతుంటే.. కార్పొరేట్, సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ స్కూల్స్ 40 శాతం నుంచి 60 శాతం వరకు పెంచుతున్నాయి. రానున్న 2024–25 విద్యా సంవత్సరానికి అప్పుడే ఫీజులను పెంచుతూ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ నిర్ణయం తీసుకున్నాయి. సాధారణ ప్రైవేటు పాఠశాలలు 15 శాతం నుంచి 20 శాతం వరకు ఫీజులను పెంచగా.. కార్పొరేట్ స్కూల్స్ అయితే ఏకంగా 40 శాతం నుంచి 50 శాతం వరకు పెంచేశాయి. పెరిగిన ఫీజులను చెల్లించలేక ప్రైవేటు స్కూల్స్‌లో చదువును మానలేక.. రాష్ట్రంలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్లేస్కూల్, ఎల్‌కేజీ, యూకేజీ, మొదటి తరగతి నుంచి 10వ తరతి వరకు డొనేషన్లు, అభివృద్ధి ఛార్జీలు, ఫీజులతోతోపాటు పుస్తకాలు, యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టులు కొనాలంటూ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఫీజుల భారాన్ని మోపుతున్నాయి. ఫీజుల పెంపుకు నిర్ణీత ప్రాతిపదిక అంటూ ఏదీ లేకపోవడంతో ఫీజులను పెంచుతున్నారు. ఫీజులను పెంచడమే కాకుండా.. విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, బూట్లు, బెల్టులు కూడా అక్కడే కొనాలని షరతు పెడుతున్నారు. బుక్స్,నోట్‌బుక్కులు అంటేస్కూల్స్‌లో కొనుక్కోవచ్చు..కానీ బ్యాగు లు, బూట్లు, బెల్టులు కూడా అక్కడే కొనాలని చెబుతున్నారు. బయ ట తక్కువధరకు దొరికేవాటిని ఎక్కువ ధరలు పెట్టి స్కూల్ లోనే కొనుక్కోవలసినఆగత్యాన్నిస్కూల్ యాజమాన్యాలు సృష్టిస్తున్నాయి.

**ఫీజుల నియంత్రణకు కమిటీ..:** రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే 2019లో తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజామాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15 శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని.... 15 శాతం లోపు.. ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టం ప్రకారం పెంచుకోవచ్చనేది కమిటీ ప్రతిపాదన. దీనిపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో.. కమిటీ నివేదికను సమర్పించడానికి ప్రభుత్వం కాలపరిమితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను 2022లో ప్రభుత్వానికి సమర్పించింది. ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రైవేటు స్కూల్స్ ప్రతి ఏడాది కనీసం 10 శాతంకి తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నాయి. 2024–25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు.

# అసలు ఏ రోజైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నావా?

### టిడిపిలో ఉండి ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్


### ఆర్ఆర్ టాక్స్ పేరుతో ఢిల్లీకి సూట్ కేసులు పంపుతున్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏనే ఇటలీది, ఐఎన్‌సి అంటేనే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అనేక రకాలుగా రాజ్యాంగం పట్ల దాడి చేసిందన్నాను. రాజ్యాంగ రూపకల్పన చేసిన అంబేడ్కర్‌ను అవమానపరిచార న్నారు. పత్రికల్లో, టీవీల్లో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు దిగజారుతున్నాయనేది ప్రజలకు అర్ధమవుతుందన్నారు. గత వారం రోజుల నుంచి ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందన్నారు. పూర్తిగా అహంకారపూరితంగా వ్యవ హరి స్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఎన్నికల వేళ తలపై గాడిదగుడ్డును పెట్టుకుని ఊరేగుతున్నారన్నారు. గాడిదగుడ్డును తలపై పెట్టుకుని ఐదు నెలల పాలనలో తాను ప్రజలకు ఇచ్చేది ఇదేనంటూ ప్రజలకు వివరిస్తున్నాడన్నారు. ఎన్నికలకు వెళ్లేటప్పుడు ఏ పార్టీ అయినా ప్రజలకు చేసిన పనులను, చేయాల్సి న పనులను వివరిస్తుందన్నా దన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేశార న్నారు. మళ్లీ ఆగస్టు 15న రుణమాఫీ అంటూ ఊదరగొడుతున్నారన్నారు. గుజరాత్ పెత్తనం అంటూ మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి, అసలు ఏ రోజైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నావా? అంటూ ప్రశ్నించారు. టిడిపిలో ఉంటూ ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. ఇక్కడుంటే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బిజెపి పౌరుషం చాలు అన్నారు. తెలంగాణ ప్రజలు సొమ్మును కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ బాసులకు తాకట్టు పెడుతున్నారన్నారు. ఆర్ఆర్ టాక్స్ పేరుతో ఢిల్లీలో సూట్ కేసులు పంపుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి పట్ల కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి అవలం బిస్తుందన్నారు. బిఆర్ఎస్–కాంగ్రెస్ రాజకీయ డ్రామా కార్యక్ర మాలు సమాంతరం నడుస్తున్నారన్నాయన్నారు.

**బిజెపిలో చేరికలు:** రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా తూరు నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నేతలు బిజెపిలో చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్ కల్పతో పాటు పలువురు నేతలు పార్టీలో చేరారు. వారికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని సాధరంగా ఆహ్వానించారు.

# చేపాక్‌లో చేతులెత్తేసిన చెన్నై సూపర్‌కింగ్స్

### ఏడు వికెట్ల తేడాతో గెలిచిన పంజాబ్‌కింగ్స్





**చెన్నై, మే 1:** సొంతమైదానంలో చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఘోరపరాభవం ఎదురయింది. స్వల్పలక్ష్యాన్ని కట్టడిచేయడంలో విఫలం అయింది. ఐపిఎల్ 17వ సీజన్‌లో 49వ మ్యాచ్‌గాజరిగిన సిఎస్కే, పంజాబ్‌కింగ్స్ జట్ల మ్యాచ్‌లో 13 బంతులు మిగిలి ఉండగానే పంజాబ్‌జట్టు ఏడు వికెట్ల తేడాతో చెన్నై జట్టుపై గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన సిఎస్కే ఏడు వికెట్లనష్టానికి 162 పరుగులుచేసి ప్రత్యర్థికి 163 పరుగుల లక్ష్యం విధించింది. దీనితో బ్యాటింగ్‌చేపట్టిన పంజాబ్‌కింగ్స్ ఆచితూచి ఆడుతూ ప్రతి అడుగూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ బ్యాటింగ్‌ను పూర్తిచేసారు. చివరకు 17.5 ఓవర్లలోనే విజయం సాధించగలిగింది. కాగా ఐపిఎల్ ప్లే ఆఫ్స్ రేసులోకి పంజాబ్‌కింగ్స్ చేరింది. నాలుగోస్థానం కోసం మూడు జట్లమధ్య పోటీ ఉంది. ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగు పరుచుకోవాలంటే తప్పక గెలవాల్సి న మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఓడిపోవడం అభిమానులను నిరాశపరిచింది. చేపాక్‌లో పంజాబ్‌కింగ్స్ విజయభేరి మోగించింది. ఈసీజన్‌లో పది మానయచ్‌లు ఆడిన ఐదో పరాజయం నమోదుచేసింది. లక్ష్యసాధనలో పంజాబ్ జట్టు సులువుగా పరుగులు రాబట్టింది. ఓపెనర్‌ప్రభ్ సిమ్రాన్‌సింగ్ 13 పరుగులకే ఔట్ అయినా మరో ఓపెనర్ జానీ బెయిర్‌స్టో 30 బంతుల్లో 46 పరుగులుచేసాడు. రిలీరూసో 23 బంతుల్లో 43పరుగులుచేసి రాణించారు. సాధించాల్సి న లక్ష్యం కూడా తక్కువగా ఉండటంతో పంజాబ్‌కింగ్స్ దూసుకుపోయింది. శశాంక్‌సింగ్ 25, శామ్‌కరన్ 26పరుగులుచేసి కొంతమేర జట్టు విజయానికి తోడ్పడ్డారు. జట్టులో శశాంక్‌సింగ్ 25 తో నాటౌట్‌గా నిలిచాడు. జతగా రస్సో కూడా దంచికొట్టాడు. 12వ ఓవర్ చివరి బంతికి శార్దూల్ ఆతడిని బౌల్డ్‌చేసాడు. అప్పటికీ మూడు వికెట్లు పడినా మ్యాచ్ పంజాబ్‌చేతుల్లోనే ఉంది. విక్టరీకి రన్‌రేటు ఆరులోపే ఉండటంతో కెప్టెన్ సామ్‌కరన్ 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలి చాడు. శశాంక్‌జతకలిసి తొట్రుపాటు లేకుండాఆడారు. రెడ్డ బంతుల్ని బౌండరీ దాటిస్తూ చెన్నైఇ ఓటమి అంచున నిలిపారు. ముస్తాఫిజుర్ మెయిడిన్ ఓవర్ వేయడంతో పంజాబ్ డగౌట్‌లో కొంత ఆందోళన కనిపించింది. కానీ కొత్త బంతి తీసుకున్న మొయిన్ అలీ రన్స్ ఇచ్చాడు. ఇకగ్లీసన్ వేసిన 18వ ఓవర్‌లో శామ్‌కరన్ బౌండరీ బాదగా శశాంక్ రెండుపరుగులుతీసి పంజాబ్‌కు ఏడు వికెట్ల విక్టరీని తెచ్చాడు. ఇక సొంతగడ్డపై గతమ్యాచ్‌లో 200 కొట్టిన సీఎస్కే ఈసారి తడబడింది పంజాబ్ బౌలర్ల ధాటికి టాపార్డర్ బ్యాటర్లు చేతులెత్తేసారు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 62 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసాడు. పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 55 పరుగులుకొట్టిన సిఎస్కేను స్పిన్నర్ హర్‌ప్రీత్‌బ్రర్ దెబ్బకొట్టాడు. ఒకే ఓవర్‌లో బిగ్ హిట్టర్లు అజింక్యా రహానె 29పరుగులుచేస్తే శివందూబే ఇద్దరినీ పంజాబ్ బౌలర్ వెనక్కిపంపించాడు. తర్వాత వచ్చిన రవీంద్రజడేజాను రెండు పరుగులతోనే రాహుల్ చాహర్ ఎల్బీగా వెనక్కిపంపి సిఎస్కేను మరింత కష్టాల్లోకి నెట్టాడు. 70 పరుగులకే నాలుగు వికెట్లు పడిన జట్టును సమీర్ రిజ్వీ 21పరుగులతోకలిసి గైక్వాడ్ ఆదుకున్నాడు. దాంతో నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 162 పరుగులుచేసి 163 పరుగుల లక్ష్యం విధించింది.

# కోవిషీల్డ్ దుష్ఫలితాలపై సుప్రీంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం



**న్యూఢిల్లీ,మే 1:** కొవిడ్ వ్యాక్సి న్ కోవిషీల్డ్ వినియోగంతో వచ్చిన దుష్ఫలితాలపై లోతుగా అధ్యయనం చేయాలని, ఇందుకోసం వైద్యరంగానికిచెందినిపుణులను కమిటీవేసి అధ్యయనం జరిపించేందుకు ఆదేశాలివ్వాలనికోరుతూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం నమోదయింది. న్యాయవాది విశాల్ తివారి తన పిటిషన్‌లో నిపుణుల ప్యానెల్‌ను ఏర్పాటుచేయిం చాలని కోరారు. ఆస్ట్రాజెనెకా కోవిషీల్డ్ వ్యాక్సి న్, వాటిదుష్పరిణామాలు వంటివాటిని మొత్తం ఈకమిటీ అధ్యయనంచేసేందుకు ఆదేశాలివ్వా లని కోరారు. యుకె కోర్టులో ఆస్ట్రాజెనెకా తమ వ్యాక్సి న్ వినియోగం వల్ల కొన్ని అరుదైన సంఘటనలు న్నాయని, రక్తం గడ్డకట్టినట్లు అత్యంత తక్కువ కేసులు వచ్చినట్లు తెలిపారు. దీన్నిబట్టిచూస్తే ఈ వ్యాక్సి న్ ఆరోగ్యానికి హానిచేస్తోందని, కంపెనీ నేరానికి పాల్పడిందని, కల్తీ కరోనా వ్యాక్సి న్‌ను సరఫరాచేసే ఏసంస్థ లేదా ఏవ్యక్తిపైనా అయినా నేరంకింద కేసునమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరారు. ఈవ్యాక్సి న్ సైడ్ ఎఫెక్ట్స్ వల్ల మృతిచెందినందుకుగాను ఆ కుటుం బానికి పరిహారం కూడా అందేటట్లు ఆదేశాలివ్వాలనికోరారు. గురువారం ఈ పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు రానున్నది. బ్రిటన్‌కోర్టులో దాఖలయిన ఒక వ్యాజ్యంలో అత్యంత అరుదైన కేసులు మాత్రమే నమోదయ్యాయని, రక్తం గడ్డకట్టినట్లు వచ్చిన ఫిర్యాదులు అతితక్కువ మాత్రమేనని అఫిడ విట్ దాఖలుచేసింది. మరోవైపు కరోనా అనంతరం వ్యాక్సి నేషన్ జరిగిన కేసుల్లో వస్తున్న గుండెపోటు కేసులపైనా కేంద్రం అప్రమత్తంచేస్తూ చర్యలకు ఆదేశించిన సంగతి తెలిసిందే.

## కేన్సర్ బాధితుడికి జాక్‌పాట్ ..లాటరీలో 10వేల కోట్లు !

**లావోస్,మే 1:**క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ వ్యక్తి జాక్‌పాట్ కొట్టేశాడు. లాటరీలో ఏకంగా రూ.10వేల కోట్లకు పైగా గెలుచుకున్నాడు. క్యాన్సర్‌తో పోరాడుతున్న ఓ వ్యక్తి అదృష్టం వరించింది.పవర్ బాల్ లాటరీ గేమ్‌లోభారీ జాక్‌పాట్‌ను సొంతం చేసుకున్నాడు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్లను గెలుచుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. లావోస్‌కు చెందిన 46 ఏళ్ల చెంగ్‌సైఫాన్ కొన్నాళ్ల క్రితం అమెరికాకు వలస వచ్చారు. ఆయన కొన్నేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఏనిమిదేళ్లుగా కీమోథెరపీ చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పవర్‌బాల్ లాటరీ చెంగ్ టిక్కెట్లు కొనుగోలు చేశారు. ఇటీవల నిర్వహించిన ఈ డ్రాలో ఒక్క టిక్కెట్ మొత్తం ఐదు నంబర్లు (22, 27, 44,52,69)తో సరిపోలిందని .. దీని విలు 1.3 బిలియయన్ డాలర్లు (రూ. 10వేల 842కోట్లకు పైగా) అని లాటరీ నిర్వాహకులు వెల్లడించారు.టాక్స్ భాగంలో 422 మిలియన్లు తగ్గించి మిగిలిన మొత్తాన్ని అతనికి చెల్లిస్తారు. లాటరీలో ఈ భారీ మొత్తాన్ని గెలుచుకోవడంపై చెంగ్ ఆనందం వ్యక్తం చేశారు. టికెట్లు కొనేందుకు సాయం చేసిన తన భార్య స్నేహితుడితో ఈ డబ్బు పంచుకుంటానని తెలిపారు.మెరుగైన చికిత్స కోసం వినియోగిస్తానంటూ పేర్కొన్నారు. పవర్‌బాల్ చరిత్రలో ఇది నాల్గవ అతిపెద్ద లాటరీ అని నిర్వాహకులు వెల్లడించారు.

## తమిళనాడు క్వారీలో భారీ పేలుడు.. ముగ్గురు మృతి

**చెన్నై, మే 3:** తమిళనాడు విరుధ్‌నగర్ జిల్లాలోని కరియపట్టి సమీపంలోని క్వారీలో బుధవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. జిల్లాల అగ్నిమాపకశాఖ అధికారులు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పుడు దీనికి సంమబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దీనిలో ఒక తెల్లటి భవనం వద్ద భారీ పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. దీనిలో క్వారీకి సంబంధించిన పేలుడు పదార్థాలను భద్రపరిచినట్లు అనుమానిస్తున్నారు. శకలాల్లో పేలుడు పదార్థాల ఆనవాళ్లను అధికారులు సేకరిస్తు న్నారు. ఇక్కడి క్వారీపై స్థానికులు కొన్నేళ్లుగా ఫిర్యాదులు చేస్తున్నారు. దీనిలో కనీసం భద్రతా ప్రమాణాలను పాటించడంలేదని ఆరోపిస్తున్నారు. ఇక్కడికి వచ్చే ఓవర్‌లోడ్ ట్రక్కుల కారణంగా చాలా ప్రమాదాలు జరిగినట్లు చెబుతున్నారు. ఈ పేలుడు ఘటనకు కొన్నాళ్ల ముందే క్వారీని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే జిల్లాలోని టపాసుల తయారీ కేంద్రంలో ప్రమాదం జరిగి 10మంది మరణించారు. నాడు కెమికల్ మిక్స్ యూనిట్‌లో ఇది చోటు చేసుకొంది.

## చైనాలో కుంగిన రోడ్డు .. 19 మంది మృతి



**బీజింగ్, మే 1:** దక్షిణ చైనాలోని గ్యాంగ్‌డాంగ్ రాష్ట్రంలో బుధవారం ఓ హైవే రోడ్డులో కొంత భాగం కుప్పకూలి పోవడంతో 19మంది మృతి చెందారు. స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లోని మీజౌ, డాబు కౌంటీ నగరాల మధ్య ఉన్న రోడ్డులో కొంత భాగం బుధవారం తెల్లవారు జామున 2.10 గంటల ప్రాంతంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న 18 వాహనాల్లోని 49 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడానడరు. వెంటనే స్పందించిన స్థానికులు, అధికారులు దాదాపు 500 మంది సిబ్బందితో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. క్షయగాత్రులను ఆసుపత్రికి తరలించగా వారిలో 19మంది మృతి చెందారు. మరో ముప్పై మంది తీవ్రంగా గాయపడడంతో వారికి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు లెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డ్ అయ్యాయి. వీడియోలో ఆకస్మాత్తుగా రోడ్డు నెలలోకి దిగబడి పోవడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలు లోతైన గోతిలో పడిపోయాయి. అందులోంచి మంటలు, పొగలు వస్తున్నట్లుగా కనిస్తుంది. రహదారి కుప్పకూలడానికి గల కారణాన్ని పేర్కొనలేదు. గ్యాంగ్‌డాంగ్ ప్రాంతంలో ఇటీవల విపరీతమైన వాతావరణ మార్పులు, వరదలు, సుడిగాలులు సంభవించడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకొని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

## గుర్తుంచుకోండి..ఓట్లు పడకపోతే విద్యుత్ కట్..



### ఓటర్లకు ఖగ్‌వాడ్ ఎమ్మెల్యే హెచ్చరికలు

**బెంగళూరు, మే 1:** సార్వత్రిక ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థిని గెలిపించకపోతే మీ ఇళ్లకు ఇకపై కరెంట్ కట్‌చేస్తాం. నేను చెప్పానంటే అదే మాటపై నిలబడతా. గుర్తుంచుకొండి అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఓటర్లను హెచ్చరించిన విడియో ఇపుడు కాంగ్రెస్ పార్టీనిఇరుకునపెట్టింది. చిక్కోడి లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న ఖగ్‌వాడ్ శాసనసభ్యుడు రాజుఖగే బెలగావి జిల్లాలో ఓటర్లనుద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలుచేసారు. వెనువెంటనే ఈ విడియో వైరల్ కావడం బిజెపికి ప్రధాన విమర్శనాస్త్రంగా లభించింది. కొన్ని ప్రాం తాల్లో నాకు తక్కువ ఓట్లు వచ్చాయి. షాపురాను మరిచిపోదాం. నేను ఆప్రాంతంపై ఎక్కువ మాటా ్డడను. మనకు ఈ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు రాకపోతే మీ విద్యుత్ కనెక్షన్‌మాత్రం కట్ అవుతుంది. అది ఎంతమాత్రం జరగడం నాకిష్టంలేదు. గుర్తుంచుకోండి నేను ఒక మాట చెప్పానంటే మాట తప్పను అంటూ ఖగే కన్నడభాషలో ఓటర్లను హెచ్చరిస్తున్నట్లు విడియోలో ఉంది. వాస్తవానికి గతనెల 26వ తేదీనే ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరిగింది. 28 స్థానాలు ఆరోజు పోలింగ్ జరిగింది. మిగిలివాటికి ఈనెల 7వ తేదీ జరుగుతోంది. అయితే ఖగే హెచ్చరిస్తున్న విడియో ఎప్పుడు జరిగిందన్న వివరాలు మాత్రం లేవు. బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ ప్రేమదుకాణం బదులుగా కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద బెదిరింపుల భాయిజాన్‌లు వచ్చేసారని విమర్శించారు.

## కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటరన దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటీషన్‌ను ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంలో తెలంగాణ రాజకీ యాల్లో కలకలం మొదలైంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి... అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నాయకుడు కెపి వివేకానంద హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్5కి వాయిదా వేసింది.

## మోడీ ప్రభుత్వం బడా కార్పొరేటర్లకు పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాల మాఫీ

### మాఫీ చేయలేదని నిరూపిస్తే రాజీనామా చేస్తా: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** బడా కార్పొరేట్లు అయినా అదానీ, అంబానీలకు పద్నాలు గున్నర లక్షల కోట్ల రుణాలను మోడీ మాఫీ చేయలేదని... ఇదే బండి సంజయ్, కిషన్‌రెడ్డి రుజువు చేస్తే రేపే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తరాక రామారావు సవాల్ విసిరారు. మేడే సందర్భంగా తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మాట్లాడారు. 2019 మార్చిలో కరోనా వచ్చింది,. అప్పుడు దేశమంతా అల్లకల్లోలం రవాణా సౌకర్యాలు స్తంభించిపోయిన పరిస్థితి పిల్లలను ఎత్తుకుని,సూట్ కేసుల మీద పిల్లలను కూర్చోబెట్టుకొని హైవేల మీద వెళ్లిన పరిస్థితి ఆ రోజులు మరిచిపోవద్దన్నారు. ఆనాడు మోడీ కార్మికులను పట్టించుకో లేదని, రైళ్లు,బస్సులు పెట్టమంటే చలనం లేదని, హృదయం లేని మినిషి నరేంద్రమోడీ, కార్మికులను, కర్షకులను మోడీ చావగొట్టిండని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ పదేళ్లలో సెస్‌ల పేరు మీద రూ.30లక్షల కోట్లు వసూలు చేశాడని, ప్రతి రోజు సుంకం కడుతున్నామన్నారు. 2014లో మోడీ ప్రధాని అయ్యే నాటికి ముడి చమురు బ్యారల్ ధర 100 డాలర్లు కాగా, ఇప్పుడు 84 డాలర్లుగా ఉందని, కానీ మన వద్ద చమురు ధరలు పెరిగాయన్నారు. కానీ మోడీ మాత్రం పన్నుల మీద పన్నులు వేసి రూ.30లక్షల కోట్లు వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ‘పుష్ప-2’ నుంచి నేడు పుష్ప... పుష్పరాజ్.. లిరికల్ వీడియో

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రం ‘పుష్ప-2’ ది రూల్... పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవటమే ఇందుకు కారణం. ఈచిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇక ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి తాజాగా అప్‌డేట్ వచ్చింది.. గురువారం సాయంత్రం 5.04 గంటలకు పుష్ప.. పుష్ప... పుష్ప... పుష్పరాజ్ అనే తొలి లిరికల్ వీడియోను రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో కూడ విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన పోస్టర్ మేకర్స్ రిలీజ్ చేశారు. ఐకాన్‌స్టార్ పూర్తి మాస్‌గెటప్‌లో నడుస్తూ కన్పించారు.. ఈచిత్రంలో భారీ అంచనాలు ఏర్పడాయనే సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు 1న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈచిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా విడుదల చేస్తున్నారు.




న్యూ ఫొటో లుక్: రాశీసింగ్

## ‘దేవకీ నందన వాసుదేవ’



హీరో..చిత్రంతో సక్సెస్‌ఫుల్‌గా ఎంట్రీ ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో ‘దేవకీ నందన వాసుదేవ’ చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు.. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలా గులు రాస్తున్నారు.. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. ఫస్ట్‌సింగిల్ ఏమయ్యిందే.. ప్రోమోను విడుదల చేశారు.. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈపాటలో అశోక్ గల్లా, వారణాసి మానస అందంగా కన్పించారు..

**కామెడీ కింగ్ ‘అల్లరి’ నరేష్ తాజా చిత్రం ‘ఆ ఒక్కటీ అడక్కు’. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో డైలాగ్‌రైటర్ అబ్బూరి రవి మీడియాతో మాట్లాడారు.**



## ‘ఆ ఒక్కటీ అడక్కు’ అందరికీ కనెక్ట్ అవుతుంది:

**ఇలాంటి కథ చేయటానికి స్ఫూర్తినిచ్చి అంశాలేంటి?**
ఈ కథ దర్శకుడు మల్లి గారిది. ప్రతి ఒక్కరి జీవితంలో సెటల్ అవ్వటం అంటే ఉద్యోగం రావటం, పెళ్లి కావటం, అయితే ఇపుడు పెళ్లి విషయంలో యావరేజ్ ఏజ్ మారిపోయింది.. ఒక పుడు 20 ఏళ్ల వచ్చినతర్వా చేసుకునేవారు. ఇపుడు ఎపుడు చేసుకుంటారో ఎవరికీ తెలియదు.. అందరూ సెటిల్‌మెంట్ గురించే మాట్లాడతారు.. ఈసినిమా లో ఒక మాట ఉంటుంది.. సెటిల్‌మెంట్ అంటే ఉద్యోగం పెళ్లికాదు. మనకి ఒక అవసరం వచ్చినపుడు పక్కవాడి దగ్గర చేయి చాచకపోవటం.. ఇపుడు కొన్నిటికి అర్థాలు మారిపోయాయి. పెళ్లి అనేది పూర్తిగా శాస్త్రోక్త మైంది.. పెళ్లిలో జీలకర్ర, బెల్లం పెట్టటం వెనుక సైన్స్ ఉంది. జీలకర్ర బెల్లంలో ఎలక్ట్రసిటీ ప్రవహిస్తుంది. ఇద్దరి ఎనర్జిని బ్యాలెన్స్ చేసే ప్రక్రియ అది.. సమయలో ఆత్మస్థానాన్ని చూడమని చెబుతారు.. శాస్త్రం ఉన్న పెళ్లిని లెక్కలేకుండా చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం.
**ఇందులో పెళ్లి గురించి ఎలాంటి అంశాలు చెప్పబోతున్నారు?** పెళ్లి పవిత్రమైంది.. ఒకపుడు ఇంట్లో పెళ్లిచూపులు జరిగేవి.. ఇట్లో సాంఘిక పరిస్థితులు తెలిసేవి.. కుటుంబం గురించి అర్థమవుతుంది. ఇపుడు చాలా వరకు హోటల్స్‌లో పెళ్లిచూపులు జరగటం, సోషల్‌మీడియా రీల్స్ చూసి పెళ్లిచూపులు చూసుకునే సందర్భాలు రావంతో అసలు పరిస్థితులు అర్థం కావటం లేదు.
**హీరో అల్లరి నరేష్ గురించి?** నరేష్‌గారు అన్నీఅద్భుతంగా చేయగలరు.. కాకపోతే మనంఎక్కువ ఆయనలో అల్లరిని ఇష్టపడ్డాం.. ఈసినిమా నరేష్‌గారి జోనర్.
**నిర్మాత గురించి చెప్పండి?** రాజీవ్‌గారికి పెద్ద యానిమేషన్ కంపెనీ ఉంది. దాదాపు 600 పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. ఆయన ఆఫీస్‌కి వెళ్లి చూశాను. చాలాసింపుల్‌గా ఉంటారు. ఆయన బ్యానర్‌కు మంచి జరగాలని ఎపుడూ కోరుకుంటాను. ఆయన మనిషిని మనిషిలా ట్రీట్ చేస్తారు. అలాంటి వ్యక్తులు పరిశ్రమలో నిలబడాలని కోరుకుంటున్నాను.

## ‘ప్రసన్నవదనం’ యూనిక్ కాన్సెప్ట్ మూవీ



సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ ‘ప్రసన్నవదనం’. సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వైకె దర్శకత్వం వహిస్తున్నారు. జెఎస్ మణి కంఠ, టిఆర్ ప్రసాదరెడ్డి నిర్మిస్తున్నారు.పాయల్ రాధాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం మే3 విడుదలకానుంది. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది..హీరో సుహాస్ మాట్లాడుతూ, ఫస్ట్ కాపీ చూశామని, సినిమావెయ్యి రెట్లు బ్లాక్‌బస్టర్.. అన్నారు. ఇందులో అనుమానం లేదన్నారు. చాలా నమ్మకంతో ఉన్నామని చెప్పారు. ప్రేక్షకులకుమంచి అనుభూతి నిచ్చే సినిమా అన్నారు.. పాయల్ రాధాకృష్ణ, నిర్మాత ప్రసాద్‌రెడ్డి, నిర్మాత జెఎస్ మణికంఠ మాట్లాడుతూ, మే3న విడుదల చేస్తున్నామని అన్నారు..




## భర్త బర్త్‌డేకు అద్భుత కానుక

కోలీవుడ్ స్టార్ జోడీ అజిత్-షాలిని.. వీరి ప్రేమైక జీవనంతో అభిమానులకు ఎంతో స్ఫూర్తిదా యకంగా నిలిచారనే సంగతి తెలిసిందే. అజిత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు షాలిని అద్భుతమైన డుకాటీ కార్ బహుమతిగా అందించారు..ఈ కానుకకు సంబంధించిన ఫొటోలు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి. సోషల్‌మీడియాలో దీనిపై చర్చ సాగుతోందఇ. ఇదిలా ఉండగా అజిత్ నటించిన తాజా చిత్రం ‘తునివు’ బాక్సాఫీసువద్ద భారీ ఓపెనింగ్‌లు సాధించిన సంగతి విదితమే. ప్రస్తుతం విదా ముయార్చి చిత్రాల్లో బిజీగా ఉన్నారు.

## ఆర్ట్ మేకర్స్ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం

ఇండస్ట్రీలో నూతన దర్శకులు, నిర్మాతలు తీస్తున్న చిత్రాలు విజయం సాధిస్తున్నాయి. కాన్సెప్ట్,కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువుగా సక్సెస్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్ట్ మేకర్స్ సమర్పణలో మద్దుల మదన్‌కుమార్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సౌజన్య కావూరి నిర్మిస్తున్న ఈ మొదటి ప్రాజెక్టు ప్రొడక్షన్ నెం.1కు సంబంధించిన పూజా కార్యక్రమాలు



ఇటీవల మణికొండులోని శివాలయంలో జరిగాయి. ప్రముఖ రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్, విరాజ్అశ్విన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలో పూరణాపండ శ్రీనివాస్ మాట్లాడుతూ, కొత్తతరంలో కూడ ఎందరో ప్రతిభా సామర్థ్యాలతో అద్భుతాలను ఆవిష్కరిస్తున్నారని అన్నారు. ముహూర్తపు సన్ని వేశానికి హీరో రవితేజ మహాదాస్యంపై ‘బేబీ’ ఫేమ్ విరాజ్ అశ్విన్ క్లాప్ ఇచ్చారు. పురాణ పండ కెమెరా స్విచ్చాన్ చేశారు. దియా, సంజీవ్ కోనేరు, వెంకట్ రమణారెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## బ్యూటీ లైవ్ పెర్ఫామెన్స్



హాట్ బ్యూటీ ఆండ్రియో జర్మేనియా... నటిగా తెరపై వచ్చినప్పటి నుంచి తనలో హాట్ యాంగిల్ వెండితెరపై హైలెట్‌గా ఉంటూ వచ్చింది. తాజాగా ఈ భామ ఊహించని రీతిలో లైవ్ పెర్ఫామెన్స్ ఇచ్చింది. దీనికి సంబంధించిన ఒక స్నాప్ ఇపుడు అంతర్జాలంలో వైరలై కూర్చుంది.. ఆండ్రియో హాట్ పెర్ఫామెన్స్‌కు అంతా ఫిదా అయ్యారు.. ఓ రేంజ్‌లో అమ్మడు వలపులబాణం వేసి కుర్రకారును ఒకింత లాక్ చేసేసింది. ఆకుపచ్చఫ్రాక్‌లో మ్యాచింగ్ టాప్‌లో పింక్ రంగు బ్లౌజ్‌లో మెరిసింది.. మైకు పట్టుకుని పాడుతుంటే కుర్రకారు రచ్చరచ్చ చేసేశారు.

# చెలి

## మహిళలకు రక్షణ కల్పిస్తూ ..



చెన్నై డాక్టర్ ఎం.జి.రామచంద్రన్ సెంట్రల్ మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ప్లాట్‌ఫాంపై అప్పటివరకు నిలబడి ఉన్న ఓ అమ్మాయి. ఆగిన రైల్లోకి ఎక్కింది. ఆమెనే అనుసరిస్తున్న ఒక ఆకతాయి కుర్రాడు ఊహించనంత వేగంగా ఎక్కాడు. ఆ తరవాత ఆ అమ్మాయిని వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు. అంతగా జనం ఎక్కని ఆ పెట్టెలో ఆ అమ్మాయికి భయంతో ఏం చేయాలో తోచలేదు. అంతలో నలుపు రంగు యూనిఫాం, స్పోర్ట్స్ క్యాప్, చేతిలో లాఠీతో వేగంగా ఒకామె అక్కడికొచ్చింది. క్షణాల్లో ఆ ఆకతాయి చేతులు రెండింటినీ వెనక్కిలాగి పట్టా, పోలీసులకు సమాచారాన్నిచ్చింది. ఆమె మరెవరో కాదు. దేశంలోనే తొలిసారిగా చెన్నై మెట్రో ప్రారంభించిన పిక్ స్క్వాడ్ సభ్యురాలు. తమిళనాడులోని చెన్నై మెట్రోస్టేషన్లలో ఈ విమెన్ స్క్వాడ్ నిఘా చేపడుతూ.. మహిళలకు రక్షణ కల్పిస్తోంది. పింక్ స్క్వాడ్‌లోని 23 మంది మహిళలు మార్షల్‌ఆర్ట్స్‌లో ఆరితేరారు. ఆత్మరక్షణతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌లోనూ వీరంతా శిక్షణ పొందారు. సెంట్రల్, అరిజ్ఞర్ అన్నా ఆలందూర్, ఎయిర్‌పోర్ట్ మెట్రో స్టేషన్లలో మహిళలపట్ల ఎటువంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా, ఈవ్ టీజింగ్‌కు గురికాకుండా ఈ స్క్వాడ్ కాపలా కాస్తోంది. గృహిణిగా ఉన్న నేను ఇలా స్క్వాడ్‌లో ఒకరినవుతానని కలలో కూడా అనుకోలేదు. మెట్రో రైళ్లు, స్టేషన్లలో పెట్రోలింగ్ చేయాల్సిన బాధ్యత తీసుకోవడం సంతోషంగా ఉంది అంటుంది. ఈస్క్వాడ్‌లో ఒకరైన గోమతి. మహిళా ప్రయాణికులకు రక్షణగా మేమున్నామనే ధైర్యాన్నిస్తున్నాం అంటుంది మరొక సభ్యురాలు 21 ఏళ్ల అనిష్ నిషా. కరాటేలో బ్లాక్ బెల్ట్ తీసుకున్నా. ఎవరికి ఏ ఆపద వచ్చినా కాపాడటానికి సిద్ధంగా ఉంటా. రైలు పెట్టెలోకి అడుగుపెట్టిన వెంటనే నన్ను నేను పరిచయం చేసుకుంటా ఎవరిపైనైన అనుమానం వచ్చినా, ఆపద అనిపించినా తక్షణం మాకు సమాచారివ్వాలని సంబంధిత ఫోన్ నంబరు చెబుతా. మహిళలపట్ల ఎవరైనా అమానుష ప్రవర్తన, టీజింగ్ వంటివి జరగకుండా నిత్యం కాపలా కాయడం నా బాధ్యత అంటోందీమె. అలాగే ఈ స్క్వాడ్‌లోని మరో సభ్యురాలు మోనిషా కరాటే శిక్షకురాలు. చెన్నై నుంచి 54 కిలోమీటర్ల దూరం వరకూ ప్రయాణించే మెట్రో రైళ్లు నిత్యం రద్దీగా ఉంటాయి. నగరానికి దూరంగా ఉండే ఆలందూర్, ఎయిర్‌పోర్ట్ మెట్రోస్టేషన్ల వరకూ వెళ్లే మహిళా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే మా బాధ్యత. వాళ్ల కోసం మేమున్నామనే నమ్మకం అమ్మాయిలకు కలిగితే చాలు. వారంతా ఆత్మవిశ్వాసంతో తమ గమ్యానికి చేరుకుంటారు. అదే మా లక్ష్యమని చెబుతోంది మోనిషా. రోజూ లక్షలమంది ప్రయాణించే మెట్రోలో మహిళలకి తమకు రక్షణపరంగా ఇబ్బందులెదురవుతున్నాయని ఒక సర్వేలో తేలడమే ఈ పింక్‌స్క్వాడ్ ఏర్పాటుకు కారణమైంది. ఈ తరహా మేలు దేశావ్యాప్తం చేస్తే మహిళలంతా ధైర్యంగా ప్రయాణం చేయొచ్చు కదూ..

## వివేకంతో వ్యామోహం తగ్గుతుంది !




ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి ప్రేమ పేరుతోజీవితాన్ని పాడు చేసుకుంటున్నది. చిన్నప్పటి నుంచి డాక్టరు కావాలన్న లక్ష్యంతో బాగా చదువుతూ వచ్చింది. పదవతరగతిలో మంచి మార్కులు సాధించింది. ఇంటర్‌లో బైపిసి గ్రూపు తీసుకున్నది మెదటి ఏడాది బాగానే చదివింది. రెండవ సంవత్సరం ఒక అబ్బాయితో స్నేహం చేసింది. అతనితో తిరుగుతూ చదువులో వెనకబడింది. అయితే ఎలాగోలా ఇంటర్ పాస్ అయ్యింది. అయితే నీట్‌లో తగిన మార్కులు రాకపోవడంతో మెడిసిన్‌లో సీటు రాలేదు. ఈ దశలో ఆ అబ్బాయి మా అమ్మాయిని ఆదరించినట్టు నటించి ప్రేమలో దింపాడు. ఆమె అతని మోజులో పడి రెండు లక్షలవిలువైన బంగారు ఆభరణాలు ఇచ్చిది. ఆ విషయం తెలుసుకుని నిలదీయడంతో ఏదో కాకమ్మ కథలు చెప్పింది. మా కళ్లుకప్పి అతనితో వెళ్లిపోవడానికి సిద్ధపడింది. అయితే సకాలంలో మేము మేల్కోనడంలో ఇద్దరిని రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నాము. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ చేశారు. మా అమ్మాయి మారినట్టు నటించింది. అయినా ఫోన్ చేసి మాట్లాడటం మెసేజ్‌లు చేయడం చేసేది. మా అబ్బాయి ఆ విషయం పసికట్టి ఫోన్ లాగేసుకున్నాడు అందరం కలిసి తీవ్రంగా మందలించడంతో తిరిగి నీట్‌కు ప్రిపేర్ కావడానికి ఇష్ట పడింది.మే నెల 5 వ తేది పరీక్షలు ఉన్నాయి. పరీక్షలు రాసిన తరువాత అతనితో వెళ్ళిపోవడానికి సిద్ధపడుతున్నట్టు, అబ్బాయి మిత్రుల ద్వారా తెలిసింది. ఆ అబ్బాయి ఉత్తరప్రదేశ్, అక్కడ గంజాయి స్మగ్లింగ్ చేస్తు పట్టుబడి ఇక్కడికి వచ్చేశాడు. ఇప్పటికీ ఇద్దరు అమ్మాయిలను మోసం చేశాడని తెలిసింది. అయినా అతన్ని మంచి వాడని మా అమ్మాయి నమ్ముతోంది. ఈ దశలో ఆమె మనసుమార్చే మార్గం చెప్పండి.

- ఒక సోదరి విశాఖపట్నం.

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో వ్యామోహ లక్షణాలు ఉన్నాయి. సహజంగా కొందరిలో ఇంటి ప్రవర్తన కనిపిస్తుంది. పరిసరాల ప్రభావం, హార్మోన్ల ప్రేరణ ఇందుకు కారణంగా భావించాలి. కోర్కెలు స్థాయి పెరిగినపుడు వివేక విజ్ఞానం నశిస్తుంది.



దీనివల్ల లక్ష్యాన్ని కూడ విస్మరించి దారి తప్పి ప్రవరిస్తుంటారు. అయితే జీవితం పట్ల అవగాహన కల్పించి సామాజిక స్పృహ పెంచితే వివేకం కలుగుతుంది. వివేకం వ్యామోహానికి విరుగుడుగా పనిచేస్తుంది. అయితే హార్మోన్ల ప్రభావం ఎక్కువ అయితే మళ్ళీ వివేకం నశిస్తుంది.కాబట్టి మీ అమ్మాయి మానసిక, శారీరక పరిస్థితులు, దృక్పథం, ప్రవర్తనను గమనించి సరైన సలహాలు ఇవ్వాలి. భయ ం, అనుబంధం కూడా ఒక్కోసారి ఉపయోగపడుతుంది. తల్లిదండ్రులు అన్ని గమనించి సున్నితంగా మట్లాడటం కష్టం. కాబట్టి అనుభవం ఉన్న మానసిక నిపుణుని ద్వారా కౌన్సెలింగ్ చేయించడం మంచిది. సైకాలజిస్టు కొన్ని పద్ధతుల ద్వారా వివేకం కల్పించి ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు. మీ అమ్మాయి పట్ల తీవ్రంగా స్పందించడం మాని, సానుకూలంగా మార్చడానికి ప్రయత్నించండి.

వ్యథ

### చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు
★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు.

## ఉన్నది చాలును..



ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతున్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్‌కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వమయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు. అందులో ఒక అనుభవం: ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందేమోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందోళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్‌కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయలిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. 2,3 సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టుకుంది. అప్పుడు అర్థమైంది జయకర్‌కు. తాను ఒకవేళ ఆ సొమ్మును పొందినా, అది తన వద్ద నిలవదని. ఉన్నదానితో సంతృప్తి చెందితే చాలు అనేది సాయి బోధ.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

## కుండ నీళ్లే శ్రేష్ఠం !

**ఎండలు మండుతున్నాయి కదూ! ఈ వేడి నుంచి సేద తీరాలి. డీహైడ్రేషన్ బారిన పడకూడదంటే కుండీనళ్లు తాగాలి! ఎందుకంటారా..**

◆ కుండ నీళ్లలో సహజసిద్ధంగా పొటాసియం,కాల్షియం, మెగ్నీషియం, మొదలైనవి విడుదలై శరీరానికి మేలు చేస్తాయి.



◆ వేసవిలో వడదెబ్బ సాధారణ సమస్య. మట్టి కుండలోని ఖనిజాలు వడదెబ్బను నిరోధిస్తాయి.
◆. మనం తినే ఆహారం ఆమ్లంగా మారి శరీరంలో విషాన్ని సృష్టిస్తుంటుంది. ఆల్కలిన్ స్వభావం కలిగిన కుండ నీళ్ల దాన్ని నివారిస్తాయి. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.
◆ ప్లాస్టిక్ బాటిళ్లలోని ఫ్రిజ్ నీళ్లు హాని చేస్తాయి. రసాయనాల్లేని కుండనీరే శ్రేష్ఠం. ఈ నీటితో నాలుక తడారిపోవడం, కడుపులో మంట, అజీర్ణం లాంటి సమస్యలు తలెత్తవు.
◆ కుండ నీరు శరీరంలో సమతులనయతకు దోహదం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. కుండలో నీళ్లు కొద్దికొద్దిగా ఆవిరవడం వల్ల చుట్టూ వాతావరణం కొంత చల్లబడుతుంది. కరెంట్ సాయంతో గాక.. సహజంగా చల్లబడే కుండనీరు దాహం తీర్చి, ఉపశమనం కలిగిస్తుంది. తాజాగా ఉండే ఈ నీటికి ప్రత్యేక రుచి,వాసన తోడవుతాయి కదా.

## మామిడి పండు ఇడ్లీలు



**వేసవిలో మాత్రమే లభించే మామిడి వీటి కోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటా. అయితే వీటిని నేరుగా, జ్యూస్ చేసుకొని తీసుకోవడం కాకుండా.. వీటితో నోరూరించే ఇడ్లీలు కూడా తయారుచేసుకోవచ్చని మీకు తెలుసా?**

**కావాల్సినవి :.** మామిడి పండు గుజ్జు - రెండు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్ స్పూన్లు , ఇడ్లీ రవ్వ పొడి- అర కప్పు, యాలకుల పొడి- అర టీస్పూను, మిరియాల పొడి-పావు టీ స్పూను, పెరుగు -అర కప్పు, పాలు - అర కప్పు, ఉప్పు- రుచికి తగినంత, జీడిపప్పు-గార్నిష్‌కి సరిపడా.

**తయారీ :** ★బాణలిలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ★ ఒక పెద్ద బౌల్‌లో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండుగంటలపాటు నానబెట్టాలి. ★. రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి.★ ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండిపైన గార్నిష్ చేసుకోవాలి. 6. 20 నిమిషాల పాటు సాధారణ మొంటపై ఇడ్లీలను ఉడకనిస్తే ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీ రెడీ! ఐదు నిమిషాల తర్వాత సర్వ్ చేసుకుంటే సరిపోతుంది .




# కందనూలు గడ్డపై జెండా ఎగరేసేది ఎవరు?

(ప్రభాతవార్త / మహబూబ్‌నగర్ బ్యూరో)

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందడి ఊపందుకున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులు విమర్శనాస్త్రాలతో రంగంలో దూకుతున్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో ఆయా పార్టీలో జోష్ పెంచాయి. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మూడు ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్ నుంచి మల్లురవి, బీఆర్ఎస్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ నుంచి పోతుగంటి భరత్ ప్రసాద్ బరిలో ఉన్నారు. మల్లురవి పార్లమెంట్ సీటు కోసం ముమ్మర ప్రయత్నాలు సాగించి తనకు పార్టీ అధిష్టానం కేటాయించిన ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి పదవికి రాజీ నామా సమర్పించి పంతంతో ఎంపీ సీటు పొందారు. సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరి తన





కుమారుడు భరత్‌ప్రసాద్‌కు ఎంపీ టికెట్‌పొందారు. దేశంలో పాలమూరులో మోడీ మానియా కొనసాగుతుండడం భరత్‌కు కలిసి వస్తున్నట్లు చెప్పవచ్చు. మొదట బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఎంపీ టికెట్ కేటాయించినా ఆయన తదనంతరం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

### 2014, 2019పార్లమెంట్ ఎన్నికలు..

2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడంతో రాష్ట్రంలో టీఆర్ఎస్ హవా కొనసాగింది. అయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి నంది ఎల్లయ్య సమీప అభ్యర్థి టీఆర్ఎస్ పార్టీకి చెందిన మందా జగన్నాథంపై 17,828ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నంది ఎల్లయ్య 4,19,040 ఓట్లు పొందారు. 2019పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 1,89,696 ఓట్ల ఆధిక్యం పొంది మొత్తం 4,99,428 ఓట్లు సంపాదించారు. రాములు సుమారు లక్షా తొంభైవేల ఓట్లు సాధించి అందరి దృష్టిని ఆకర్శించారు. రాములు అచ్చంపేట ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలుపొంది నలమల్ల ప్రాంతానికి సేవలందించారు. సౌమ్యుడిగా, అజాత శత్రువుగా పేరు పొందిన రాములు ఈ సారి బరిలో తన కుమారుడు భరత్‌ప్రసాద్‌ను దించారు.

**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థులు**

| సంవత్సరం | సభ్యుడు | పార్టీ |
|---|---|---|
| 1962 | జే రామేశ్వరరావు | కాంగ్రెస్ |
| 1967 | జెబీ ముత్యాలు | కాంగ్రెస్ |
| 1971 | ఎం భీష్మదేవ్ | టి.ప్రజాసమితి |
| 1977 | ఎం భీష్మదేవ్ | కాంగ్రెస్ |
| 1980 | ఏఆర్ మల్లు | కాంగ్రెస్ |
| 1984 | వి తులసీరాం | టీడీపీ |
| 1989 | ఏఆర్ మల్లు | కాంగ్రెస్ |
| 1991 | మల్లురవి | కాంగ్రెస్ |
| 1996 | మందా జగన్నాథం | టీడీపీ |
| 1998 | మల్లురవి | కాంగ్రెస్ |
| 1999 | మందా జగన్నాథం | టీడీపీ |
| 2004 | మందా జగన్నాథం | టీడీపీ |
| 2009 | మందా జగన్నాథం | కాంగ్రెస్ |
| 2014 | నందిఎల్లయ్య | కాంగ్రెస్ |
| 2019 | పోతుగంటి రాములు | బిఆర్ఎస్ |

### నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్..

17లక్షల34వేల773 ఓటర్లున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, వనపర్తి, జోగుళాంబ గద్వాల, అలంపూర్.ఇందులో రెండు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు (అలంపూర్-విజయుడు, గద్వాల -బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి) గెలుపొందగా మిగతా ఐదు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే (వనపర్తి-మేఘారెడ్డి, అచ్చంపేట-చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి - కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్- రాజేశ్వర్ రెడ్డి, కొల్లాపూర్- జూపల్లి కృష్ణారావు) విజయఢంకా మోగించారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ పోతుంగటి రాములు తనయుడు భరత్‌కు కేటాయించారు. కల్వకుర్తి జెడ్పీటీసీగా ఉన్న భరత్‌కు రెండు సార్లు నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్మన్ అవకాశం వచ్చినా అప్పటి అధికార పార్టీ భరత్‌కు కేటాయించలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే పోతుగంటి రాములుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పేరుప్రతిష్టలు ఉన్నాయి. బీఆర్ఎస్‌లో తన కేడర్‌కు తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా పార్టీ అధిష్టాన కావాలనే దూరం పెడుతుందని భావించినా ఎంపీ రాములు ఇటీవలే ఢిల్లీలో అమిత్‌షా సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.



వీరితోపాటు వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి బీజేపీలోచేరారు. వీరి చేరికతో పార్లమెంట్ నియోజక వర్గంలో బీజేపీకి బలంపెరిగిందని చెప్పవచ్చు. తండ్రిబాటలో నడిచిన తనయుడు కావడంతో భరత్ ఉమ్మడి జిల్లాకు సుపరిచితుడు. భరత్‌కు బీజేపీ ఎంపీటికెట్ కేటాయించడంతో ప్రచారంలో తనదైనశైలిలో దూసుకుపోతున్నారు. నాగర్ కర్నూల్‌లో నిర్వహించిన ప్రధానిమోడీ సభ కూడా భరత్‌కు మంచి మైలేజ్ తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు. మొన్న జరిగిన నామినేషన్ ర్యాలీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపిం ది. బీఆర్ఎస్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు టికెట్ కేటాయించగా, తాను బీఎస్పీకి రాజీనామా చేసి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌తో చేరారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవితోపాటు ఏఐసీసీకార్యదర్శి సంపత్‌కుమార్ కూడా టికెట్ ఆశించడంతో అధిష్టానం సీఎం రేవంత్‌రెడ్డి సంపత్ కుమార్‌కు నచ్చజెప్పి సీనియర్ నేత మల్లురవికి టికెట్ కేటా యించారు. తనకు పార్లమెంట్ టికెట్ కావాలంటూ ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి పోస్టును కూడా వద్దనుకున్నారు మల్లురవి. సీనియర్ నాయకుడిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా మల్లురవి ప్రజలకుసేవలందించారు. దీనికితోడుపార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఐదు నియో జకవర్గాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందడం పార్టీకి కలిసి రానున్నట్లురాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మదనపల్లె మైనార్టీ మొనగాడు ఎవరో..

(ప్రభాతవార్త / మదనపల్లె)

అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోకవర్గం సార్వత్రిక ఎన్నికల్లో మైనార్టీ మొనగాడు ఎవరోనంటూ నియోజకవర్గమంతా చర్చించుకొంటున్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు రెండూ మైనార్టీ అభ్యర్థులకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించడం జరిగింది. వైకాపా తరపున పదవీవిరమణ పొందిన పంచాయితీరాజ్ ఇంజనీర్ నిస్సార్‌అహ్మద్ పోటీలోఉండగా, టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఒకే సామాజికి వర్గానికి చెందిన ఇద్దరూ ఎన్నికల బరిలో హోరా హోరీగా తలపడుతుండడంతో గెలుపు ఎవరిని వరిస్తుందోనంటూ పలువురు చర్చించుకొంటున్నారు. మైనార్టీ వర్గంలో ఇద్దరూ సమ ఉజ్జీలుగా ఉండడం గమనార్హం. టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది ఐదేళ్ళ పాటు నియోజకవర్గానికి సేవలు అందించారు. వైకాపా అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ పంచాయితీరాజ్ శాఖలో 20ఏళ్ల పాటు ఇంజినీరుగా నియోజకవర్గంలో పనిచేసి అందరికి సుపరిచితులుగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఇద్దరూ నువ్వా..నేనా అంటూ ఎన్నికల ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. వీరిద్దరి మద్యలో కాంగ్రెస్ పార్టీ తరపున మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే ఓట్లు ఏ పార్టీకి నష్టం కలిగిస్తాయోనంటూ నియోజకవర్గంలో చర్చించుకోవడం జరుగుతోంది. మూడు పార్టీల అభ్యర్థులతో పాటు నియోజకవర్గంలో మరో 13మంది ఎమ్మెల్యే ఎన్నికల బరిలో ఉంటున్నారు. వీరందరికి ఎన్నికల అధికారి గుర్తులు కేటాయించడం జరిగింది.





ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మదనపల్లెకు ఓ ప్రత్యేక ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో మదనపల్లెలో హోమ్‌రూల్ ఉద్యమం చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో 1952లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి దొడ్డా సీతారామయ్య స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. 1955లో కాంగ్రెస్ అభ్యర్థి టి.గోపాల్‌క్రిష్ణయ్య గుప్తా, 1962లో సిపిఐ అభ్యర్థి దొడ్డా సీతారామయ్య, 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఎ.నరసింగారావు, 1972లో మళ్ళీ కాంగ్రెస్ అభ్యర్థి నరసింగారావు, 1978లో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట నారాయణ రెడ్డి, 1983లో స్వతంత్ర్య అభ్యర్థి రాటకొండ నారాయణరెడ్డి, 1985లో టిడిపి అభ్యర్థి రాటకొండ నారాయణరెడ్డి, 1989లో ఆవుల మోహన్‌రెడ్డి, 1994లో టిడిపిఅభ్యర్థి ఆర్.సాగర్ రెడ్డి, 1999లో టిడిపి అభ్యర్థి రాటకొండ శోభ, 2004లో టిడిపి అభ్యర్థి దొమ్మలపాటి రమేష్, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి షాజహాన్‌బాషా, 2014లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, 2019లో వైఎస్ఆర్ సిపి అభ్యర్థి నవాజ్‌బాషాలు గెలుపొందడం జరిగింది. 2024 ఎన్నికల్లో ఇద్దరి మైనార్టీ అభ్యర్థుల మధ్య హోరా హోరీ నెలకొంది. నియోజకవర్గంలో 2.59,780లక్షల ఓట్లు ఉన్నాయి. వీటిలో పురుషులు 1,27,324లక్షలు ఓట్లు ఉండగా, మహిళలు 1,32,399ఓట్లు ఉన్నాయి. ఇతరులు 57మంది కలరు. నియోజవర్గ పరిధిలో మదనపల్లె మున్సిపాలిటితో పాటు రూరల్ మండలం, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలు ఉన్నాయి. వైకాపా అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ ఐదేళ్ళ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయంటూ ప్రచారం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు తనను గెలిపిస్తాయంటూ ప్రచారం చేస్తున్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా కర్నూలు పార్లమెంటు

(ప్రభాతవార్త / కర్నూలు)

కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో హోరాహోరీ పోరు సాగుతోంది. విజయం ఎవరిని వరిస్తుందనే విషయం అంచనాలకు అందడంలేదు. ప్రధాన ప్రత్యర్థులైన వైకాపా, తెదేపాలు అభ్యర్థుల ఎంపికలోనే తడబడ్డాయి. సీనియర్‌లను కాక సాధారణనేతలను బరిలో దింపాయి. వారు పార్టీ బ్రాండ్‌పై ఎక్కువగా నమ్ముకున్నారు. అంతేకాక అసెంబ్లీ బరిలో ఉన్న సీనియర్‌లపై ఆధారపడ్డారు. గెలవడం కష్టమేనని తెలుస్తున్నా మేకపోతు గాంభీర్యంతో ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న తాజా ఎన్నికలు అంచనాలకు అందని టఫ్‌ఫైట్‌గా మారాయి. కర్నూలు లోక్ సభ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. మొదటి నుంచి ఇది జనరల్ కేటగిరి నియోజకవర్గం. 2009 పునర్విభజనలో శాసనసభ నియోజకవర్గాల సంఖ్యలో మార్పు లేకపోయినా డోన్ స్థానంలో నూతనంగా ఆవిర్భవించిన మంత్రాలయం వచ్చి చేరింది. కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు శాసనసభస్థానాలు కర్నూలు పార్లమెంటుపరిధిలో ఉన్నాయి. తాజా గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 16 లక్షలా 93 వేల 5 వందలా 97. వీరిలో పురుష ఓటర్లు 8 లక్షలా 39 వేలా 33మంది కాగా, మహిళలు 8 లక్షలా 54 వేలా 3 వందలా 27 మంది. ట్రాన్స్ జెంటర్ ఓట్లు 237వరకు ఉన్నాయి. 1952లో కర్నూలు లోక్ సభకు జరిగిన మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతారాంరెడ్డి గెలుపొందారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆరుసార్లు విజయం సాధించారు. ఆయన కేంద్ర మంత్రిగానూ పని చేశారు. ఆయన కుమారుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మూడు సార్లు గెలుపొందారు. కేంద్ర సహాయమంత్రిగా పనిచేశారు. కర్నూలు పార్లమెంట్‌లో ఎక్కువసార్లు కాంగ్రెస్ విజయం సాధించగా.. టీడీపీ రెండుసార్లు, వైసీపీ రెండు సార్లు గెలిచాయ్. 1984లో ఏరాసు అయ్యపురెడ్డి, 1999లో కేఈ కృష్ణమూర్తి టీడీపీ అభ్యర్థులుగా కోట్ల విజయభాస్కర రెడ్డిపై గెలుపొందారు. ఇప్పటి వరకు 17 సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 సార్లు విజయం సాధించగా తెలుగు దేశం రెండు సార్లు, వైకాపా రెండు పర్యాయాలు, స్వతంత్రులు ఒకసారి విజయం సాధించారు.2019 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలనూ వైసీపీ గెలుపొందింది. ఈ సారి అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలని టీడీపీ పావులు కదుపుతోంది. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్, వైసీపీ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ పోటీ పడుతున్నారు. ఎస్సీ నియోజకవర్గమైన కోడుమూరు నుంచి టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, వైసీపీ తరఫున డాక్టర్ ఆదిమూలపు సతీష్ బరిలో నిలిచారు. ఎమ్మిగనూరులో టీడీపీ తరఫున బీవీ జయనాగేశ్వరరెడ్డి, వైసీపీ నుంచి బుట్టా రేణుక నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు. మంత్రాలయంలో టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, వైసీపీ నుంచి బాలనాగిరెడ్డి పోటీలో ఉన్నారు. ఆదొనిలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి, వైసీపీ అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డి బరిలో నిలిచారు. ఆలూరులో టీడీపీ నుంచి వీరభద్రగౌడ్, వైసీపీ నుంచి విరూపాక్షి పోటీ చేస్తున్నారు. పత్తికొండ నుంచి టీడీపీ తరఫున కేఈ శ్యామ్ బాబు, వైసీపీ నుంచి కంగాటి శ్రీదేవి తలపడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్లుగా మార్చుకోవాలని తెదేపా పావులు కదుపుతోంటే మరోసారి 7 అసెంబ్లీ, కర్నూలు పార్లమెంటును నిలబెట్టుకోవాలని అధికార ఫ్యాను పార్టీ ఎత్తులు వేస్తోంది. ఇరుపార్టీల అభ్యర్థులు ప్రచారాలతో దూసుకుపోతున్నారు.కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. జిల్లాలో ఏటా కరవు తాండవిస్తూనే ఉంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. వలసలు సర్వసాధారణంగా మారాయి. గత ఐదేళ్లలో ప్రభుత్వం వలసల నివారణకు ఎలాంటిచర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. కర్నూలు జిల్లాకు తాగు, సాగునీరు అందించే గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం పునాదిరాళ్లు వేసినా ప్రభుత్వం వీటి నిర్మాణానికి ఒక్క అడుగూ ముందుకు వేయలేదు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లాలో సుమారు 80వేల ఎకరాలు ఉన్నా డిస్ట్రిబ్యూటరీలు లేకపోవటంతో పొలాలకు నీరు అందని దుస్థితి నెలకొంది. పారిశ్రామిక ప్రగతి గత ఐదేళ్లలో ఎక్కడ వేసిన గొంగడి అన్న చందంగా మారింది.వైఎస్సార్సీపీ ప్రభుత్వం కర్నూలును న్యాయరాజధానిగా చేస్తామని, హైకోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా మాటలకే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అమృత్ పథకాలు అటకెక్కాయి. రహదారుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. 2019లో ఏడు అసెంబ్లీ, కర్నూలు పార్లమెంటు స్థానంలో గెలుపొందిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి. లోక్‌సభ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు నివారించాలని, ప్రాజెక్టులు నిర్మించి తాగు, సాగు నీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చేవారికే ఓటు వేస్తామని ఓటర్లు చెబుతున్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో, అంతర్గత విభేదాలు, ఆధిపత్య పోరు వైసీపీని ఇబ్బంది పెడుతున్నాయ్. దీంతో కేడర్‌లో అయోమయం కనిపిస్తోంది. అంతర్గత విభేదాలను చక్కబెట్టేందుకు అధిష్టానందూతలను పంపినా, ఫలితం కనిపించడంలేదు. వైసీపీలో ఈపరిస్థితులను క్యాష్ చేసుకోవాలని టీడీపీ ప్లాన్‌చేస్తోంది. ఐతే అనుకున్నస్థాయిలో దాన్ని అందుకోవడంలో సైకిల్ పార్టీ విఫలం అవుతుందనే చర్చ జరుగుతోంది. వైసీపీతో కంపేర్‌చేస్తే టీడీపీలో వర్గపోరుతక్కువగానేఉన్నా, అది కూడా పార్టీకి నష్టం కలిగించే ప్రమాదం లేకపోలేదనే చర్చజరుగుతోంది.





# పిఠాపురం ఎవరి పరం!

(ప్రభాతవార్త బ్యూరో / తూర్పుగోదావరి జిల్లా)

ఒకప్పుడు జమిందారులు పాలించిన పిఠాపురం సంస్థానంకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. సంగీత, సాహిత్య, ఆధ్యాత్మిక పోషణలో పిఠాపురం సంస్థానం ప్రత్యేకతను చాటుకుంది. కాకినాడకు కేవలం 26 కిలోమీటర్ల దూరంలో ఉండే పిఠాపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలోనే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రతీ ఎన్నికల్లోనూ విభిన్న తీర్పునిచ్చే ఇక్కడి ఓటర్లు ఈసారి ఏ పార్టీకు జై కొడతారో అని ఆసక్తి నెలకొంది. పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాలు కలబోసిన ఈ నియోజకవర్గం లో కాపు సామాజిక వర్గ ఓట్లు అత్యధికం. ఈ నేపథ్యమే ఇప్పుడు పిఠాపురం నియోజకవర్గంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టి పడి ఆయన పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గంపై అన్ని పార్టీలు చూపు పడింది. ఈ నియోజకవర్గ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. జనసేనాని అభ్యర్థిత్వాని కంటే ముందే వైసిపి కాకినాడ ఎంపి వంగా గీతను పిఠాపురం నియోజకవర్గంనుంచి బరిలోకి దింపింది.

### జనసేన అధ్యక్షుడు పోటీ ఇందుకేనా..

కాకినాడ జిల్లాలో కాపులు అత్యధికంగా ఉన్న నియోజక వర్గాల్లో పిఠాపురం, రాజోలు, అమలాపురం, కొత్తపేట నియోజక వర్గాలున్నాయి. అయితే ఇందులో జనసేనకు పట్టున్న నియోజక వర్గాలుగా పిఠాపురం, అమలాపురం, రాజోలు కనిపిస్తున్నాయి. ఇందులో పిఠాపురం మినహా అమలాపురం, రాజోలు రెండూ ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గాలే. 2019 ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు నియోజక వర్గాలు అంత అనుకూలం కాక పోవడంతో ప్రతికూల ఫలితాన్ని చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సారి ఆ తప్పు జరక్కుండా ఉండేందుకు జనసేన సర్వేవిభాగం పిఠాపురంలో సరైన స్థానంగా నిర్ణయించింది. కాపు ఓట్లు అత్యధికంగా ఉండటంతో పవన్ కళ్యాణ్‌ను పిఠాపురంనుంచే పోటీ చేయాలని పార్టీ కేడర్ ప్రోత్సహించింది. దీంతో ఆయనే పిఠాపురం నుంచి పోటీకి దిగారు.



### విభిన్న తీర్పులిచ్చిన నియోజకవర్గం..

పిఠాపురం నియోజకవర్గంలో ప్రతీ ఎన్నికల్లోనూ ఇక్కడి ఓటర్లు విభిన్నమైన తీర్పునే ఇచ్చారు. 2004లో రాష్ట్రమంతా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస పార్టీ విజయ ఢంకా మ్రోగిస్తే ఇక్కడ బీజేపీ తరుపున పోటీ చేసిన ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీ తరుపున పోటీ చేసి ప్రస్తుత కాకినాడ ఎంపీ వంగా గీత గెలుపొందారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 సార్వత్రిక ఎన్నికల్లో 2009లో టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయిన ఎస్వీఎస్ఎన్ వర్మను కాదని పోతుల విశ్వంకు టిడిపి టిక్కెట్టు ఇచ్చింది. వైసిపి తరుపున ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబాబు పోటీ చేశారు. టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీలో దిగిన ఎస్వీఎస్ఎన్ వర్మ 47,080 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2019లో ఒకప్పుడు బిజెపి తరుపున పోటీ చేసి ఎమ్మెల్యే అయిన పెండెం దొరబాబు వైసిపి తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు.


### భగ్గుమన్న పిఠాపురం.. శాంతించిన వర్మ..

జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పిఠాపురం నుంచి తాను పోటీ చేస్తున్నానని పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో పిఠాపురంలో టిడిపి నాయకులు, కార్యకర్తల నుంచి ఆగ్రహావేశాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దీంతో పార్టీ కార్యాలయం వద్ద టిడిపి కరపత్రాలు, ఫ్లెక్సీలు, ఇతర సామాగ్రికి నిప్పు పెట్టారు. పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో టిడిపి కార్యకర్తలు విరుచుకుపడ్డారు. ఈ వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా కూడా మారాయి. ఈ క్రమంలోనే టిడిపి అధిష్టానం వర్మను పిలిపించుకుని బుజ్జగించింది. ఎమ్మెల్సీ ఆఫర్‌ను చేసి ఆయన కేడర్‌ను చల్లార్చింది. పిఠాపురం బరిలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీలో ఉండడంతో జనసేన పార్టీ నాయకులు, కేడర్ అంతా ఇక్కడే ఉండి తమ నాయకుడ్ని ఎలాగైనా నెగ్గించుకోవాలన్న కసితో పనిచేస్తున్నారు. ఇదిలా ఉంటే వైసిపి నుంచి బరిలో ఉన్న వంగా గీతకు కూడా ఈ నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. గతంలో ప్రజారాజ్యం తరుపున ఆమె ఇదే నియోజక వర్గం నుంచి గెలుపొందారు. ఈ ఈక్వేషన్స్ తోనే ఆమెను పిఠాపురం నుంచి వైసిపి బరిలో దింపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబును కాదని వంగా గీతకు టిక్కెట్టు ఇవ్వడం వైసిపి ఓటుబ్యాంకు కొంతవరకు పక్కకు మళ్లే అవకాశాలు లేకపోలేదని పలువురు చెబుతున్నారు. అదే సమయంలో వర్మకు కాదని పవన్ కళ్యాణ్‌కు టిక్కెట్టు కేటాయించడం టిడిపి శ్రేణుల ఓట్లు చెదిరిపోయే అవకాశం లేకపోలేదని మరికొందరు చెబుతున్నారు. పిఠాపురం నుంచి తాను పోటీ చేస్తుండడంతో తనను ఎలాగైనా ఓడించాలని వైసిపి నాయకులు.. కోట్లు కుమ్మరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఓ సందర్భంలో మాట్లాడారు. తనను ఓడించేందుకు రూ.100కోట్లు బడ్జెట్లు అట అంటూ సెటైర్లు వేశారు. వైసిపి అవినీతి సొమ్ము ఎంత కుమ్మరించినా తన గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# పీలేరులో ఉనికి కోసం ఒకరు..పట్టుకోసం మరొకరు

(ప్రభాతవార్త / పీలేరు)

పీలేరు నియోజక వర్గ రాజకీయం రసవత్తరంగా మారింది. పట్టు కోసం ఒకరైతే ఉనికి కోసం మరొకరి పోటీ పడతున్నారు. ఈ ఎన్నికలు గెలుపుపై ప్రధాన పార్టీ ఎవరి అంచనాలపై వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కోనంలోనే ప్రచారం జోరుగా సాగిస్తూ ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్తిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ మాత్రం అధికార వైఎస్సార్, కూటమి తరఫున తెదేపా మధ్యనే పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల బరిలో ఉన్న ప్రభావం చూపే పరిస్థితి లేదు. ఈఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తానని కాంగ్రెస్ అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు. తండ్రి చింతల సురేంద్రరెడ్డి గతంలో ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. ఈయన వారసత్వంగా బరిలో నిలిచిన చింతల రామచంద్రారెడ్డి 8వ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. ఈయనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం పీలేరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఎన్నికల పోటీలో నిలిపింది. రాజకీయంగా సొంత కేడర్ ఈయనకు అసలైన బలం, దీనికి తోడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని పేరు సంపాదించుకున్నారు. వైఎస్సార్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా మరోసారి హ్యాట్రిక్ విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని ధీమాగా ఉన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి కషిచేశామని మరి మరో అవకాశం ఇస్తే మరింత అభివద్ధి సంక్షేమం అందిస్తామని ఓటర్లను అభ్యర్తిస్తూ ముందుకు సాగుతున్నారు. తండ్రి నల్లారి అమరనాధరెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసి మంచిపేరు సంపాదించుకున్నారు. ఆయన సోదరుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి చీఫ్‌విప్, స్పీకర్‌గా పనిచేసి మూడన్నర సంవత్సరాలు కాలం పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేశారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీరి వారసత్వంగా రాజకీయం ఆరంగేట్రం చేసిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెదేపాలో చేరి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పైనే ఈయన గెలుపుపై ఆశలు పెట్టు కున్నారు. ఒకసారి సమైఖ్యాంధ్ర, మరోసారి తెదేపా తరఫున పోటీలో నిలబడి ఓడిపోయారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే గట్టి పట్టుదలతో ఉన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి గా తన సోదరుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలబడడంతో ఆయన కేడర్ తిరిగి కూటమికి మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ మండలాల్లో గ్రామాలకు గ్రామాలు కూటమి తరఫున మద్దతు తెలిపి ప్రచారం చేస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఓడిపోయారని సానుభూతి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు తను గెలిపిస్తాయని ఈయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా గెలుపు ఎవరనేది జూన్ 5 వరకు వేచి చూడాల్సిందే. కాంగ్రెస్ తరఫున బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పీలేరు నియోజకవర్గంలో తొలి నుంచి కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలుస్తుంది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ తరఫున పోటీచేసిన వ్యక్తులే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతూ వస్తున్నారు. రాష్ట్రం విభజన అనంతరం మారిన రాజకీయ నేపథ్యంలో ఈపార్టీకి ఉనికి లేకుండా పోయింది. కలికిరి నుంచి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తానని తనను గెలిపిస్తారని నమ్మకం ఓటర్లపై ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చక్కటి అవకాశాలు కల్పించి పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఈపర్యాయం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.





## డేంజర్ జోన్‌లోకి కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజనులో హార్దిక్ పాండ్యాకు కష్టాలు వెంటాడుతున్నాయి. ముంబై ఇండియన్‌నజట్టు కెప్టెన్ హార్దిక్ డేంజర్ జోన్‌లోకి వెళ్లాడు. లక్నో సూపర్ కింగ్స్‌తో తాజాగాజరిగిన మ్యాచ్‌లో ముంబాయి ఇండియన్స్ ఓటమిపాలైంది. దీంతో ముంబయి ఇండియన్స్‌కు ప్లే ఆఫ్ అవకాశాలు దూరమయ్యాయి. ఈవిధంగా ఓటమితో పాటు, మరోవైపు ప్లే ఆఫ్ ఆశలు గల్లంతు అయిన బాధలో ఉన్న హార్ధిక్ పాండ్యాకు ఇప్పుడు మరో కష్టం వచ్చి పడింది. మార్గదర్శకలను ఉల్లంఘించినందుకు గాను పాండ్యాకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహాకులు భారీ జరిమానా విధించారు. ఈ మెగా ఐపీఎల్ టోర్నీలో రెండోసారి స్లో ఓవర్ రేట్ వేసినందుకు గాను 24 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మాత్రమే కాకుండా, ముంబై జట్టులోని ఇతర ప్లేయర్లకు కూడా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు జరిమానా విధించారు. జట్టులోని ప్లేయింగ్ 11లో ఉన్న వారందరికీ 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25% జరిమానావిధించారు. ఈరెంటింటిలో ఏది తక్కువగా ఉంటే దానికి ఆటగాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాగా హార్ధిక్ పాండ్యా మరోసారి స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైతే మరింత భారీ జరిమానా విధిస్తారు. ఈ లెక్కన దాదాపు 30 లక్షల రూపాయల జరిమానాతో పాటు, ఒక మ్యాచ్ నిషేధం కూడా పడుతుంది.

# టి 20లో బెర్త్ దక్కని కీలక ప్లేయర్స్




### అన్ లక్కీగా మిగిలిన యంగ్‌స్టార్స్

### విధ్వంసకర ఆటగాళ్లకూ సెలక్షన్ కమిటీ షాక్

**ఢిల్లీ:** ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ప్రతిభ చూపిన కీలక ప్లేయర్లకు వరల్డ్ కప్ టీ 20లో చోటు దక్క లేదు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు (బిసీసీఐ) చెందిన సెలక్షన్ కమిటీ ఎంపికలో మెరికల్లాంటి వారిని, విధ్వంసకర ఆటగాళ్లను సైతం పక్కన పెట్టారనే విమర్శలు ఉన్నాయి. బిసీసీఐ ప్రకటించిన ప్లేయర్లలో రోహిత్ శర్మ, ఆర్థిక పాండ్యాడ, విరాట్ కోహ్లీల స్థానం పదిలంగా ఉండగా, మరికొంత మంది ప్లేయర్లు అలవోకగా చోటు దక్కించుకున్నారు. మరి టాలెంట్ ఉన్నా టీమిండియా జట్టులోకి తీసుకోకుండా పక్కన పెట్టడంతో కొందరు అన్ లక్కీ ప్లేయర్లుగా మిగిలిపోవడం చర్చనీయాంశమైంది. అటువంటి వారిలో శుభ్‌మన్ గిల్ ఒకడు. టీ 20లో బెర్తు దొరుకుతుందని చివరి వరకూ ఎంతో నమ్మకంతో ఎదురు చూసిన టీమిండయా స్టార్, యంగ్ ఓపెనర్ శుభమన్ గిల్‌కు తీవ్ర నిరాశే ఎదురైంది. ప్రపంచ కప్ టోర్నీలో భారత్ తరపున ఆడే ప్రధాన జట్టులో చోటు దక్కలేదు. కేవలం అతిధి రోల్‌కే ( రిజర్వ్ ప్లేయర్ల లిస్ట్) ఆతడే పరిమితం కావాల్సి వచ్చింది. ఎవరైనా ఆటగాడు గాయపడితేనే తప్ప శుభమన్ గిల్‌కు టీ 20లో టీమిండియా తరపున ఆడే ఛాన్స్ దొరకని పరిస్థితిలో ఉన్నాడు. ఇక శుభమన్ భారత్ తరపున 14 టీ 20ల్లో 147 స్ట్రైక్ రేట్‌తో 335 పరుగులు చేశారు. అలాగే 100 ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల్లో 3094 పరుగులు కొట్టాడు. అతడు ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నప్పటికీ పక్కన పెట్టారు. ఇక రుతురాజ్ గైక్వాడ్ విషయానికి వస్తే చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా నాయకత్వ బాధ్యతల్లో ఉన్నాడు. ఈ ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభమైనప్పటి నుండి బ్యాటింగ్‌లో చక్కటి ప్రదర్శన కనబరిచాడు. సెంచరీలతో జట్టుకు బలాన్నిచ్చేలా స్కోరును బలపరుస్తున్న గైక్వాడ్ టీ 20 ప్రపంచ కప్ కోసం పోటీ పడే టీమిండియా జట్టులో స్థానం దక్కక పోవడం షాకింగ్ కలిగించేదిగా తయారైంది. ఈ ఐపీఎల్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగాను రుతురాజ్ కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన చేసి 447 పరుగులు చేసినా వరల్డ్ కప్ జట్టులో మాత్రం చోటివ్వ లేదు. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ క్రికెట్ అభిమానులను అలరిస్తున్న కేఎల్ రాహుల్‌కు టీ 20లో చోటు ఇవ్వకుండా పక్కన పెట్టారు. ఈ సీజనులో అద్భుతంగా రాణిస్తున్నా సెలక్షన్ కమిటీ గుర్తించక పోవడం విమర్శల పాలవుతోంది. అయితే అతడికి పోటీగా ఉన్న సంజు శాంసన్‌కు మాత్రం స్థానం కల్పించడం విశేషం. కాగా చాలా కాలంగా ఇండియన్ జట్టులో కొనసాగుతున్న రవి బిష్ణోయ్‌ను టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా జట్టు తరపున తీసుకుంటారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. కుల్దీప్ యాదవ్‌తో కలిసి రవి బిష్ణోయ్ జోడీ కడతాడని ఊహించిన వాళ్లందరినీ సెలక్టర్లు నిరాశపరిచారు. అదేవిధంగా ముఖేశ్ కుమార్ జనవరిలో జరిగిన టీ 20 సిరీస్‌లో ఈ పేసర్ మంచి ప్రదర్శనే కనపరిచాడు. కానీ పేస్ బౌలింగ్ విభాగంలో కొన్నేళ్లుగా కొనసాగుతున్న వారికే సెలక్షన్ కమిటీ మొగ్గ చూపుతూ ముఖేశ్ కుమార్‌ను పక్కన పెట్టడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్గదర్శకాల మేరకు జట్లన్నీ ఈ నెల 25 లోపు తమ జట్లలో మార్పులు చేసుకునే వెసులు బాటు ఉంది. ఆతర్వాత జట్టులో ఏదైనా మార్పులు చేయాలని భావిస్తే క్రికెట్ కౌన్సిల్ ఈవెంట్ టెక్నికల్ కమిటీ నుండి అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుంది.



## ఉబర్ కప్‌లో భారత్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఉబర్ కప్ గ్రూప్ దశలో కెనడా, సింగపూర్‌ను మట్టి కరిపించ కార్వర్టర్స్‌లో బెర్త్ ఖాయం చేసుకున్న భారత యువ షట్లర్లు చైనాతో జరిగిన పోరులో మాత్రం ఓటమి పాలయ్యారు. చెంగ్డూలో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత్ 0-5 తేడాతో చైనా చేతిలో ఓటమిని మూటగట్టుకుంది. ఇది వరకే క్వార్టర్స్‌లో బెర్త్ ఖాయమైన ఈ టోర్నీలో భాగంగా చైనాతో పోరులో అష్మిత దాలిహా బరిలోకి దిగ లేదు. సింగిల్స్‌లో ఇషాణి బరువా 12-21, 10-21 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్ చెన్ యు ఫీ చేతిలో చిత్తయింది. అన్మో 9-21 ఒక సెట్ ముగియగానే కాలి గాయంతో వెనుదిరిగింది. తన్వీ శర్మను 7-21, 16-21 తేడాతో వాంగ్ జియు ఓడించింది. ఇక డబుల్స్‌లో ప్రియ-శృతి ద్వయాన్ని 13-21, 12-21 తేడాతో వరల్డ్ చాంపియన్స్ చెన్ కింగ్-జియా ఇ ఫాన్ జంట ఓడించింది.



## టి 20 వరల్డ్ కప్ ఆసిస్ కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

**హైదరాబాద్:** టీ 20 వరల్డ్ కప్-2024కు ఆస్ట్రేలియా తమ టీమ్‌ను ప్రకటించింది. క్రికెట్ ఆస్ట్రేలియా మొత్తం 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కెప్టెన్‌గా మిచెల్ మార్ష్, అష్టన్‌అగర్, పాట్‌కమ్మిన్స్, టీమ్ డేవిడ్, నాథన్‌ఎల్లిష్, కామెరాన్‌గ్రీన్, జోష్‌హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్‌ఎల్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్, మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపా ఉన్నారు. కాగా కొందరు సీనియర్లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. ముఖ్యంగా స్వీవన్ స్మిత్‌ను పక్కన పెట్టడంతో పాటు, మ్యాట్ షార్ట్, జేసన్ బెహ్రెన్‌డార్ఫ్, ఆరోన్ హార్డి, స్పెన్సర్ జాన్సన్, జేవియర్ బార్ట్‌లెట్‌నూ తప్పించారు. ప్రస్తుత ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున మ ఎరుపులు మెరిపిస్తున్న జెక్ ఫ్రేజర్ మైక్‌పైనా అంచనాలు తప్పాయి. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ పాట్ కమ్మిన్స్ చేతికి పగ్గాలు ఇవ్వ లేదు. భారత్‌లో జరిగిన ఐసీసీ వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను ఛాంపియన్‌గా నిలిపిన పాట్ కమ్మిన్స్‌ను తప్పించి, క్రికెట్ ఆస్ట్రేలియా కెప్టెన్ డాషింగ్ మిచెల్ మార్ష్‌ను నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మహిళల టి 20లో భారత్ రెండో గెలుపు



**ఢిల్లీ:** బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల క్రికెట్ జట్టుకు రెండో విజయం లభించింది. బంగ్లాదేశ్‌తో రెండో టీ 20లో భారత మహిళల జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 19 పరుగులతో విజయం సాధించింది. బంగ్లాదేశ్‌లోని సిల్హెట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో హ్మాన్ ప్రత్ కౌర్ సేన 19 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బంగ్లా 20 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌట్ అయింది. రాధా యాదవ్‌కు మూడు, దీప్తి, శ్రుయాంకలకు రెండేసి వికెట్లు దక్కాయి. ముర్షిదా ఖాన్ 46 పరుగలతో టాప్ స్కోరర్ కాగా, భారత్ స్పిన్నర్లు రాధా యాదవ్ 3/19, శ్రీయాంక 2/24తో ప్రత్యర్థిని కట్టడి చేశారు. అనంతరం స్వల్ప ఛేదనలో భారత్ వర్షం వల్ల మ్యాచ్ ఆగిపోయే సమయానికి 5.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 47 పరుగులు చేసింది. అప్పటికీ ఇంకా భారీ వర్షం కురవడంతో మ్యాచ్ రద్దయింది. అప్పటికే రన్ రేట్ మెరుగ్గా ఉండడంతో భారత్‌ను విజేతగా నిర్వహకులు ప్రకటించారు.



## పారిస్ ఒలింపిక్స్‌కు ఏడుగురు భారత్ షట్లర్లు

**ఢిల్లీ:** మాజీ వరల్డ్ చాంపియన్ పీవీ సింధుతో సహా ఏడుగురు భారత్ షట్లర్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల్లోన హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్‌లు ఎప్పు డో తమ తమ బెర్తెలను ఖరారు చేసుకున్నా, కటాఫ్ డేట్ పూర్తి కావడంతో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అధికారికంగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం 2023 మే 1 నుండి 2024 ఏప్రిల్ 30 వరకూ సాగే ఒలింపిక్స్ సైకిల్‌లో డెడ్‌లైన్‌లోపు వరల్డ్ ర్యాకింగ్స్‌లో టాప్-16లో ఉన్న వారుపారిస్‌లో నిర్వహించే ప్రతిష్టాత్మక ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. ఈ నేపథ్యంలో 12వ ర్యాంక్‌లో నిలిచిన సింధు, 9, 13 ర్యాంక్‌లు సాధించిన ప్రణయ్, లక్ష్య సేన్‌లు అర్హత సాధించారు. సూపర్ ఫామ్‌లో ఉన్న డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జంట మూడో ర్యాంక్‌లో నిలిచి ఒలింపిక్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కాగా, మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జంట 13వ స్థానంతో జాక్‌పాట్ కొట్టేయగా, ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీకి నిరాశే ఎదురైంది. ఈ ఏడాది పేలవ ప్రదర్శన చేసిన కిడాంబి శ్రీకాంత్ కూడా అర్హత సాధించలేకపోయాడు. శ్రీకాంత్ గత టోక్యో ఒలింపిక్స్‌కూ దూరం కావడం, ఇప్పుడు కూడా ఒలిపిక్స్‌లో అర్హత సాధించక పోవడం విశేషం.

# వాణిజ్యం

# జిఎస్‌టి వసూళ్లు రూ.2.10 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, మే 1:** దేశంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనదిగా జిఎస్‌టి పన్ను విధానం అని చెప్పుకోవచ్చు. వ్యాట్ స్థానంలో తీసుకురాబడిన జిఎస్‌టి వసూళ్లు ప్రతినెల పెరుగుతూ పోతున్నాయి. తాజాగా ఇది తన గత రికార్డులను తానే బద్దలు కొట్టుకోవడం విశేషం. దేశంలోని వస్తు సేవల పన్ను వసూళ్లు తన గత అన్ని రికార్డులను బద్దలు కొట్టి ఆల్ టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 2024 ఏప్రిల్ నెలలో జిఎస్‌టి వసూళ్లు తొలిసారిగా రూ.2 లక్షల కోట్ల మార్కును అధిగమించి రూ.2.10 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. దీంతో ఈసారి ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం చేకూరింది. పన్ను వసూళ్లలో ఇదొక కొత్త చారిత్రాత్మకమైనదిగా నిపుణులు చెబుతున్నారు. స్థూల ఆదాయం యేడాది ప్రాతిపదికన 12.4 శాతం పెరిగింది. రాబడుల తర్వాత నికర ఆదాయాన్ని పరిశీలిస్తే, యేడాది ప్రాతిపదికన 17.1 శాతం పెరిగి రూ.1.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గతయేడాది ఇదే నెలతో పోలిస్తే గణనీయమైన 12.4శాతం వృద్ధిని సాధించింది. దేశీయ లావాదేవీలు 13.4శాతం పెరగడం అద్భుతమైన పెరుగుదల కారణంగా చెప్పవచ్చు. కేంద్రవస్తువులు అండ్ సేవలపన్ను రూ.43,846 కోట్లుగా వెల్లడైంది. రాష్ట్ర వస్తువులు, సేవల పన్ను ,రూ.53,538 కోట్లుగా ప్రకటించబడింది. ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ దిగుమతి చేసుకున్న వస్తువులపై వసూలు చేసిన రూ.37,826 కోట్లతో సహా రూ.99,623 కోట్లుగా నమోదైంది. సెస్ దిగుమతి చేసుకున్న వస్తువులపై వసూలుచేసిన రూ.1008 కోట్లతో కలిపి రూ.13,260కోట్లుగా ఉంది. జిఎస్‌టి వసూళ్లు భారత ఆర్థిక వ్యవస్థ మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన హై-ఫ్రీక్వెన్సీ సూచికగా పరిగణించ బడతాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా కొనసాగుతున్న ప్రతికూలతల మధ్య దేశీయ ఆర్థిక వ్యవస్థ అంతర్లీన ఆర్థిక బలాన్ని రికార్డు స్థాయిలో పెరిగిన జిఎస్‌టి వసూళ్లు సూచిస్తున్నాయి.




## రూ.19 తగ్గిన వాణిజ్య సిలిండర్

**ముంబై, మే 1:** ప్రతి నెల మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు తమ గ్యాస్ విక్రయ ధరలను సవరిస్తుంటాయి. అంతర్జాతీయమార్కెట్లలో హెచ్చుతగ్గులకు అనుగుణంగా ఎల్‌పిజి సిలిండర్ల ధరలను మారుస్తుంటాయి. ఈ క్రమంలో ఎన్నికల వేళ వినియోగదారులకు స్వల్ప ఊరటను అందించే విధంగా తగ్గింపు ప్రకటన బుధవారం వచ్చింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర రూ.19 మేర తగ్గించబడింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో తగ్గిన రిటైల్ విక్రయ ధర రూ.1,745.50గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో దేశంలోని ఇతర మెట్రో నగరాల్లో ధరలు గమనిస్తే, ముంబైలో రూ.1,698.50, చెన్నైలో రూ.1,911, కోల్‌కతాలో రూ.1,859గా కొనసాగుతున్నాయి. అమెరికాలో ముడిచమురు నిల్వలు పెరగడంతో పాటు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సంభావ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి పెరుగుతున్న ఆశావాదం కారణంగా వరుసగా మూడవ రోజు పడిపోయిన ప్రపంచ చమురు ధరల తాజా తగ్గుదలకు దోహదపడింది. గత నెలలో కూడా దేశంలోని చమురు కంపెనీలైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 19 కేజీల గ్యాస్ సిలిండర్లతో పాటు 5 కేజీల



ఫ్రీట్రేడ్ సిలిం డర్ల ధరలను తగ్గించాయి. వాస్తవానికి దేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వ్యాపారులు వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ల రేట్లు తగ్గడం కొంత సానుకూల అంశమని చెప్పుకోవచ్చు. దీనికి ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజలు రెండు విడతల్లో గృహ వినియోగ డొమెస్టిక్ సిలిండర్‌ల ధరలను తగ్గించింది. వాస్తవానికి ఇది చాలా కాలంగా సామాన్య ప్రజలు ఎదురుచూసిన తగ్గింపు.

## ప్రధాన రంగాల వృద్ధి 5.2శాతమే

**న్యూఢిల్లీ, మే 1:** భారత్‌లో మార్చి నెలలో ఎనిమిది ప్రధాన రంగాల వృద్ధి 5.2 శాతంగా నమోదైందని వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ఇది ఫిబ్రవరిలో 7.1శాతం నుంచి తగ్గడం విశేషం. అదే యేడాది ప్రాతిపదికన బొగ్గు, ముడి చమురు, ఉక్కు, సిమెంట్, విద్యుత్, ఎరువులు, రిఫైనరీ ఉత్పత్తులు, సహజ వాయువులతో కూడిన ఎనిమిది ప్రధాన రంగాల ఉత్పత్తి 2022-23లో 7.8శాతం నుంచి 2023-24లో 7.5శాతానికిచేరింది. ఉక్కు ఉత్పత్తి ఫిబ్రవరిలో 9.1శాతం నుంచి మార్చిలో 5.5శాతం తగ్గింది. అలాగే బొగ్గు ఉత్పత్తి 11.6శాతం నుంచి 8.7శాతానికి, సహజవాయువు 11.3 శాతం నుంచి 6.3శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో 9.1శాతంగా ఉన్న సిమెంట్ ఉత్పత్తి 10.6శాతం పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి ఫిబ్రవరిలో 7.5శాతం నుంచి 8.0శాతం పెరగ్గా, రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి ఫిబ్రవరిలో 2.6శాతం వృద్ధితో



పోలిస్తే 0.3శాతం తగ్గింది. ఎనిమిది ప్రధాన రంగాలు దేశ పారిశ్రామికోత్పత్తి సూచి (ఐఐపి)కి 40.27 శాతం వాటా అందిస్తున్నాయి. మార్చిలో కోర్ సెక్టార్ అవుట్‌పుట్ నెమ్మదిగా పెరగడం వల్ల ఐఐపి సూచిక ప్రకారం, ఎనిమిది ప్రధాన పరిశ్రమల పారిశ్రామిక వృద్ధి కూడా తగ్గవచ్చని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

## ఫండ్స్ జాయింట్ ఖాతాలకు నామినీ తప్పనిసరి కాదు!

**ముంబై, మే 1:** సంయుక్తంగా నిర్వహించే మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు నామినీ ఎంపికను కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఐచ్ఛికం చేసింది. ఈ పెట్టుబడి సాధనంలో ఇన్వెస్ట్ ప్రక్రియను మరింత సులభతరం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే కమొడిటీ, విదేశీ పెట్టుబడుల పర్యవేక్షణకు ఒకే ఫండ్ మేనేజర్ ఉండడానికి ఫండ్ హౌస్‌లకు అనుమతించింది. సెబి ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూప్ మ్యూచువల్ ఫండ్ నిబంధనలను సమీక్షించి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఇచ్చిన సిఫారునసల ఆధారంగా ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. పై రెండు సిఫార్సులపై సెబి విస్తృత సంప్రదింపులు జరిపింది. జాయింట్ హోల్డర్‌లకు నామినీ నిబంధనలసడలింపు ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. ఎవరైనా ఒకరికి జరగకూనిది జరిగిన సమయంలో నిధుల బదిలీ సహా ఇతర ప్రక్రియలు సులువవుతాయని వివరించారు. జీవించి ఉన్న సభ్యుడిని నామినీగా చేర్చడాన్ని ఈ నిబంధనల అవకాశం కల్పిస్తుందన్నారు. మ్యూచువల్‌ఫండ్ హోల్డర్లు నామినీని ఎంపిక చేయడం లేదా అవసరం లేదని తెలియ చేయడాన్ని సెబి తప్పనిసరి చేసిన విషయం విదితమే. దానికి 2024 జూన్ 30ని గడువుగా విధించింది. లేదంటే గడువు తర్వాత నిధులను విత్‌డ్రా చేసుకోవడం కుదరదు. అయితే తాజా ఉత్తర్వుల్లో జాయింట్ అకౌంట్ హోల్డర్లకు మాత్రం మినహాయింపునివ్వడం వల్ల పై నిబంధనలను సడలించినట్లయింది. మరోవైపు గోల్డ్ ఇటిఎఫ్‌లు, సిల్వర్ ఇటిఎఫ్‌లు, కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ ఆధారిత ఫండ్‌లకు ప్రత్యేక మేనేజర్‌ను నియమించడం ఐచ్ఛికం అని సెబి తెలిపింది. అలాగే ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్స్ నిర్వహణకు సైతం విధిగా ఫండ్ మేనేజర్‌ను నియమించడం తప్పనిసరి కాదని తెలిపింది. దేశీయ విదేశీ/కమొడిటీ ఫండ్ల కోసం ఒకే మేనేజర్ ఉండడం వల్ల నిర్వహణ వ్యయం తగ్గుతుంది.

## యుపిఐ లావాదేవీలు రివర్స్‌గేర్

**న్యూఢిల్లీ, మే 1:** దేశంలో వేగంగాపెరుగుతున్న యుపిఐలావాదేవీ ఈయేడాది ఏప్రిల్‌లో నెల ప్రాతిపదికన స్వల్పంగా తగ్గాయి. మార్చి నెలతో పోలిస్తే గతనెలలో యుపిఐ లావాదేవీలు సంఖ్యాపరంగా ఒకశాతం, విలువ పరంగా 0.7శాతం తగ్గాయి. సమీక్షించిన నెలలో మొత్తం రూ.19.64లక్షల కోట్ల విలువ లావాదేవీలు నమోదవగా, అంతకుముందు నెలలో 19.78 లక్షల కోట్లుగా ఉన్నాయి. సంఖ్యాపరంగా 1,330 కోట్ల లావాదేవీలు జరిగాయి. మార్చిలో 1,344 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. అయితే వార్షిక ప్రాతిపదికన యుపిఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా డిజిటల్ వినియోగం వృద్ధ సాధిస్తుండడం, యుపిఐ నిర్వహణలో ఉన్న సౌకర్యం ఇందుకు కారణం. గతేడాదితో పోలిస్తే ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీలు సంఖ్యాపరంగా 50శాతం, విలువలో 40శాతం పెరిగాయి. ఐఎంపిఎస్ లావాదేవీలకు సంబంధించి మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో విలువపరంగా 7శాతం, సంఖ్యాపరంగా 5శాతం తగ్గాయి.

## కోటక్ బ్యాంకు డైరెక్టర్ రాజీనామా..

**ముంబై, మే 1:** దేశంలోని అగ్ర ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజంగా కొనసాగుతున్న కోటక్ మహీంద్రా బ్యాంకు ప్రస్తుతం ఊహించని చిక్కులతో సతమతమవుతోంది. గతవారం రిజర్వ్ బ్యాంకు ఐటి సెక్యూరిటీ విఫలంపై కఠిన చర్యలతో బ్యాంకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణన్ వెంకట్ సుబ్రహ్మణియన్ రాజీనామా చేశారు. బ్యాంకు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ తక్షణమే అమల్లోకి వచ్చేలా రాజీనామా చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. దాదాపు 30యేళ్లుగా బ్యాంకుతో కలిసి పనిచేసిన మణియన్ జనవరిలో మేనేజ్‌మెంట్ రీజిగ్‌లో ఎలివేట్ అయ్యారు. తాను ఫైనాన్స్ రంగంలో ఇతర అవకాశాలను అన్వేషిస్తున్నందున కోటక్ మహీంద్రా బ్యాంకు నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు, కంపెనీ బోర్డు నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మణియన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారణాసి పూర్వ విద్యార్థి, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ, ముంబైలోని జమ్నాలాల్ బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ నుంచి ఆర్థిక నిర్వహణలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అలాగే కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్ పూర్తి చేశారు. ప్రస్తుతం కోటక్ మహీంద్రా బ్యాంకులోని పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ బ్యాంకు షేర్లపై కనిపించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.1,800గా బ్రోకరేజ్ నిర్ణయించింది. బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శాంతి ఏకాంబరం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీలను పర్యవేక్షిస్తారని, బ్యాంకు కొత్తగా




నియమితులైన ఎండి, సిఇఒ అశోక్ వాస్వానీ హోల్‌సేల్, కమర్షియల్ అండ్ ప్రైవేట్ బ్యాంకులను పర్యవేక్షించనున్నారని తెలుస్తోంది. బ్యాంకుతో కలిసి సుదీర్ఘంగా 29యేళ్లు మణియన్ పని చేయడాన్ని వాస్వానీ ప్రశంసించారు.

## క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్ తగ్గింపు

**ముంబై, మే 1:** ప్రతి 15 రోజులకు ఒకసారి కేంద్రప్రభుత్వం విండ్‌ఫాల్ టాక్స్ రేట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే నెల మొదటి తారీఖున ఎన్నికల తరుణంలో తగ్గింపుల ప్రకటన కార్పొరేట్ కంపెనీలకు పెద్ద ఊరటను ఇచ్చే అంశంగా కొనసాగుతోంది. దేశీయంగా ఉత్పత్తి చేసే ముడిచమురుపై విండ్ ఫాల్ టాక్స్‌ను కేంద్ర ప్రభుత్వం టన్నుకు రూ.9,600 నుంచి రూ.8,400కి తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఇది ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీ రూపంలో దేశంలో విధించబడుతోంది. అంతకుముందు ఏప్రిల్ 16న ప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ టాక్స్‌ను మెట్రిక్ టన్నుకు రూ.6,800 నుంచి రూ.9,600కి పెంచిన విషయం విదితమే. ఏప్రిల్ 4న ప్రభుత్వం పెట్రోలియం క్రూడ్‌పై విండ్‌ఫాల్ పన్నును మెట్రిక్ టన్నుకురూ.4,900నుంచి రూ.6,800కి పెంచింది. అంతకు ముందు మార్చి 15, 2024న దేశీయ ముడి చమురు అమ్మకాలపై విండ్‌ఫాల్ పన్నును ఆర్థిక మంత్రిత్వ శాఖ టన్నుకు రూ.4,900గా నిర్ణయించిన విషయంవిదితమే. ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం డీజిల్, పెట్రోల్, విమానఇంధనం ఎగుమతిపై జీరో పన్నును కొనసాగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. కొత్త రేట్లు మే 1 నుంచి అమల్లోకి వచ్చాయి. జులై 1, 2022న భారత ప్రభుత్వం తొలిసారిగా విండ్‌ఫాల్ లాభాలపై పన్ను విధించే దేశాల జాబితాలో చేరింది. గత రెండు వారాల చమురు ధరల సగటు ఆధారంగా ప్రతి పదిహేను రోజులకు పన్ను రేట్లను కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తుందని తెలిసిందే.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.